ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 30.07.2024 | సంపుటి : 11 సంచిక : 20 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## సీపీ రాధాకృష్ణన్‌కు వీడ్కోలు

మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం

మిగతా 2లో..


బీహార్‌లో కూలుతున్న బ్రిడ్జిలు..

## నితీశ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవలే రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన

మిగతా 2లో..

# విచారణ అడిగింది మీరు.. కమిషన్ వేస్తే భయమెందుకు?

## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో గత ప్రభుత్వం విచ్చలవిడి అవినీతి

విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు • కమిషన్ రద్దు చేయాలని కేసీఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు?

విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు • అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు

హైదరాబాద్(జనంసాక్షి):విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్.. ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను సోమవారం సాయంత్రం

మిగతా 2లో..



## మీటర్లు వద్దన్నదే కేసీఆర్

ఇందుకోసం రూ.30వేల కోట్లు వదులుకున్నాం
అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వివరణ



హైదరాబాద్(జనంసాక్షి): రైతుల పొలాల్లో మీటర్లు పెట్టడానికి కేసీఆర్ ఒప్పుకోలేదని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వివర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే రూ.30 వేల కోట్లను కూడా వదులుకున్నట్లు తెలిపారు. విద్యుత్ మీటర్లపై సీఎం ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్, ఉదయ్

మిగతా 2లో..

# నేటి నుంచి రెండో విడత రుణమాఫీ



• ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షన్నర రుణాల జమ
• ఆగస్ట్ 15 లోగా రూ. 2లక్షల మాఫీ
• ముఖ్యమంత్రి ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

హైదరాబాద్(జనంసాక్షి): ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతు లరుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురుచూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా

మిగతా 2లో..

# సోమేశ్ కల్వకుంట్ల నమ్మిన బంటు

### జీఎస్టీ స్కామ్‌పై..కాంగ్రెస్ ఎద్దేవా..

హైదరాబాద్(జనంసాక్షి): ఆయన సిఎస్ కాదు.. కల్వకుంట్ల ఫ్యామిలీకి నమ్మిన బంటు అని తెలంగాణ మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై తెలంగాణ కాంగ్రెస్ సెటైర్ వేసింది. జీఎస్టీ కుంభకోణంలో సోమేశ్‌కుమార్‌పై కేసు, వాణిజ్య పన్నుల శాఖ ఫిర్యాదుతో సిసిఎస్‌లో కేసు న మోదు కావడంతో పాటు, ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితుడిగా పేరు అంటూ వార్త పత్రికల్లో వచ్చిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసింది. అలాగే ప్రజా ధనానికి కస్టోడియన్‌గా ఉండాల్సిన మాజీ సిఎస్ ప్రజాధనం దోపిడీకి మార్గదర్శిగా మారారని కాంగ్రెస్ ÷ర్ అయ్యింది. జీఎస్టీ వసూళ్లలో ఏకంగా రూ.1000 కోట్ల గోల్‌మాల్ స్కాం తాజాగా బట్టబయలయ్యిందని చెబుతూ తెలంగాణలో గడచిన పదేళ్లూ స్కామ్‌ల పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనమని టి కాంగ్రెస్ ఎక్స్ ద్వారా ఈ ఆరోపణలు చేసింది. తెలంగాణలో గడచిన పదేళ్లూ 'స్కామిలీ' పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనం' అని ఆరోపించింది.

# పోలీస్‌స్టేషన్లు మామూళ్ల వసూళ్లు ఆపండి



• హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం
• పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది?
• అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఇదే విషయంపై అసెంబ్లీలో హరీష్ రావు, నేను మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రులు చెబుతున్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు అయ్యాయి. ఇంటి ముందు నిల్చున్న వారిని కొట్టడం కాదు. నేరస్తులను, దొంగలపై ప్రతాపం

మిగతా 2లో..

# దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు కుట్ర

• భాజపా వ్యూహాన్ని ప్రతిపక్షాలు తిప్పికొడతాయి
• అగ్నివీర్‌లను మోసం చేస్తోన్న మోదీ ప్రభుత్వం
• ఇద్దరి ప్రయోజనం కోసం పనిచేస్తున్న ప్రధాని
• బడ్జెట్ ప్రసంగంలో రాహుల్ ఘాటు విమర్శలు



న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి.బడ్జెట్ పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామికవేత్తలు దేశంలోని మౌలిక సదుపాయాలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్తల పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్ష సభ్యుల వాదన లతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రి జిజు.. రాహుల్‌కు సభానియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్.. అధికార పక్ష నేతల వ్యవహా రశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు. గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈ భయం వ్యాపిస్తోందన్న రాహుల్.. భాజపా ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం

మిగతా 2లో..



## కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయమయ్యాయి

కోచింగ్ సెంటర్‌లో దుర్ఘటనపై రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌కడ్ ఆవేదన
ఈ అంశంపై లోక్‌సభలో దుమారం
సమగ్ర విచారణ చేపట్టాలని విపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):దిల్లీలోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో శనివారం జరిగిన దుర్ఘటనపై రాజ్యసభలో చర్చకు వచ్చింది. సభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయంగా

మిగతా 2లో..

## నరకంలో జీవిస్తున్నాం..

• సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ
• సుప్రీంలో విద్యార్థుల పిటిషన్
• ఘటనపై సీఎం రేవంత్ తీవ్ర సంతాపం

2లో

## విద్యుత్, సింగరేణిలోఅవినీతిపై కలిపి విచారణ చేపట్టాలి

ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్(జనంసాక్షి):సింగరేణిలో దాదాపు రూ.10 నుంచి 12 వేల కోట్ల అవినీతి జరిగిందని కూనంనేని ఆరోపించారు. గతంలో కూడా తాను ఇదే విషయం చెప్పినట్లు, విచారణ కమిటీ వేయాలని అడిగినట్లు గుర్తుచేశారు. ఇదే అంశంపై మళ్లీ సభలో తాజాగా డిమాండ్ చేశారు. శాసన సభలో విద్యుత్ రంగంపై జరుగుతున్న చర్చలో సీపీఐ నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని పాల్గొన్నారు."ఒక్క పవర్‌ప్లాంట్ మాత్రమే కాదు అప్పులో మునిగిపోవటం. విద్యుత్ విభాగంతో పాటు సింగరేణి కూడా తీవ్రమైన అప్పులవైపు, నష్టాల వైపు వెళ్లడానికి ఈ విద్యుత్ ప్రాజెక్టులు లేదా జెన్‌కో కారణమవుతున్నాయి. ఇప్పటికీ కూడా సింగరేణికి దాదాపు 21 వేల కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థ బకాయి ఉంది. విద్యుత్ అంశంపై శ్వేత పత్రం

మిగతా 10లో..





# శ్రీశైలం గేట్లు ఎత్తివేత

నారాయణపూర్ ఆల్మట్టి నుండి వస్తున్న వరదలతో జూరాలను తాకి శ్రీశైలం రిజర్వాయర్ లోకి వడివడిగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం నుండి మూడు గేట్ల ద్వారా నీటిని వదలడంతో సాగర్ కు వరద జలాలు వచ్చి చేరుతున్నాయి. శ్రీశైలం గేట్లు తెరుసుకోవడంతో సమీప ప్రాంతాల ప్రజలు ప్రాజెక్టు నీటిని చూసి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నీటిపారుదల శాఖ అధికారులు ప్రమాద నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అతివేగంగా వాహనాలను నడపకుండా ప్రాజెక్టు సమీపానికి వెళ్లకుండా నివారిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుండి 4,74,227 క్యూసెక్కులు వరద వస్తున్నది. దిగువకు 1, 63,689 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 3 గేట్ల ద్వారా 76,056 క్యూసెక్కులు,కుడి ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా 63,133 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వస్తున్న వరదల ఆధారంగా మరికొన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. నీటి నిల్ల సామర్థ్యం215 టీఎంసీలు

- నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):

## చైనాతో సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం

• మూడో దేశం ప్రమేయం కోరుకోవడం లేదు
• జపాన్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

టోక్యో(జనంసాక్షి):భారత్‌–చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రస్తావించారు. అవును మాకు

మిగతా 10లో..



# కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్



మద్యం పాలసీ కేసులో దాఖలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురిపై సీబీఐ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే. కేసు విచారణ ఆగస్టు 8న జరుగనున్నది. తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. తిహార్ జైలులోనే కేజ్రీవాల్‌ను సీబీఐ

మిగతా 10లో..

# సీఎం రేవంత్ ఆరోపణలు సత్యదూరం

ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా



కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
30.07.2024

# మీటర్లు వద్దన్నదే కేసీఆర్

స్కీమ్ గురించే మాట్లాడుకున్నారని చెప్పారు. 2014కి ముందు మాత్రమే కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరిగింది. భారాస ప్రభుత్వంలో కరెంటు లైన్ల కింద ఇళ్ల నిర్మాణం జరగలేదు. పదేళ్ల భారాస పాలనలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం పెరిగింది. 2014లో రాష్ట్రంలో వ్యక్తిగత విద్యుత్ వినియోగం 1,196 కిలో వాట్లు. 2024లోఇది 2,349 కిలో వాట్లకు చేరింది. మా ప్రభుత్వంలోనే విద్యుత్ వినియోగం పెరిగింది. రూ.90 వేల కోట్లు పెట్టి విద్యుత్ సరఫరాను బలోపేతం చేశాం. వినియోగం ఆధారంగానే విభజన సమయంలో రాష్ట్రానికి విద్యుత్‌ను కేటాయించారు. రూ.24 వేల కోట్ల అప్పుతో విద్యుత్ రంగం మా చేతికి వచ్చింది. అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా చేయాలి? అప్పులు చేయకుండా నోట్లు ముద్రించాలా? అప్పులు చేస్తున్నామని అసెంబ్లీలో కేసీఆర్ ఆనాడే చెప్పారు. ఏదో కొత్త విషయం చెప్పినట్లు ఇప్పుడు పదేపదే అప్పులు చేశారు అంటున్నారు' అని జగదీశ్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముమ్మాటికీ సత్యహరిశ్చంద్రుడే అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. రేవంత్‌లా సంచులు మోసే చంద్రుడు కాదు అని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సత్యహరిశ్చంద్రులు అయితే ఎందుకు విద్యుత్ జ్యుడిషియల్ కమిషన్‌కు అడ్డు వస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జగదీశ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగతనం దొరికిపోయింది కాబట్టే రేవంత్ రెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని జగదీశ్ రెడ్డి నిలదీశారు. మా అధినేత కేసీఆర్ హరిశ్చంద్రుడే. రేవంత్ రెడ్డిలా సంచులు మోసే చంద్రుడు కాదు.. చంద్రుడికి సంచులు మోసి జైలుకు పోయింది రేవంత్ రెడ్డినే అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. నేను విద్యుత్ విషయంలో నిజనిజాలు మాట్లాడుతుంటే.. రేవంత్ రెడ్డినే వడివడిగా సభలోకి వచ్చి నాకు అడ్డు తగిలారు. సీఎం సభలో అడుగు పెట్టగానే తప్పుదోవ పట్టింది. కేసీఆర్ కాలు గోటికి మీరు సరిపోతారా..? కేసీఆర్ గురించి మాట్లాడింది రికార్డుల నుంచి తొలగించండి.. సభను హుందాగా నడిపించాలి. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల మీరు ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నట్లు అని జగదీశ్ రెడ్డి అధికారపక్షాన్ని నిలదీశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?' అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.

# విచారణ అడిగింది మీరు.. కమిషన్ వేస్తే భయమెందుకు?

లోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్ముకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. 400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్‌ఎ÷-లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

# పోలీస్‌స్టేషన్లు మామూళ్ల వసూళ్లు ఆపండి

చూపిం చండి. నేరస్థులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ పోలీసుల పని కానీ, వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద, అది కూడా ఇంటి ముందు నిల్చున్న వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ, పగటి పూట పడుకుంటున్నారా. అందుకే నగరంలో పగటిపూట హత్యలు జరుగుతున్నాయని' అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది. నగరంలో ఎటు చూసినా నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ పై ఆరోపణలు చేయగా, అంతా ఓకే అని చెబుతున్నారు. మంత్రి అలాంటిదేమీ లేదని చెప్పిన మరుసటి రోజే నగరంలో మూడు హత్యలు జరిగాయంటే ఏమని అర్థం చేసుకోవాలి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం సమస్య వస్తే, బయటకు వస్తే పోలీసులు కొడుతున్నారు. కొట్టారని బయటకు రాకుండా ఇంట్లోనే కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు అయితే అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తారు, వారిపై సైతం వివరాలు కనుక్కోకుండా లాఠీ ఛార్జ్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపణలు చేశారు.

# దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు కుట్ర

చేస్తోందన్న రాహుల్.. వీరి పింఛను కోసం బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. వేల సంవత్సరాల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హత మార్చారు. చక్రవ్యూహంలో హింస, భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకొని బలైపోయాడు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బ్జడెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు. ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు. ఈ క్రమంలో దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన 'అగ్నిపథ్' పథకాన్ని రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇదే అంశంపై పార్లమెంటులో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాట్టు తెలిపారు. మరోవైపు బ్జడెట్‌పైనా విపక్ష నేత అపోహలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇస్తారని అన్నారు. 'దేశ సరిహద్దు రక్షణలో జవాన్లు నిమగ్నమై ఉంటారు. జాతీయ భద్రతకు సంబంధించి సున్నితమైన అంశమిది అని అన్నారు.

# బీహార్‌లో కూలుతున్న బ్రిడ్జిలు..

విషయం తెలిసిందే దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. బ్రిడ్జిలు కూలిన ఘటనలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పలకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరికొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

# కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయమయ్యాయి

మారిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. 'ఎప్పుడు న్యూస్ పేపర్ చదువుదామని తెరిచినా రెండు పేజీలు ఈ సంస్థల ప్రకటనలే ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ సముచితమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై అన్ని పక్షాలతో కలిపి ఇన్-ఛాంబర్ మీటింగ్ ఏర్పాటుచేయాలని ఆయన నిర్ణయించినట్లు వెల్లడించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తానియా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. ప్రమాదం జరిగిన మూడంతస్తుల భవనం సెల్లార్‌ను స్టోర్ రూమ్, పార్కింగుకు కేటాయిస్తామని ప్రణాళికలో చూపించి గ్రంథాలయంగా ఉపయోగిస్తున్నట్లు తేలిందని పోలీసులు పేర్కొన్నారు. అక్రమంగా నడిపిస్తున్న 13 కోచింగ్ సెంటర్లకు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీల్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడం వల్లే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

**ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసిన విపక్షాలు..**

దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన దిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనలోక్‌సభలో చర్చకు వచ్చింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసిన విపక్షాలు..కోచింగ్ సెంటర్ల మాఫియాపై మోదీ సర్కార్ చర్యలు తీసుకుంటుందా? అని ప్రశ్నించాయి. ఇందుకు స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేరుగా సమాధానం చెప్పలేదు.ప్రశ్నోత్తరాల సమయంలో దిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కేసీ వేణుగోపాల్ ప్రస్తావించారు. ముగ్గురు విద్యార్థుల మరణానికి కారణమైన భవనాన్ని చట్టపరమైన అనుమతి తీసుకోకుండానే నిర్మించారని.. ఇలా నగరంలో తిష్ఠ వేసిన కోచింగ్ సెంటర్ల మాఫియాలపై కేంద్రం చర్యలు చేపడుతుందా? అని ప్రశ్నించారు. దీంతోపాటు విద్యార్థుల ఆత్మహత్యల అంశాన్ని లేవనెత్తారు.దీనిపై స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్.. "దేశంలోని ఐఐటీలు, ఐఐఎంల వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో 2018-22 మధ్యకాలంలో 80 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష ఇందుకు ప్రధాన కారణం" అని విద్యాశాఖ ఇటీవల లిఖితపూర్వక సమాధానం ఇచ్చిందన్నారు.కోచింగ్ సెంటర్ల నియంత్రణపై కేంద్రం ఈ ఏడాది జనవరిలో మార్గదర్శకాలు జారీ చేసిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. అయితే.. ప్రస్తుతం సంబంధం లేని ప్రశ్నను సభ్యుడు లేవనెత్తారని పేర్కొన్న ఆయన.. స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. "కానీ, సభకు ఓ హామీనైతే ఇవ్వాలనుకుంటున్నా. విద్యార్థులంతా పాఠశాల, కోచింగ్ సెంటర్లలో చదువుతున్నప్పటికీ మొత్తం సామాజిక, మానసిక రక్షణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నా. అందుకే కోచింగ్ సెంటర్లకు మార్గదర్శకాలను జారీ చేశాం. అయితే.. రక్షణ విషయానికొస్తే ఇది సామాజిక, మానసిక సమస్య. దీనిపై మనమంతా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఆరోపణలు, సమాధానాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించలేం" అని పేర్కొన్నారు. కాగా.. ఇటీవల దిల్లీలోని ఓ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిపై విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు.

## సీఎం రేవంత్ ఆరోపణలు సత్యదూరం

తప్పుదోవ పట్టించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పు దోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అం శంపై మేము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చాము. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తాం. నేను వ్యవసాయ మో టార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారు అని హరీశ్‌రావు తెలిపారు.పోతిరెడ్డిపాడుపై వైఎస్ హాయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మాపై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డిపాడుపై జీవో రాకముందే మేము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాము. మేము రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణం. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారు..? కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఆర్ఎస్ ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారు.. ఇప్పుడేం చేస్తున్నారు.. అన్నీ ద్వంద్వ ప్రమాణాలే. రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్ధపు అంశాలతో సభను తప్పుదోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్ధాలను ఎండగట్టాలి. రుణమాఫీపై రేవంత్‌ది గోబెల్స్ ప్రచారం. రూ. 31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని చెప్పి చివరకు రూ. 25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## సుంకేశులకు భారీగా వరదనీరు

**జనంసాక్షి:**జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులో ఉన్న సుంకేసుల జలాశయానికి సోమవారం కూడా భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి 1.42 లక్షల క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతోంది. దీంతో 28 గేట్లను ఎత్తి 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేస్తున్నట్లు డ్యాం జేఈ రాజు తెలిపారు. 292.00 మీటర్ల నీటి మట్టం ఉన్న డ్యాంలో, ప్రస్తుతం 289.40 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

# నేటి నుంచి రెండో విడత రుణమాఫీ

నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు




వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మె ల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# నరకంలో జీవిస్తున్నాం..

**దిల్లీ:** వరదల కారణంగా దిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి సంచలనంగా మారింది. నగర అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందంటూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వారి మరణాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశాడు.సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబె ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించాడు. "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లుతోంది. మాకు సురక్షితమైన వాతావరణం అవసరం. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం. దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం" అని పేర్కొన్నాడు.తమతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయాల గురించి వెల్లడించాడు. దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నాడు. నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని.. వారి నిర్లక్ష్యం వల్లే ఆ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లు లేఖలో ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు.ఇటీవల దిల్లీలో రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వి ద్యార్థుల ఆందోళనతో కోచింగ్ సెంటర్ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

### సుప్రీంలో విద్యార్థుల పిటిషన్

ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబె సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబె ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పిం చుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకు న్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కో చింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరి గినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరు ద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండి పోయింది.

# సీపీ రాధాకృష్ణన్‌కు వీడ్కోలు

సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 - 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఝూర్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. ÷ూజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కె.కైలాసనాథన్ నియమితులయ్యారు. ఈయన 1979వ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు..

**31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ ప్రమాణం**

తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే.

# పంచాయతీ నిధులకు గ్రహణం..నిర్వహణ భారం

- నిలిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు
- 15వ ఆర్థిక సంఘం ఎస్ఎఫ్సి ఫండ్స్ రాక ఇబ్బందులు
- ట్రాక్టర్ల డీజిల్ కొనలేని పరిస్థితి బ్లీచింగ్ కొని చల్లలేని దుస్థితి
- పేరుకుపోతున్న కరెంట్ బిల్లులు ట్రాక్టర్ కిస్తీలు




**నిడమనూరు, జూలై 28 (జనంసాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతినెల గ్రామపంచాయతీలకు నిధులు రావాలి. ఆ నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు గాని ఇతరత్రా పనులు చేసుకునే వీలుంటుంది. కానీ కొన్ని నెలలుగా నిధులు రాకపోవడంతో గ్రామాల్లో రోజువారి పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి సర్పంచుల, ఎంపిటిసిల పాలన ముగియడంతో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది ప్రభుత్వం. అయితే నిధుల విడుదల లేకపోవడంతో ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ఇబ్బంది పడుతున్నారు. ఇక పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధం పరిసరాల పరిశుభ్రత వంటి పనులు చేపట్టేందుకు జిపిల్లో నిధులు లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతినెల రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆరు నెలలుగా రావడం లేదు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం నుంచే ఎస్ఎఫ్సి నిధులు సుమారు 23 నెలలుగా నిలిచిపోయాయి. దీంతో పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వర్షాకాలంలో బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు ప్యాగింగ్ మిషన్ నిర్వహణకు వీధిలైట్ల కొనుగోలుకు ప్రతినెల కరెంట్ బిల్లు చెల్లించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

### పారిశుధ్య కార్మికుల బాధలు వర్ణాతి తీతం

పల్లెల్లో పారిశుధ్య పనులు చేసే కార్మికులకు నాలుగు నుంచి ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదు కొందరు కార్మికులు ఒకరోజు పంచాయతీ పనికి మరో రోజు కూలీ పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి వచ్చింది .ఇప్పటికే చాలా జీపీల్లో పలువురు కార్మికులు పనులు మానేసి స్థానికంగా కూలి పనులకు వెళ్తున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### పనుల నిర్వహణకు ఇబ్బందులు

మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మేజర్ గ్రామపంచాయతీలో జనాభా ప్రకారం కొంత ఎక్కువ మొత్తంలో ఇంటి పన్నులు వ్యాపార లైసెన్సుల ద్వారా వచ్చే ఆదాయంతో కార్మికుల జీతాలు పోను మిగిలిన నిధులతో ఎలాగో నెట్టుకొస్తున్నారు .చిన్న గ్రామపంచాయతీలో తక్కువ మొత్తంలోనే ఆదాయం వస్తుండడంతో అవి కార్మికుల వేతనాలకు చాలక పోవడంతో నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. దీంతో జిపిల్లో సదుపాయాలు కల్పించడం కార్యదర్శులకు సవాల్గా మారింది .రోజువారీగా చెత్త సేకరణ వినియోగించే ట్రాక్టర్లలో కనీసం డీజిల్ పోయేలేని పరిస్థితి నెలకొంది. ఇక గ్రామాల్లో తాగునీటి సరఫరా బోరుబావులు చేతి పంపుల మరమ్మతులకు వస్తే బాగు చేయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. వర్షాకాలంలో దోమలు ఈగల బెడద ఎక్కువగా ఉంటుంది. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేస్తూ దోమల నివారణ మందు పిచికారి చేయాల్సి ఉంటుంది. వీధుల్లో పేరుకుపోయిన గడ్డి ఇతర పిచ్చి మొక్కలను తొలగించేందుకు పారిశుధ్య కార్మికులకు తోడుగా మరి కొంతమంది కూలీలతో పనులు చేయించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదల కాకపోవడం వల్ల జీపీ ల నిర్వహణ కష్టతరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు విడుదలయితే చిన్న గ్రామ పంచాయతీలకు ఊరట కలుగుతుంది కరెంట్ బిల్లులు ట్రాక్టర్ కిస్తిలు డీజిల్ ఖర్చులతో పాటు పలు అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని ప్రభుత్వం ఇప్పటికైనా నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులతోనే ఇంతకాలం జిపి ల నిర్వహణ జరిగింది. నెలనెలా టంఛన్ గా నిధులు విడుదలకాగా జీపీలో అన్ని అవసరాలు తీరేవి .జేపీ పాలకమండళ్ళు లేని కారణంగా ఏడు నెలలుగా సిఎఫ్సి నుంచి నిధులు విడుదల కావడం లేదు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ నిధుల రాక కొందరు పంచాయతీ కార్యదర్శులు అప్పుల్లో కూరుకు పోతున్నారని. మరికొందరు షాపుల్లో జీపీ లకు కావలసిన సామాగ్రి ఉద్దెర తెస్తున్నారు .ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి నిధులు విడుదల చేయాలనే తాజా మాజా సర్పంచులు గ్రామస్థాయి అధికారులు కోరుతున్నారు.

### ప్రతినెల వేతనాలు చెల్లించాలి



పంచాయతీల్లో పనిచేసిన సిబ్బంది ఉద్యోగులకు నెల నెల వేతనాలు చెల్లించేలా ప్రత్యేక జీవ అమలు చేయాలి చాలు చాలు అని జీతంతో పనిచేసిన సిబ్బందికి నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలి.

**- పోలే రవి తెలంగాణ దళిత సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు**

తీవ్ర కాలుష్యం వెదజల్లుతూ వాతావరణం

# భూగర్భ జలాలు కలుషితం

- పర్యావరణ మంత్రిత్వ శాఖ కాలుష్య రహిత క్యాటగిరీలో ఉంచడంపై లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్న
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, జూలై 29 (జనం సాక్షి) :** పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న పరిశ్రమలు కార్పొరేట్ పెద్దల వి కావడం వల్ల ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదని భువనగిరి ఎంపీ పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. పరిశ్రమలు వెదజల్లుతున్న కెమికల్ గ్యాస్ వల్ల వాతావరణ కలుషితమవుతుందని దురదృష్టవశాత్తు పర్యావరణ మంత్రిత్వ శాఖ ఈ పరిశ్రమలను కాలుష్య రహిత క్యాటగిరీ లో ఉంచడం జరిగింది అన్నారు. చౌటుప్పల్, పోచంపల్లి మండలాలలో ని పలు గ్రామాలలో తీవ్ర కాలుష్యాన్ని గురవుతున్నారని అక్కడ గల పది నుంచి 15 ఫార్మలేషన్ , కెమికల్ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు వల్ల భూగర్భ జలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఈ పరిశ్రమలు వేలుదలుతున్న కెమికల్ గ్యాస్ వల్ల వాతావరణం కలుస్తామవుతుందన్నారు. భూగర్భ జలాలు వాతావరణము కలుషితం కావడం వల్ల మానవ జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కాలుష్యం ప్రాంతంగా గుర్తించాలన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, జూలై 29, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ ఛాంబర్ లో సోమవారం ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుత సమకాలీన రాజకీయాలపై చర్చించారు.

# సింగరేణిపై తీర్మానం చేయండి

- సిపిఎం నేత తమ్మినేని డిమాండ్



**బెల్లంపల్లి, జూలై 29 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణి పరిరోణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో దిల్లీలో ధర్నా చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను ప్రారంభించారు. ప్రైవేటీకరణకు మద్దతు ప్రకటించడంలో కాంగ్రెస్, భాజపా, భారాస ఒకటేనని విమర్శించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకం కానప్పుడు శాసనసభలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు తీర్మానం చేయలేదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ దేశానికి చాలా నష్టమని చెప్పారు. 900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు వున్నాయని, కేవలం 175కోట్ల టన్నుల బొగ్గును వెలికి తీశారని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒకే వేదికపై కూర్చొని వేలం లేదంటూనే ఆ ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని చెప్పారు. ప్రజలంతా ముందుకు వచ్చి సింగరేణిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, చుక్క రాములు, భూపాల్, జిల్లా కార్యదర్శి సంకే రవి పాల్గొన్నారు.

# సీడ్ ప్లాంగ్‌కు నిధులు ఇవ్వండి

- మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే సంజయ్ వినతి



**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.7 కోట్ల నిధులతో మంజూరైన సీడు ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. మంత్రికి తెలిపారు. అందుకు సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కి కార్పొరేషన్ గ్రాంటు రూ.3.50 కోట్లు, ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా కార్పొరేషన్ గ్రాంట్ నుంచి రూ.1.24 కోట్లు ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి రూ.3.50 కోట్లు నిధులను వెంటనే విడుదల చేయాలని, తద్వారా షెడ్డు,యంత్రాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని మంత్రికి వివరించారు. తద్వారా ఎంతోమంది రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వినతి పత్రం అందజేశారు.

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ యజమాని, మరికొందరికి 14 రోజుల రిమాండ్




**న్యూఢిల్లీ, జూలై29 (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీలోని ఓల్డ్ రాజెందర్ నగర్ లోగల సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరి ముగ్గురు యూపీఎస్సీ విద్యార్థులు మృతిచెందిన ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్నది. ఈ కేసులో కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్ సహా మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులుతీస్ హజారీ కోర్టులో వారిని ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించి పలు వివరాలు రాబట్టాల్సి ఉన్నందున నిందితులను రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని ఢిల్లీ పోలీసులు కోర్టును కోరారు. దాంతో కోర్టు ఐదుగురు నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా, ఈ నెల 27న సాయంత్రం ఢిల్లీలో భారీ వర్షం కురిసింది. దాంతో వరదలు పోటెత్తాయి. ఈ క్రమంలో ఓల్డ్ రాజేందర్ నగర్‌లోని రవూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో సెల్లార్‌లోకి భారీగా వరద నీరు చేరింది. సెల్లార్‌లోని లైబ్రరీలో చదువుకుంటున్న 33 మంది విద్యార్థులు ఈ వరదలో చిక్కుకున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 30 మంది విద్యార్థులను ప్రాణాలతో బయటికి తీసుకొచ్చారు. కానీ అప్పటికే ముగ్గురు విద్యార్థులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు యువతులు, ఒక యువకుడు ఉన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్న మట్టేవాడ పోలీస్ బృందం



**వరంగల్ ఈస్ట్, జూలై 29 (జనం సాక్షి) :** నెంబర్ ప్లేట్లను మారుస్తూ కార్లు దొంగలిస్తున్న అంతర్రాష్ట్ర దొంగలను మట్టేవాడ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రెండు సంవత్సరాల కాలం నుండి ఉత్తరప్రదేశ్ ఆగ్రాకు చెందిన కృష్ణ కాంత్ సక్సేనా, ఆగ్రా మరియు రాజస్థాన్ రాజస్థాన్ రాష్ట్రం పాలీ ప్రాంతానికి చెందిన అనిల్ సోమకి మరియు వికాస్ లు వివిధ ప్రాంతాలకు చెందిన ట్రాన్స్పోర్ట్, పార్సల్ సర్వీస్ వారి దగ్గర కస్టమర్ వెహికల్ ట్రాన్స్పోర్ట్ చేయుటకు వారి వద్ద డ్రైవర్ గా పని చేస్తూ, దూర ప్రాంతాలకు కారును ట్రాన్స్పోర్ట్ చేయుటకు వారికి వాహనం ఇచ్చినప్పుడు, ముగ్గురు కలిసి వాహనం నంబర్ ప్లేట్ ని మార్చి ఎవరికి అనుమానం రాని విధంగా అట్టి వాహనంలో వచ్చి వరంగల్, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలలో దొంగతనాలు చేశారు. అదే క్రమంలో తేదీ 22.6.2024 రోజున మహారాష్ట్ర గోండియా జిల్లాకు చెందిన వికాస్ అనే వ్యక్తి యొక్క ఎకోస్పోర్ట్ కారును జైపూర్ లో గల రిలీఫ్ రీ లొకేషన్ పార్సెల్ సర్వీస్ వారి వద్ద నుండి మహారాష్ట్ర గొండియాలో డెలివరీ కోసం తీసుకొని, అట్టి వాహనంలో పూర్వం దొంగతనాలకు పాల్పడిన విధంగానే వరంగల్ వచ్చి జూన్ 24 తారీకు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో హంటర్ రోడ్డు నందుగల ఓస్వాల్ ఎలక్ట్రికల్ షాప్ నుండి సుమారు రెండు లక్షల విలువ గల ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైరు ను దొంగలించుకు వెళ్లారు. దీనిపై షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు, టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో ఈ రోజున ఆగ్రాకు చెందిన ఏ 1 కృష్ణ కాంత్ సక్సేన ను అరెస్టు చేసి అతని వద్ద నుండి నేరం చేయుటకు ఉపయోగించిన రెండు కార్లను (ఎకోస్పోర్ట్ కార్ , మారుతి రిడ్జ్ కారును) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసు చేదించుటలో ప్రతిభ కనపరిచిన ఎస్ఐ నవీన్ కుమార్ మరియు వారి సిబ్బంది అలీ, విజయ్, రాజు, తిరుపతి, నాగేశ్వరరావు, ఐటి కోర్ టీం సల్మాన్ ను వరంగల్ ఏసిపి నందిరాం, మటువాడ ఇన్స్పెక్టర్ గోపి అభినందించారు.

### ఘనంగా సింగరేణి సీఎండీ పుట్టినరోజు వేడుకలు



**నస్పూర్, జూలై 29, (జనం సాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్పి)లో సోమవారం ఐఎన్టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన బలరాం నాయక్ చిన్నతనంలో అనేక కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి సింగరేణి సంస్థలో అంచెలంచెలుగా ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.కార్మికుల సంక్షేమం,సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, రాయలింగు,గుండ సత్తయ్య, రాగం శ్రీనివాస్, శనిగారపు రవి, హుస్సేన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలకే సరిపోతున్న సమావేశాలు

- సమస్యల ప్రస్తావనకు ఛాన్స్ లేదన్న కాటిపల్లి



**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** శాసనసభ తీరు చూస్తుంటే.. విమర్శలు, ప్రతి విమర్శలకే సరిపోతోందని కామారెడ్డి భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి వ్యాఖ్యానించారు. సీనియర్ సభ్యులను చూసి కొత్తవాళ్లు నేర్చుకునేలా ఉండాలన్నారు. శాసనసభలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు కోరితే ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప.. ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు స్థలమా అని ఆలోచించకుండా విద్యుత్ లైన్లు వేశారని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. విద్యుత్ అక్రమాలపై శాసనసభ కమిటీ ద్వారా విచారణ జరిపించాలన్నారు. సభ్యులంతా సభలో హుందాగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పక్కన పెట్టి, వ్యక్తిగత దూషలు చేయడం మంచిది కాదని అన్నారు.

# మంద కృష్ణమాదిగ, బీజేపీ మౌనం వీడాలి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి



**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం మాట్లాడాలని, ఈ పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీని ప్రధాని నరేంద్ర మోడీ నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలోనే అతిపెద్ద కులమైన మాదిగల సమస్యకు పరిష్కారం చూపని కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని అన్నారు. ప్రధాని మోడీ, బిజెపి పార్టీ కేవలం మాదిగ జాతి ఓటు బ్యాంకును వాడుకోవడానికి మాత్రమే ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇస్తుందని అన్నారు. వర్గీకరణపై ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ మౌనం వీడి వర్గీకరణపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం గత పదివేల నుంచి ఎన్నికల సమయంలో వర్గీకరణ పై స్పష్టమైన హామీ ఇస్తుంది కానీ గెలిచిన తర్వాత మాదిగ జాతిని వర్గీకరణ అంశాన్ని పక్కదో పట్టిస్తున్నాయి ఎందుకు మాదిగ జాతిని మోసం చేస్తుందో రానున్న రోజుల్లో పల్లె పల్లెకి వెళ్లి బిజెపి కుటిల రాజకీయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా చెబుతామని అన్నారు.

### ఆగస్టు 8, 9న చలో ఢిల్లీ

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో వచ్చేనెల 8 9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐక్య సంఘాలు వెల్లడించాయి. బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పై తక్షణమే స్పందించి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన విధంగా ఒత్తిడి తీసుకురావడానికి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని మరియు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారిని ఆహ్వానిస్తామని ఐక్య సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుధాల బాబురావు,మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుల బిఎన్ రమేష్, మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ మాదిగ, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగులయ్య, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ చేసి యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, విజయలక్ష్మి, సముద్రాల ప్రశాంత్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, లింగంపల్లి మధుకర్, కృష్ణ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
30 జులై 2024

## స్నేహంతో విశ్వ శాంతి



స్నేహం వరం
స్నేహం మధురం
స్నేహం మరువద్దు
స్నేహం ధైర్యం
జీవన యానంలో
స్నేహం ఒక శ్వాస
కల్లా కపటం ఎరుగనిది
కష్ట సుఖాల్లో అండగా
హృదయంలో నిండుగా
ఆనందం మెండుగా
అహ్లాదం పండగ
స్నేహం ప్రకృతి వంటిది
రక్షిస్తే మనను రక్షిస్తుంది
కుల మతాలు ఎరుగనిది
పేద ధనిక విచక్షణ తెలియనిది
స్నేహం తో సంతోషం
స్నేహం సృష్టిలో తీయనిది
స్నేహ దీపాన్ని వెలిగిద్దాం
ప్రగతి పురోగతి సాధిద్దాం
శాంతి సహనం
సామరస్యం, సంఘీభావంతో
స్నేహ పూర్వక
సమాజాన్ని నిర్మిద్దాం
విద్వేషాలు విచ్ఛిన్నకర శక్తుల
ఆట కట్టిస్తాం
స్నేహం పునాదుల మీద
విశ్వ శాంతిని సాధిద్దాం
భారత జాతి ఖ్యాతిని
చాటుదాం

**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు, తెలంగాణ వికాస వేదిక
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్ 9440245771
(జూలై 30న అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా)

# ఆదివాసీల నేల మీద జీవితాలు



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఆదివాసీల నేలమీద వారి జీవితాలు దుర్భరంగా మారాయి. గతంలో ఒకసారి మధ్యప్రదేశ్ లో అడవి లోని జిట్టి రేగు కు చెందిన రెండు చెట్ల నరికేసినందుకు ఒకరికి ఒక కోటి 20 లక్షల రూపాయలు ఫైన్ వేశారు, అటవీ శాఖ అధికారులు. ఇదేందని ప్రశ్నిస్తే ఒక చెట్టు 50 ఏండ్లు ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందని దాని విలువ 11,57,000 రూపాయలు ఉంటుందని,అలాగే వివిధ ఉపయోగం లకు 35 లక్షల వరకు ఇలా ఒక్క చెట్టు విలువ 60 లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు చెప్పారు. మరి ఖనిజాల కోసం అదాని లాంటి కార్పొరేట్ లు నరుకుతున్న లక్షల చెట్ల సంగతి? దేశంలోని ఆదివాసిలు లు ఉండే నేలలోనే ఖనిజ సంపద ఉంది. బాక్సయిట్, ఐరన్ ఓర్, కోల్ మైనింగ్,ఇలా చాలా ఖనిజాలు అన్నీ ఇవే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. విద్యుత్ ప్రాజెక్టులు, సిమెంట్ కంపెనీలు అన్నింటికీ ఆదివాసులు నివాసం ఉండే భూములే తీసుకుని, చెట్టు, పుట్టల మీద ఆధారంగా జీవించే ఆదివాసులు వారి నేల నుంచి తరిమివేయ బడుతున్నారు.



**8 ఏండ్లలో 10 లక్షల మంది అవుట్**

గత ఎనిమిది ఏండ్లలో 10 లక్షల మంది ఆదివాసీలు తమ నేల మీది నుంచి తరిమి వేయబడినట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశవ్యాపితంగా బొగ్గు బావుల కారణంగా 1638 గ్రామాలు ధ్వంసం అయ్యాయి. గ్రామాల ఆనవాళ్లు లేవు. 118 వివిధ ప్రాజెక్ట్ ల కోసం దేశంలో 10 లక్షలకు పైగా చెట్లను నరికి వేసారు. మరి ఈ చెట్లకు ఫైన్ వేసారా? వేస్తే ఎంత వేసారు? అనుమతులు ఇచ్చిన కేంద్రం కు ఈ స్థలం లో ప్రాజెక్టులు తెచ్చిన కార్పొరేట్ లకు కేటాయించింది. వేరే చోట నరికిన చెట్లను నిబంధనల ప్రకారం ఎక్కడ నాటారు. ప్రాజెక్ట్ లలో ఆదివాసీలకు షేర్ ఇవ్వాలి, ఉపాధి ఇవ్వాలి, చట్టాలు, నిబంధనల ప్రకారం జరుగుతుందా? ఎవరు చూస్తున్నారు ఇదంతా? ఫారెస్ట్‌కు ఎంత నష్టం జరిగింది? లెక్కలు ఏమైనా ఉన్నాయా లేదా, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రిజర్వు ఫారెస్ట్ రిపోర్ట్ ఏమి చెబుతుంది? ఎవరు దీనికి జవాబుదారి? అంతా అయోమయం అంతే.. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం పెట్టిన ప్రాంతం కూడా ఆదివాసీ ప్రాంతమే, ఇక్కడే కాదు ఎక్కడ కూడా ఆదివాసీ ప్రాంతం లో విగ్రహాలు పెట్టిన చోట ఆదివాసీలకు న్యాయం జరుగలేదు,ఏజెన్సీ ప్రాంతం ల నుంచి అభివృద్ధి పేరిట ఎక్కువ శాతం కంటి తుడుపు పునరావాసం పేరిట తరిమి వేసారు. కూడు, గూడు, ఉపాధి లేని పరిస్థితి వచ్చింది. గ్రామీణ భారత్‌లో ఆదివాసీల పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. పోడు వ్యవసాయం భూముల సమస్య దశాబ్దాలుగా నలుగుతూనే ఉంది. ఆదివాసీల ను భూముల నుంచి తరిమి వేస్తూనే ఉన్నారు.

**వనవాసిల పేరిట దెబ్బ తీశారు**




ఆదివాసీలను వనవాసిల పేరిట దెబ్బ తీశారు. బస్తర్, బళ్లారిలలో ఖనిజ సంపద దోపిడీ ఎలా కార్పొరేట్ ద్వారా జరిగిందో చూసాము. మధ్య ప్రదేశ్‌లో 47 మంది ఎమ్మెల్యేల పరిధి లో ఆదివాసీ ప్రాంతం ఉంది,రాజస్థాన్ లో 25 మంది,చట్టిస్గడ్‌లో 29 మంది,కర్ణాటకలో 15 మంది ఎమ్మెల్యేలు, తెలంగాణాలో ఒక 10 మంది ఎమ్మెల్యేలు, ఆంధ్రప్రదేశ్‌లో ఒక 18 మంది,ఇలా పలు రాష్ట్రాల్లో ఆదివాసీ ప్రాంతాల పరిధిలో ఉన్న ప్పటికీ ఆదివాసీలకు న్యాయం జరుగలేదు. ఝార్కండ్ లోని గొడ్డ ఆదివాసీ నేల ఇక్కడ అదాని పవర్ ప్రాజెక్ట్ వచ్చింది. ఇందులోను ఆదివాసీలకు న్యాయం జరుగలేదు. ఆదివాసీ ప్రాంతాల్లో కొత్త,కొత్త ప్రాజెక్ట్ లు వస్తున్నప్పటికి వారి బతుకుల్లో మార్పు రాలేదు. గుజరాత్ లో 22 ప్రాజెక్టులు వచ్చినా మార్పు లేదు. ఇక్కడ 27 మంది ఎమ్మెల్యే ల పరిధిలో ఆదివాసీ ప్రాంతాలు ఉన్నాయి.

**63 శాతం పేదరికంలో..**

బిజెపికి ఆదివాసీలు వ్యతిరేకంగా ఉన్నారు. దేశంలో 63శాతం ఆదివాసీలు పేదరికంలో మగ్గుతున్నారు. 43 శాతం తమ నేల వదిలి వలస వెళ్లే పరిస్థితి వచ్చింది. చిత్తం వచ్చినట్లు ఎన్‌ఓసీ లు ఇచ్చి వేయడం వల్ల కూడా పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఆదివాసీల నేల మీద గుజరాత్ లో 34 ప్రాజెక్ట్ వచ్చాయి. దాదాపు రెండు లక్షల కోట్లు ఖర్చు చేసారు. కానీ ఆదివాసీలకు ప్రయోజనం కలుగ లేదు. ఆదివాసీ ల నేల మీద కార్పొరేట్ ల నేత్రాలు పడ్డాయి. ఇప్పటికీ దేశంలో 44 శాతం ఆదివాసీలకు ఇల్లు లేదు. 63 శాతం పేదరికం రేఖకు కిందే ఉన్నారు. ఆదివాసీల ఆర్థిక, సామాజిక, పరిస్థితి మీద రాజకీయం కొనసాగుతున్నది.

**సంపద లూట్ మార్ కోసం..**

సంపద దోచుకునే లక్ష్యం తో కార్పొరేట్ల సౌకర్యార్థం రోడ్లు,సెల్ టవర్లు వేసి ఇదే అభివృద్ధి అంటే ఎట్లా? ఇదంతా లూట్,మార్ తంత్రం మాత్రమే అనక తప్పదు. దేశంలోని 15 నుంచి 18 శాతం ఉన్న ఖనిజ సంపద అంతా ఆదివాసీల నేల మీదే ఉండటం వల్ల కార్పొరేట్ ల నజర్ అంతా వారి భూముల మీదే ఉంది. ఆదివాసీలకు న్యాయం జరగాలి, అందుకు పోరు బాట తప్ప మార్గం లేదంటున్నారు ఆదివాసులు. ఛత్తిస్‌గడ్‌లోని హస్దేవ్ అడవులను బొగ్గు కోసం అదాని విచ్చలవిడిగా నరుకుతూనే పోతున్నాడు. బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు అక్కడ కొలువు దీరడం తో పట్టపగ్గాలే లేవు. దశాబ్ద కాలంగా ఆదివాసీలు తమ నేల పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటంను కేంద్రం పట్టించుకునే పరిస్థితి లేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ అనేది కేవలం నరం లేని నాలుకకు పరిమితం అయిపోయినాయి. కాగితాల్లో ముచ్చట్లు మిగిలి ఉన్నాయి.

## బోనాల మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సవం



పరమ పవిత్ర పర్వం
రాష్ట్ర అసిత్వ వైభవం
భక్తుల ధార్మిక వ్వైభోగం
తెలంగాణ బోనం మేలా
ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో
అమ్మ బోనం తలపై మోస్తూ
డప్పుల దరువుల నడుమన
లయబద్ధంగా సిగమూగుతూ
సాగిపోయే సంబరాల జాతర
పోతరాజు గజ్జెల మోతలు
కళాకారుల విచిత్ర వేషాలు
కొరడా దెబ్బల హాంకారాలు
శివసత్తుల సిగమూగులతో
ఉల్లాసం చిందేసే ఉత్సవం
వ్యాధుల పీడలను కడతేర్చి
క్షుద్రశక్తులను హననం చేసి
ఆరోగ్యం అనుగ్రహించమని
పోలేరమ్మ మహంకాలమ్మకు
పొర్లు దండం బెట్టే పబ్బము
సిరుల పంటలు పండాలని
ఇంట సుఖశాంతి నిండాలని
కుంకుమబొట్టు కొత్తబట్టలతో
మూలపుటమ్మను పూజించే
సకల జనావళి మహోత్సవం
తెలంగాణ బోనం పండుగను
సంబురోపేతంగా జరుపుదాం
మన సంస్కృతి ప్రాశస్త్యాన్ని
ప్రపంచమెల్లెడలా చాటుదాం
బోనాల పండుగ శుభాకాంక్షలతో..

**కోడిగూటి తిరుపతి**

## ఫేస్‌బుక్, ఇస్టాగ్రామ్, వాట్సాప్ విషవలయంలో నేటివిద్యార్థులు

*ఒకప్పుడు పుస్తకాలే ప్రపంచం ఇప్పుడు స్క్రీన్లే సాక్షాత్తు స్వర్గం. ఫేస్ బుక్. ఇంస్టాగ్రామ్, వాట్సాప్ బంధాలు విద్యార్థుల జీవితాలను కట్టే వలలు. విజ్ఞాన సముద్రం అంతటా ఈత కొట్టాలని ఆకాంక్షతో కరెంట్ అఫైర్స్ జనరల్ నాలెడ్జ్ వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అన్ని అంశాలు సమాచారాన్ని సెల్ఫోన్లో వెతుకులాట. కానీ అవి చాటింగులకు రీల్స్‌కు, స్టేటస్ లకు మధ్య కొట్టుమిట్టాడుతూ అసలైన బంధాలని విజ్ఞానాన్ని మర్చిపోతూ విద్యార్థుల జీవితాలను తెలియని అయోమయ పరిస్థితుల్లోకి నెట్టిపడేస్తున్నాయి.*

సామాజిక మాధ్యమాలకు అధికంగా అలవాటు పడటం వల్ల విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడం మానేస్తున్నారు. ఫలితంగా వారికి అకాడమిక ఫలితాలు పడిపోతున్నా సమాచారం అంతా ఒక క్లిక్ లోనే ఉంది, కానీ అసలు విషయం కనిపించదు. కళ్ళు అలసిపోతున్నాయి, ఎక్కువసేపు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వల్ల కళ్ల సమస్యలు మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తుతున్నా. స్క్రీన్ల వెలుగుతో మనసు విడిపోతుంది నిజ జీవితము నుండి బయటికి వచ్చి కొత్త స్నేహితులు కొత్త ఆలోచనలు సోషల్ మీడియాలోనే కనిపిస్తున్నా యి. కానీ నిజజీవిత బంధాలు మర్చిపోతున్నారు. కేవలం లైక్స్, కామెంట్స్ కోసం ఆరాటపడు తున్నారు. సృజనాత్మకతకు వేదిక కొత్త ప్రతిభలకు అవకాశమే, కానీ అదే సమయంలో పోటీ తత్వం ఆధిపత్యం ఒత్తిడి విద్యార్థులను వేధిస్తున్నాయి. పక్కదోవ పట్టిస్తున్నాయి. కాబట్టి విద్యార్థులారా జాగ్రత్త సోషల్ మీడియా ఒక అబద్ధం అందులో మీరుచూసేవి మీరే నిర్ణయిం చుకోవాలి. విజ్ఞాన సాంకేతికతలో వస్తున్న వేగవంతమైన మార్పులు మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేస్తున్నాయి. ఈ మార్పులలో సోషల్ మీడియా ఒక ముఖ్యమైన అంశం. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు విద్యార్థుల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. జ్ఞానం పంచుకోవడం. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు వివిధ విషయాలపై సమాచారాన్ని పంచుకోవడం, చర్చించడం సులభమైంది. ఆన్‌లైన్ కోర్సులు, ట్యుటోరియల్స్ ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి అవకాశం ఉంది. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు తమను తాము వ్యక్తపరచుకోవడానికి, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి అవకాశం లభిస్తుంది. విద్యార్థులు ప్రపంచంలో జరుగుతున్న సంఘటనల గురించి వెంటనే తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా వాడకం అధికమైతే అధ్యయనాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. సోషల్ మీడియాలోని ప్రతికూల కంటెంట్, సోషల్ మీడియా ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయవచ్చు. సోషల్ మీడియా వాడకం నిద్రలేమికి దారితీయవచ్చు. నిజ జీవిత సంబంధాల కంటే సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపితే సామాజిక నైపుణ్యాలు తగ్గుతాయి. సోషల్ మీడియా వాడకానికి సమయాన్ని కేటాయించాలి. సానుకూల, ఉపయోగకరమైన కంటెంట్‌ను మాత్రమే చూడాలి. సోషల్ మీడియా కంటే నిజ జీవిత సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తరచూ విరామాలు తీసుకుంటూ ఉండాలి. అధ్యయనాలపై దృష్టి పెట్టడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే అది విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. అయితే, దీనిని అదుపు చేయలేకపోతే అది ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సోషల్ మీడియా వాడకం గురించి చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. సామాజిక మాధ్యమాలు ఒక వరమో, శాపమో, అనేది మన ఉపయోగం పై ఆధారపడి ఉంటుంది. వీటిని సరైన విధంగా ఉపయోగించుకోవడం ద్వారా విద్యార్థులు తమ



అభ్యాసనాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే అధికంగా ఉపయోగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయాన్ని నియంత్రించుకోవాలి. విద్యా సంబంధిత కంటెంట్‌ను మాత్రమే ఫాలో అవ్వాలి. నిజ జీవిత సంబంధాలను బలోపేతం చేయాలి. మానసిక ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి. తలి ్లదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు సామాజిక మాధ్యమా లను సమర్థవంతంగా ఉపయోగించు కోవడం గురించి మార్గదర్శకం చేయాలి. సామాజిక మాధ్యమాలు విద్యార్థుల జీవితాల్లో ఒక భాగమైన ప్పటికీ, వీటిని సమతు ల్యంగా ఉపయోగించు కోవడం చాలా ముఖ్యం. అప్పుడే వీటి నుండి ఉపయోగకరమైన ప్రయోజ నాలు పొందుతాం, లేనిపక్షంలో భవిష్యత్తు సమాజాన్ని మనం ఊహించటం కష్టంగా ఉంటుంది. ఇప్పటికే యూట్యూబ్లో ఇన్స్టాగ్రా మంలో ఫేస్బుక్లో వివిధ రకాలైన రైల్స్ చేసి పెట్టడం వల్ల నేటి సమాజం కొంతమేరకు అసభ్యతకు గురవుతుంది. సమాజంలో కొన్ని అంశాత్మక సంఘటనలు ముఖ్యంగా ఆడపిల్లలపై పసిపిల్లలపై అగైత్యాలు అరాచకాలు అధికంగా జరుగుతున్నా యి. వీటిని మనం కట్టడి చేయాలి అంటే కొంతమేరకైనా మనం సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాల్సిన అవసరము అవశ్యకత ఎంతైనా ఉంది మరీ ముఖ్యంగా పాఠశాల స్థాయి పిల్లల్ని సామాజిక మాధ్యమా లకు దూరంగా ఉంచి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఈ మేరకు వారి గమనిస్తూ వారికి సరైన సలహాలు ఇస్తూ అవసరం మేరకే సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకునే విధంగా పిల్లలకు తగిన సలహాలు సూచనలు చేయాల్సిన బాధ్యత ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయు లకు ఇద్దరి మీద ఉంది. నేటి విద్యార్థులైన రేపటి పౌరులను తీర్చిదిద్దటంలో మన వంతు ప్రయత్నం చేద్దాం.



**పూసపాటి వేదాద్రి**
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

## ‘కమ్మ’లు ‘అమ్మ’లు అయితే కాకతీయరెడ్డి రాజులు ఏమవుతారు?

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ పేరుతో ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమ్మిట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి హాజర య్యాడు. ఈ సంధర్భంగా రేవంత్ తన నోటికి వచ్చినట్లు అనేక అభ్యంతరకర అంశాలను మాట్లాడాడు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ముఖ్యమంత్రి, మంత్రి, ప్రజాప్రతినిధి అయిన వ్యక్తులు బహిరంగంగా కుల వేదికలలో పాల్గొ నడం ఒక నేరం. రాజ్యాంగ ఉల్లంఘన కూడా. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కుల వేదికలలో పాల్గొనడం ఏంటి? పాల్గొన్నారు సరే మరి గతంలో రేవంత్ మాట్లాడిన మాటలు ఏంటి? తాను రెడ్లకు ప్రతినిధి అయినట్లు రెడ్లకు తాను గొంతును అయినట్లు భ్రమింపచేసి రెడ్లను, ముఖ్యంగా రెడ్డి యువకులను రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్‌కి వ్యతిరేకంగా ఎంతో కొంత ఏకం చేయడంలో గత ఎన్నికల ముందు సక్సెస్ అయ్యాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకు మోడీకి వ్యతిరేకంగా కేంద్ర రిజర్వేషన్లు తీసేస్తా అంటున్నది. నేను రిజర్వేషన్లు కొనసాగాలి అంటు



న్నానని గాంభీర్యాలు ప్రదర్శించాడు. రేవంత్ రెడ్డికి రాజకీయ అండను ఇచ్చింది కమ్మ సామాజికవర్గానికి చెందిన చంద్రబాబు నాయుడు అన్నది లోకానికి అంతా తెలుసు. ఈరోజు చంద్రబాబు అండతోనే ఆంధ్రా వ్యాపార, రాజ కీయ వర్గాలు ప్రధానంగా రెండు మీడియా సంస్థలు బహిరంగంగా రేవంత్ ను తమ భుజాల మీద మోస్తున్న విషయం లోకానికి అంతా తెలుసు. ఇక్కడ ఉండే కమ్మ వ్యాపార, మీడియా వర్గాలను (సామాన్య కమ్మల గురించి మాకు ఎలాంటి ఆక్షేపణ లేదు) ప్రసన్నం చేసుకోవడం కోసం వారిని సంతృప్తిపరిచే మేనేజ్‌మెంట్ పాలిటిక్స్ ద్వారానే తెలంగాణ రాజకీయాలను నడపొచ్చని రేవంత్ భ్రమపడుతున్నాడు. ఇది పిచ్చి భ్రమ. రేవంత్ వ్యాఖ్యల ప్రకారం కమ్మ వారిదిఅమ్మలాంటి గుణం అయితే (వాళ్ల పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. సోదర, సోదరీ సమానులే) మరి 1100 ఏళ్ల క్రితమే భవిష్యత్తు దార్శనికతతో చెరువులు, కుంటలు నిర్మాణం చేసి, ప్రపంచమే అబ్బురపోయే ఆలయాలను నిర్మాణం చేసి, ప్రపంచానికి వాటర్ షెడ్ నైపుణ్యం తెలిపి.. పట్టెడన్నం ఎలాపెట్టాలో నేర్పినటువంటి కాకతీయ రెడ్డి రాజులు, వారి వంశీకులు, వారిని మార్గ దర్శకంగా తీసుకున్న కష్టపడి పనిచేసే భూమిని నమ్ముకున్న రెడ్లను (తెలంగాణ గానీ, ఆంధ్రా గానీ) చిన్నబుచ్చడం, అవమానించడమే. వాళ్లకు అమ్మగుణం ఉన్నది అంటే 1100 ఏండ్ల నాడు అన్నం లేని వారికి అన్నం పెట్టే సంస్కృతిని నేర్పిన రెడ్లది ఏ గుణం? అధికారం కోసం దిగజారే తనం,దివాళకోరుతనంతో మాట్లాడుతున్న రేవంత్‌ను ప్రజలు గమనిస్తున్నారు. ప్రతి విషయం చరిత్రపుటల్లో రికార్డు అవుతున్నది. వీటన్నింటికీ వంద శాతం వడ్డీతో ప్రజలు జవాబు చెబుతారు. తెలంగాణను ఏలే శక్తి రెడ్లకే ఉందని చెప్పిన రేవంత్ రెడ్డి ఈరోజు కమ్మ వాళ్లు గొప్ప వాళ్లు అని మోకరిల్లుతున్నాడు. ఇక్కడ కులాల పట్టింపు అని కాదు కానీ తన కులానికి ఉన్న ఔనత్యాన్ని కాదని ఇతరులకు లేని ఔనత్యాన్ని చాలా గొప్పగా చెబుతున్న రేవంత్ నీచపు బానిస మనస్తత్వం రోత పుట్టిస్తున్నది. ఇక్కడ మరో ముఖ్యవిషయం ఏమిటంటే ఈ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుగానీ, ఆయన కుమారుడు గానీ, అక్కడి మంత్రులుగానీ ఎవరూ హాజరుకాలేదు. చాలా తెలివైనటువంటి చంద్రబాబు ఓటుకు నోటు కేసులో రేవంత్‌ను ఇరికించి తాను తప్పించుకున్న మాదిరిగానే ఈ కమ్మ గ్లోబల్ సమ్మిట్‌కు తాను రాకుండా రేవంత్‌ను పంపించి ఆడుకున్నాడు. ఈ మాత్రం తెలివి కూడా రేవంత్ కు లేకపోవడం గమనార్హం. కాకతీయ రెడ్డి రాజుల దర్పానికి చిహ్నం అయిన కాకతీయ కళాతోరణాన్ని రాచరికపు ఆనవాలు అని వ్యతిరేకించిన రేవంత్ మీద రెడ్లకు అనుమానాలు ముసురుకుంటున్నాయి.

# గవర్నర్ల పనితీరు - గందరగోళం!

*అమెరికా మాజీ అధ్యక్షుడు(16వ) చెప్పిన మాటను ఒకసారి గుర్తు చేసుకొని ఆర్టికల్‌లోకి వెళదాం. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం, ప్రజల చేత ప్రజలే పరిపాలించుకొనే మహోన్నతమైన విధానం. ప్రజాస్వామ్యంలో ప్రజలే సర్వం, సమస్తం. ఇంకా చెప్పాలంటే ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వమే రాజ్యం చేస్తుంటుంది. అలాగే చేయాలి. అదే మన భారత రాజ్యాంగం చెప్పే నీతి. అంతేకానీ, గల్లీలో ఉండే ప్రజల్ని ఢిల్లీలో ఉండే పెద్దలు నామినేట్ చేసిన గవర్నర్లు కాదన్నది ప్రజాస్వామ్యం అసలు అర్థం. ఇక మన దేశంలో గవర్నర్లు చేస్తున్న రాజకీయం చాలా గందరగోళంగా ఉన్నది. వాళ్ళ రాజకీయాలు చాలా గందరగోళంగా ఉన్నాయంటే అతియోశక్తి కాదు.*




సాధారణంగా గవర్నర్ అనేది వెస్ట్ మినిస్టర్ విధానంలో నుంచి తీసుకున్న విషయం తెలిసిందే. బ్రిటిషర్ల వలసవాద పాలన నుంచి మనం కొత్త దేశాన్ని దానికి అవసరమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నం. అయితే, ప్రజాస్వామ్యంలో గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సి ఉంటుంది. రాజ్యాంగబద్ధంగా నడవాల్సిన రాజ్‌భవన్లు రాజకీయాలకు అడ్డాగా మారడం ఈ దశాబ్దపు దరిద్రం కాక మరేమని విశ్లేషించాలి. కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ల పనితీరుపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ఆయా రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను అక్కడి గవర్నర్లు ఆమోదించడం లేదు. ఇదే విషయంపై ఆ రెండు రాష్ట్రాలు సుప్రీంకోర్టు గడప తొక్కాయి. ఆ కేసును సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం కేసును విచారిస్తున్నది. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కేరళ ప్రభుత్వ పిటిషన్‌పై కేరళ గవర్నర్ అదనపు ప్రధాన కార్యదర్శికి, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ వ్యవహారంలో సంబంధిత ప్రతివాదికి కూడా కోర్టు నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒక పార్టీగా వాదించేందుకు కూడా కోర్టు స్వేచ్ఛ ఇచ్చింది. మూడు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని సంబంధిత ప్రతివాదిని కోర్టు ఆదేశించింది.

పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టు ముందు వాదనలు వినిపిస్తూ.., ఇలాంటి కేసులను కోర్టు విచారించినప్పుడల్లా కొన్ని బిల్లులు ఆమోదం పొందుతాయి. తమిళనాడు విషయంలోనూ ఇలాంటివి జరిగాయన్నది తెలిసిందే. కేరళ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ.. ఎనిమిది నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టుకు నివేదించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 8 బిల్లుల ఆమోదాన్ని నిలుపుదల చేసినందుకు గవర్నర్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఇది ఎవరి సంక్షేమం కోసం బిల్లులు ఆమోదించబడిందో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర నివాసితులపై ప్రభావం చూపుతుందని చెప్పకతప్పదు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరఫున న్యాయవాది ఆస్తా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గవర్నర్ ప్రవర్తన, చట్టబద్ధమైన పాలన, ప్రజాస్వామ్య సుపరిపాలనతో సహా మన రాజ్యాంగం ప్రాథమిక పునాదిని ఓడించి, నాశనం చేసేలా బెదిరించడమే కాకుండా, రాష్ట్ర ప్రజల హక్కులను మరింత ఉల్లంఘించేలా ఉంది. సంక్షేమ చర్యలు బిల్లుల ద్వారా అమలు చేయాలని ఆయా ప్రభుత్వాలు కోరుతున్నాయి. 2022లో ఆమోదం పొందిన 8 బిల్లులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిశ్చలంగా ఉంచారని, దీని ద్వారా రాష్ట్ర శాసనసభ చర్యలకు ఒడిగట్టారని, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర నివాసితుల సంక్షేమం కోసం బిల్లులు ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయా పిటిషన్‌లో పేర్కొన్నారు. సుమారు 8 నెలలుగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులను ఆమోదించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. ఇక గతంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళిసై సౌందర్‌రాజన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా పని చేసిన సందర్భంగా ఇదే వైఖరి అవలంభించింది. గవర్నర్ తమిళిసై నిర్ణయాలు రాష్ట్ర రాజకీయవర్గాల్లో తీవ్ర అసంతృప్తి రేపాయి. రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజకీయాలు చేయటమే పరమావధిగా తమిళిసై వ్యవహరించింది. గవర్నర్ పదవి చేపట్టేముందు ఫక్తు రాజకీయ పదవిలో ఉన్న తమిళిసై రాజకీయాల్లో ఉన్నందునే ఇద్దరి అభ్యర్థిత్వాలను తిరస్కరించడం అవకాశవాదానికి పరాకాష్ఠగానే భావించాలి. రాజకీయ నాయకులు రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవికి అనర్హులని ఇందిరా గాంధీ హయాంలో వేసిన సర్కారియా కమిషన్ సుస్పష్టం చేసినా నవ్విపోదురుగాక నాకేటి అన్నట్టు తమ పార్టీల నేతలను బీజేపీ యథేచ్ఛగా గవర్నర్లుగా నియమిస్తున్న, నియమించిన చరిత్ర ఉన్నది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గవర్నర్? రామ్‌లాల్, కుముద్‌బెన్ జోషి లాంటివాళ్లను అప్పటి కేంద్ర ప్రభుత్వం నియమిస్తే, అదే బాటలో తమిళిసైను మోడీ సర్కారు నియమించింది. గవర్నర్లు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి కిరికిరీలు పెడుతుండటం సాంప్రదాయంగా మారడం దురదృష్టకరం. రాష్ట్ర ప్రజలకు, కేంద్ర ప్రభుత్వానికి వారధిగా ఉంటానంటూనే ఆమోదయోగ్యం కాని రాజకీయం చేస్తున్నారు. అందుకు ఆయా రాష్ట్రాల గవర్నర్లు పలు సందర్భాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలపై చేసిన ఆరోపణలే నిదర్శనం. ప్రభుత్వాలు ఎంతో సంయమనంతో వ్యవహరిస్తున్నప్పటికీ రాజకీయ నేతలాగే గవర్నర్లు ప్రవర్తిస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా రాష్ట్రాల్లో గవర్నర్ పేరుతో పాలన నడుస్తుంది. అంతేకానీ, సదరు గవర్నర్‌కు ఎలాంటి కార్య నిర్వాహక అధికారాలు ఉండవన్న విషయం గవర్నర్లకు తెలియదా? పాలనంతా క్యాబినెట్ సూచన మేరకే చేయాలి, చేయాల్సిందే. అదే మన రాజ్యాంగ పెద్దల ఆలోచన. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు ఒక సమస్యతో వ్యవహరించేటప్పుడు తమ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ శత్రువైఖరి కలిగి ఉండరాదు. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచన కూడా అదే. ప్రభుత్వం ఏదైనా తప్పు చేసిందా? గతంలో, రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీజైల్‌సింగ్ కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను తిరస్కరిస్తూ ఉండేవారు. కోపగించిన రాజీవ్ ప్రభుత్వం జైల్‌సింగ్‌ను విదేశాలు వెళ్లేందుకు అనుమతించలేదు. వేరే ఇతర పర్యటనలకూ అనుమతి నిరాకరించింది. జైల్‌సింగ్ కాంగ్రెస్ సీనియర్ నేత. మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నమ్మిన బంటుగా ఆయనకు పేరుండేది. అటువంటి వ్యక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండగానే అవమానించింది. గవర్నర్లు ఇలాంటి ఇబ్బందికర పనులు ఎంత ఎక్కువ చేస్తే అంత ఎక్కువగా ఆ పదవికి ఉన్న ఔన్నత్యాన్ని పోగొట్టుకున్నట్టే అవుతుందని తెలుసుకోని గ్రహించాలి. కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్లు పదవిలోకి వచ్చిననాటి నుంచి చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలన్నీ ఆయా రాష్ట్రాలు, ప్రాంత ఆకాంక్షలు, అస్తిత్వం మీద దాడిగానే భావించాల్సి ఉంటుంది. అయితే, ఏ ప్రాంతమైనా తమపై ఢిల్లీ చేసే దాడిని ఎప్పుడూ హర్షించదని సరైన సమయంలో, సరైన విధంగా బదులిస్తుందన్న విషయాన్ని గవర్నర్లు గుర్తుంచుకోవాలి.



**వి.సాగర్**
పొలిటికల్ అనలిస్ట్,
9494041258

# సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారం చేశారు

- యాచారం సిఐ శంకర్‌కుమార్

**ఇబ్రహీంపట్నం, జులై 29(జనం సాక్షి) :** భూమి విషయంలో నేను ఎవ్వరిని బెదిరించలేదని యాచారం సిఐ శంకర్ కుమార్ తెలిపారు. సోమవారం యాచారం పోలీస్ స్టేషన్లో ఇబ్రహీంపట్నం ఎసిపి కే వి పి రాజు సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ నాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన అవేధన వ్యక్తంచేశారు. మండల వరిధిలోని నల్లవెల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 257 లో 12 ఎకరాల అరుగుంటలు, 768 సర్వేనంబర్ లో 13 ఎకరాల 10 గుంటలు, 736 లో 2 ఎకరాల 12 గుంటలు, 738 లో 4 ఎకరాల 6 గుంటలు, 1769 సర్వేనంబర్లో 4 ఎకరాల భూమి ఉంది. ఈభూమిని మాల్ గ్రామ పంచాయతీ కిషన్ పల్లి గ్రామానికి చెందిన మారయ్యకు 18 ఎకరాల 22 గుంటలు, పాల మల్లయ్యకు 17 ఎకరాల 12 గుంటల భూమి ఉంది ఈభూమి విషయంలో అప్పటి పెద్దమనుషుల సమక్షంలో 1999లో యంఒయు ప్రకారం ఒప్పందం కుదుర్చుకున్నారు. తాతల కాలంనుండి అ భూములను సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. 2015 నుండి పాల మల్లయ్య వారసులు ఈ భూమిపై మాకు హక్కులున్నాయని పలుమార్లు ఈ భూమిపైకి వెళ్ళారని అన్నారు. అనేక మార్లు అక్రమంగా ఈ భూమిలోకి చొర బడ్డారని తెలిపారు. పాల మల్లయ్య వారసులపై యాచారం పోలీస్ట్ స్టేషన్లో ఐదు కెసులు నమోదయ్యాయని అన్నారు. ఒఎస్ విభజన కొసం ఒక



సివిల్ కేసు ఉందని అన్నారు ఎఫ్ ఐ ఆర్ నంబర్ 1358/2015 ప్రతివాదులు దాఖలు చేసిన పిటిషన్ పై ఎల్బీనగర్ సివిల్ జడ్జివద్ద జిల్లా కోర్టులో పేండింగ్లో ఉందని అన్నారు. ఫిర్యాదు ధారులు ఇచ్చిన ఫిర్యాదు, చుట్టు పక్కల ఉన్న వారితో సంప్రదించామని అన్నారు. పదే పదే ఈ భూమి విషయంలో నన్ను పాల మల్లయ్య వారసులు ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన పోలీసులపై సైతం వారు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. కోర్టు ఆర్డర్ ప్రకారంమి భూములు మీరు స్వాధినం చేసుకోవాలని, మికు రక్షణగా ఉంటామని చెప్పిన వినకుండా మాపై తప్పుడు అరోపణలు చేశారని అన్నారు. ఈ కేసు విషయంలో పై అధికారుల సూచనలు సలహాల మేరకు నడుచుకుంటామని అన్నారు. రెవెన్యూ అధికారులు పోర్టు కూడ తెప్పించుకుంటామని అన్నారు. దాని ప్రకారం నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# రెవిన్యూ చట్టాల గురించి కేటీఆర్‌కు ఏమి తెలువది

- ధరణి 2020 ఆక్ట్ పెద్ద మోసం
- ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్ బ్యూరో, జులై 29 (జనం సాక్షి) :** రెవెన్యూ చట్టాల గురించి కేటీఆర్ కు ఏమితెలువ దని ధరణి 2020 ఆక్ట్ పెద్ద మోసం అని సోమవారం రోజు ప్రెస్ భవన్ లో విలేఖర్ల సమావేశంలో ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. వారు సందర్భంగా మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడంలో ఏదో కుట్ర ఉందని కేటీఆర్ అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని, ఉంటే అతను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్న అని తెలిపారు. కేటీఆర్ కామెంట్స్ కు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘాటుగా జవాబు చెప్పారు. నేను ఏమీ అనదల్చుకోలేదని అదే విధంగా ధరణి స్థానంలో ఏది వచ్చినా అది భూమేతే అవుతుందని కామెంట్ చేసినారు. ఇవి కేటీఆర్ అర్థరహితమైన మాటలు అని కేటీఆర్ కు అసలు రెవిన్యూ చట్టాలపై ఏ మాత్రమైనా అవగాహన లేదన్నారు. పాత రెవిన్యూ చట్టాల ద్వారా పరిస్కరించబడనటువంటి భూ సమస్యలను పరిష్కరించడానికి ఆర్ఓఆర్ 1971 ఆక్ట్ ను , అప్పటి ప్రభుత్వం తీసుక రావడం జరిగింది. ఆర్ఓఆర్ 1971ను అమలు చేయడానికి దానికి రూల్స్ ను 1989 లో తయారు చేయడం జరిగింది. 1989 నుండి సింపుల్ సేల్ డీడ్ అనగా సాద బైనామలను క్రమబద్ధీకరణ చేసే ప్రాసెస్ మొదలయిందని ఇట్టి ప్రక్రియ ద్వారా అప్పటి వరకు కబ్జాదారులు గా ఉన్న కొనుగోలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు, రైతు పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగిందని దాదాపుగా భూ సమస్యలు అన్ని పరిస్కరించబడినా యన్నారు. 2004 సంవత్సరములో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత, అపరిస్కరించబడనటువంటి సదా బైనామలను క్రమబద్ధీకరణ కొరకు మళ్ళీ ఒక అవకాశము ఇచ్చినారు. దాదాపుగా ఎంఆర్ఓ నుండి ఆర్డీఓ , ఆర్డీఓ నుండి జాయింట్ కలెక్టర్, అప్పీల్ అండ్ రివిజన్ ద్వారా 99 పర్సంట్ భూ సమస్యలు పరిష్కరించ బడినాయని ఇటువంటి తరుణంలో ఆర్ ఓ ఆర్ 2020 ఆక్ట్ ద్వారా పాత ఆర్ ఓ ఆర్ 1971 చట్టాన్ని రద్దు చేసి కొత్త ఆర్ఓఆర్ 2020 ద్వారా 22 లక్షల ఎకరాల భూమిని సమస్యాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వం మార్చడం జరిగిందన్నారు. కొత్తగా సృష్టించబడిన భూసమస్యలను పరిష్కరించే అధికారం ఎంఆర్ఓ, ఆర్డీఓ , జాయింట్ కలెక్టర్ చేతుల నుండి జిల్లా కలెక్టర్ పరిధిలోకి మార్చి సమస్యను ఇంకా జటిలంగా కేసీఆర్ ప్రభుత్వం మార్చిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మారితేనే ధరణి 2020 ఆక్ట్ మారే అవకాశం ఉన్నదని గతం లోనే చెప్పినం అని అదే విధంగా ఇప్పటి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అదే మార్గంలో ప్రయనం చేస్తూ ధరణి సమస్యలను ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు అదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా పాత ఆర్ఓఆర్ 2020 ఆక్ట్‌ను సవరించి కొత్త చట్టాన్ని రూపొంది ంచే ప్రక్రియలో ధరణి కమిటీ అడుగులు వేస్తున్నదని ఈ ప్రక్రియను తప్పు బట్టే విధంగా కేటీఆర్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బోయిన్ పలి చంద్రయ్య, చిగిరి శ్రీధర్, రామ్మూర్తి, రవీందర్ యాదవ్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు తర్వాత సీఎంతో...
# మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం

ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్



**భువనగిరి ప్రతినిధి, జూలై 29 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి పంద్రాగస్టు తర్వాత సమావేశం కానున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కు నగేష్ తెలిపారు. మాజీల మనోగతాలు రాష్ట్ర స్థితిగతులపై వివిధ అంశాలపై సమాలోచనలకు అవకాశం ఉంటుందని నేర్పిస్తుంది. శాసనసభలో సీఎం చాంబర్లో మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల తరఫున కలిసిన నగేష్ సందర్భంగా ముఖ్యమంత్రి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ తర్వాత ఒకసారి అంతా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి మాట్లాడటానికి సమయం ఇచ్చారని ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు రాజేశం గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ గౌడ్, సంజీవ రావు, శ్రీధర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి కృషి : సబితా ఇంద్రారెడ్డి

**కందుకూరు, జులై 29 :** దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ సోమవారం ఆమెను కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితులకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ, 10లక్షలను ఆర్థిక సాయం చేసినట్లు వివరించారు.



## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు
- కేసునమోదు చేసుకొని దర్యాప్తు
- పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్

తాండూరు జులై 29(జనంసాక్షి)ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన పట్టణంలో సోమ వారం చోటుచేసుకుంది. పట్టణ సిఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.తాండూరు పట్టణంలోని గాంధీ నగర్‌కి చెందిన మహమ్మద్ ఖైసర్(17) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఈనెల 16న ఇంటి నుంచి వెళ్లిన ఖైసర్ అదృశ్య మైయ్యాడు. తల్లిదండ్రులు షాజహాన్, తండ్రి మౌలానా తెలిసిన వారి వద్ద, బందువుల వద్ద విచారించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ తెలిపారు.

## విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధిగా డాక్టర్ రావినూతల శశిధర్



**ఎల్ బి నగర్ జులై 29(జనం సాక్షి) :** అల్ ఇండియా విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధిగా డాక్టర్ రావినూతల శశిధర్‌ను నియామకం చేసి నట్లు అల్ ఇండియా విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్ ప్రకటించి నట్లు శశిధర్ పేర్కొన్నారు.అంచలఅంచలు గా ఎదుగుతూ ఈ స్థాయికి వచ్చామని నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్ప గించినందుకు పెద్దల అందరికీ జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.. మా ప్రధాన లక్ష్యం హిదువులను చేతన్య పరచడం హిందూ రాజ్యస్థాపన కోసం నిరంతరం పోరాటం చేయడం ఆ దిశగా కార్యక్రమాలు ఉంటాయని డాక్టర్ శశిదర్ అన్నారు.



## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**మల్కాజిగిరి,జూలై 29 (జనంసాక్షి)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలోని మూడు గుళ్ళు దేవాలయంలో బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాలతో సత్కరిస్తే తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, జిఎన్వి సతీష్ కుమార్, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కావలి ఈశ్వర్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆలూరి శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్ బాట బలరాం





- ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,

సింగరేణి సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం సంస్థ భవిష్యత్తు కు ఒక ప్రగతిశీల బాటగా మారుతున్నారు. చిన్నతనం నుంచి కష్టం, నష్టం ను చవి చూసిన, జీవితం ను దగ్గరగా చూసిన అనుభవం ఉన్న బలరాం లాంటి అధికారిని సింగరేణి సీఎండీ గా నియమించడం ద్వారా సంస్థ ఫ్యూచర్ ను, నల్ల నేల అభివృద్ధి, కార్మికుల సంక్షేమం ను మరింత బ్రైట్ గా ముందుకు తీసుకెళ్లే అవకాశం ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులు కల్పించినట్లు అయ్యింది అంటే అతిషయోక్తి కాదు.ముఖ్యంగా దాదాపు పది ఏండ్లుగా వివిధ సమస్యలతో సతమతం అవుతూ పెండింగ్ లో ఉన్న అన్ని అనుమతులను సీఎండీ బలరాం తీసుకుని రాగలిగారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క స్వయంగా సీఎండీ బలరాం ఇతర ముఖ్య అధికారులు వెంట రాగా నైని బొగ్గు బ్లాక్ కోసం ఒడిశా సీఎం ను కలువడం, గని ప్రాంతానికి వెళ్లి అక్కడి అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలువడం జరిగింది. మూడు నెలల్లో నైని నుంచి ఇదే ఆర్థిక సంవత్సరం నుంచి ఉత్పత్తి రవాణా ను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీని వల్ల సింగరేణి కి ఆర్థికంగా మంచి ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నది. కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణి కి రావాలి. సింగరేణి లో కొన్ని గనుల జీవిత కాలం ముగిసింది. మూత స్టేజీలో లో ఉన్నాయి. ఈ నేపథ్యం లో ఇంకా బొగ్గు నిక్షేపాలు మిగిలి ఉన్న గనుల జీవిత కాలం పెంపుకు గట్టి ప్లాన్ లను రూపొందించారు.



**- మంచి డైరెక్టర్ల జట్టుతో!**

సీఎండీ బలరాం నేతృత్వం లో సింగరేణి కి ప్రస్తుతం డైరెక్టర్ లుగా ఉన్న డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్,పర్సనల్ గా ఉన్న ఎన్ వి కే. శ్రీనివాస్, డైరెక్టర్ ఈ అండ్ ఎం గా ఉన్న సత్యనారాణరావ్, తదితరులు, జీఎం ల టీం, సింగరేణి విస్తరణ కు కృషి చేస్తున్నారు.నిజానికి తెలంగాణాలో సింగరేణి ప్రా స్పెక్టింగ్ విభాగం ( బోరింగ్ డిపార్ట్మెంట్ )నిరంతరం చేసిన సర్వే, బోర్లు వేసి మరీ కనుగొన్న బొగ్గు నిక్షేపాలు 10 వేల మిలయన్ టన్నులు ఉంటాయి. ఈ ప్రాపర్టీ అంతా తెలంగాణాదే,ఱుు- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా!

ప్రస్తుత సీఎండీ బలరాం లక్ష్యం ఈ ప్రాంతం అభివృద్ధి, సంక్షేమం మాత్రమే! నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, అది పర్మనెంట్ ఉద్యోగం అయినా, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ అయినా మనవాళ్లే ఉండాలి!సంస్థ విస్తరణ జరుగాలి. అనుబంధ పరిశ్రమలు రావాలి, అనేది ఆయన లక్ష్యం గా పేర్కొంటారు ఆయన! సింగరేణి లో తాజా గా కాంట్రాక్టు కార్మికులకు 30 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించడానికి నిర్ణయించడం, పలు చోట్ల ఈఎస్ఐ సౌకర్యం కోసం ఏర్పాట్లు చేయడం, ప్రతి బుధవారం, శుక్రవారం వారంలో రెండు రోజులు తన కార్యాలయంలో అర్జీ దారులను కలువడం, గని ప్రమాదం మృతుల కుటుంబాలను కలిసి స్వయంగా కలువడం, ఓదార్చడం, సహాయం కు హామీలు ఇవ్వడం, ఆసుపత్రులకు వెళ్లి గాయపడిన వారిని కలువడం, దాదాపు ప్రతి రోజు 18 గంటలు పని చేయడం, గతానికి చాలా భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి. కంపెనీకి సరి అయిన సీఎండీ ని చాలా కాలానికి నియమించారు అని పేర్కొనవచ్చు!

**ఆయన ఒక హర్ఫన్ మౌలా!**

ప్రతి సబ్జెక్టులో సీఎండీ బలరాంకు ప్రవేశం ఉంది. ఒక రకంగా ఆయనను 'హర్ఫన్ 'మౌలాగా పిలువవచ్చు! టాలెంటెడ్, హ్యూమన్, అడ్మినిస్ట్రేటర్,జెంటిల్ మాన్, స్టైలిష్, ఇంటలిజెంట్, డౌన్ టూ ఎర్త్, ఓవర్ ఆల్ రియల్ మాన్ అఫ్ ది, ట్రీ మాన్, ట్రూ మాన్ మిస్టర్ బలరాం అనవచ్చు! ఇక్కడ పొగడ్తలు కాదు! నాకు తెలిసి సీఎండీ బలరాం కు పొగడ్తలు ఇష్టం ఉండదు. శాలువాలు కప్పించుకోవడం లాంటి వాటిమి చాలా దూరం ఉంటారు. ఏదో మొహమాటానికి కొందరి ని హానర్ చేయాలని అడపా, దడపా ఇచ్చే గౌరవం ను స్వీకరిస్తారు, అది కనిపిస్తుంది.చెదరని చిరు దరహాసం బలరాం కు ఎస్సెట్ లాంటిది. బలరాం పుట్టిన రోజు సోమవారం,యావత్ సింగరేణి అంతా ఆయనకు అభినందనల వర్షం!సంస్థ పది కాలాల పాటు బతకడానికి కృషి చేస్తున్న సీఎండీ బలరాం కు పుట్టిన రోజు శుభాకాంక్షలు మరియు ఆల్ ది బెస్ట్!

# పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

- జిల్లా ఆసుపత్రి కార్మికుల నిరవధిక సమ్మె
- ఏఐటీయుసి పోరాటాల ఫలితమే పెరిగిన హాస్పిటల్ కార్మికుల వేతనాలు
- జీవో నం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలి
- హాస్పిటల్‌లో నిలిచిపోయిన పారిశుధ్య పనులు
- సమ్మెకు మద్దత్తు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29 (జనం సాక్షి) :** పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు.

భువనగిరిలోని జిల్లా కేంద్ర హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ పేషెంట్ కేర్ కార్మికులకు సమ్మె చేపట్టారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతం వెంటనే ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని మరియు పెండింగ్ లో ఉన్న 3నెలల వేతనం చెల్లించాలని శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగింది. సమ్మెకు సిపిఐ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని కానీ భువనగిరి జిల్లా ఆసుపత్రి లో మాత్రం అమలు కావడం లేదని ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి ప్రయోజనం లేనందున కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేటి నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారని హాస్పిటల్ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని అయన తెలిపారు.

**ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా పెరిగిన వేతనాలు, సమ్మె విరమించిన కార్మికులు.**

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. ఈ రోజు జిల్లా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యం లో అనేక ఆందోళనలు చేసి నేటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా హాస్పిటల్ ఏవో మసూద్, టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రతినిధి శ్రీనివాస్ మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కార్మికులతో కలిసి చర్చలు జరిపారు ఈ చర్చలలో కార్మికుల వేతనాలు 10,500కు పెంచుతామని, 3నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇస్తామని, అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సక్రమంగా చెల్లిస్తామని, 3 షిఫ్ట్ ల విధానాన్ని అమలు చేస్తామని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీన చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండి పోరాడుతుందని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేసే వరకు భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామని ఇమ్రాన్ తెలిపారు.

ఈ రోజు జరిగిన సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మి, గుండు వాణి, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, సులోచన, నరసింహ, సోమనరసయ్య, కృష్ణ, సుగుణ, కృష్ణవేణి, లావణ్య, లలిత, భారతమ్మ, హేమలత, మహేందర్, స్వప్న, బాలరాజ్, నాగరాణి, లలిత, కిరణ్, విజయలక్ష్మి, రేణుక, శేఖర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- కార్పోరేటర్‌తో కలిసి సీసీ కెమెరాల ప్రారంభించిన ఏసీపీ పల్లె కాశిరెడ్డి



**ఎల్బీనగర్ జూలై 29 (జనం సాక్షి) :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని వనస్థలిపురం ఏసిపి పల్లె కాశిరెడ్డి అన్నారు.హయత్ నగర్ డివిజన్లోని సుబ్రహ్మణ్య నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశీ రెడ్డి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు లో కాలనీ వాసులకి సహాయం చేసినా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి కి వారు అభినందనలు తెలిపారు. అదేవిధంగా నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి, దొంగత నాలను, ప్రమాదాలను, వాస్తవ పరిస్థితులను, నూతన టెక్నాలజీ విధానం ద్వారా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయనిఅన్నారు.. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజలందరూ అనుక్షణం నిఘా నీడలో భద్రంగా ఉంటారని కావున ప్రతి ఒక్కరూ కాలనీ ఆవరణలోనే కాకుండా, ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతగా ఇంటి పరిసరాలు లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు..కార్పొరేటర్ జీవఆన్ రెడ్డి మాట్లాడుతూ మహిళల, ప్రజల రక్షణకు దొంగతనాలు అరికట్టడానికి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ఉపయోగపడుతున్నాయని, వ్యక్తుల కదలికలను పరిశీలించడానికి ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో దోహదపడుతున్నాయని తెలిపారు . ఒక్కో సీ.సీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానం, సీసీ కెమెరాలు నిరంతరం నిఘాలో ఉండి 100 మంది సిబ్బంది చేసే పని ఒక్క సీసీ కెమెరా చేయగలుగు తుందని వారు పేరుకొన్నారు.కాలనీ సంక్షేమ సంగం సభ్యులు హయత్నగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 30 జూలై 2024

## వికలాంగులకు రేపు రాయితీ బస్‌పాస్ క్యాంప్



**ఖమ్మం (జనంసాక్షి) :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వికలాంగులకు 50శాతం రాయితీతో ప్రత్యేక బస్సు పాస్ క్యాంపును బుధవారం ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ బస్సు పాస్ పొందేందుకు వికలాంగులు సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు, ఒక ఫోటో పాటు 50ఒక ఫోటోతో పాటు 50 రూపాయలను చెల్లించాలని తెలిపారు. రూరల్ మండల కేంద్రంలోని జలగంనగర్‌లో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందని వివరించారు. మండల పరిధిలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారీగా పట్టుబడ్డ నల్లబెల్లం

### 4500 కిలోల నల్లబెల్లం, 250 కేజీల పటిక పట్టివేత



**ఉప్పునుంతల (జనంసాక్షి) :**ప్రభుత్వ ఆదేశాలతో ఎక్సైజ్‌శాఖ నాటుసారాను ఆగస్టు 31 నాటికి నిర్మూలించాలనే లక్ష్యంతో మండల పరిధిలోని దేవదారికుంటలో సోమవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. సారా తయారీని ప్రోత్సహించి లబ్ధిపొందాలని, పల్లెలకు నాటుసారా తయారీకి వినియోగించే నల్ల బెల్లం సరఫరాచేసే ఇద్దరూ వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు.

హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తులు చాలా కాలంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి, అచ్చంపేట ప్రాంతాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పట్టికను పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తూ ఉన్నారు. మహబూబ్ నగర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు పక్కాగా అందుకున్న సమాచారం మేరకు సోమవారం ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారు కుంట దగ్గర రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా అందులో ఉన్న 150 బ్యాగుల బెల్లం, ఒక బ్యాగులో 30 కేజీలు మొత్తం 4500 కేజీల బెల్లాన్ని, 250 కేజీల పట్టికను, 5లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. ఇట్టి బెల్లాన్ని సరఫరా చేస్తున్న అచ్చంపేట మున్సిపాలిటీ కి చెందిన ఏం.సతీష్‌ను, అచ్చంపేట మండలం లోని లింగోటము తండా కు చెందిన కాట్రవత్ ప్రేమ్ చందును అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకున్న ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు వాహనం, బెల్లం, అలం విలువ రూ. 15 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లాన్ని పట్టుకున్న ఎన్ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సీఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శారద, ఎస్సై సృజన్ రావు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి అభినందించారు.

# ప్రాణమూ పోదు రోగమూ తగ్గదు



- ఎవరెస్టు పరిశ్రమ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి
- దుర్వాసనతో చేలల్లో పనిచేయలేని దుస్థితి
- మంజీరా నదిలోకే రసాయన విషతుల్యాలు..?
- చర్మ వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ స్థానికులు
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు..
- స్పందించని యాజమాన్యం

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం 65వ జాతీయ రహదారి ఆరూర్ శివారులో గల ఎవరెస్ట్ ఆర్గానిక్స్ పరిశ్రమ వెదజల్లే కాలుష్యానికి స్థానికులు బలైపోతున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు ప్రజారోగ్యంతో ఆడుకుంటున్నాయి. పట్టించుకోవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. పరిశ్రమలలో నుంచి వదులుతున్న రసాయన వ్యర్థాలతో ప్రాణం పోదు. రోగమూ తగ్గదని స్థానికులు విసిగివేసారిపోతున్నారు.

సంగారెడ్డి ప్రతినిధి, జూలై 28 (జనంసాక్షి)

పరిశ్రమ కాలుష్యానికి రైతుల పొలాల్లో ఉన్న బోర్లలో నీరు కలుషితమైనట్లు రైతులు చెబుతున్నారు. పరిశ్రమ పరిసర ప్రాంతాలు అయినా పెద్ద గోపులారం, కోనాపూర్ గ్రామాలలో ఈ పరిశ్రమ వదులుతున్న కలుషిత నీటి వల్ల గతంలో పశువులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. పరిశ్రమ ద్వారా వచ్చే వాసనతో కూడిన పొలిషన్ వల్ల పొలాలలో పనిచేసే కూలీలతోపాటు హైవే రోడ్డుపై ప్రయాణించే ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ప్రయాణికులు చెబుతున్నారు. అలాగే కాలుష్యానికి చర్మవ్యాధి, ఊపిరితిత్తులు, కిడ్నీలు, చూపు, పిల్లల ఎదుగుదల, మానసిక సమస్యలకు గురౌతున్నామన్నారు. పరిశ్రమ కలుషిత గ్రామంలో గతంలో నీటి పరీక్ష నిర్వహిస్తే కాలుష్యం ఉన్నట్లు నిర్ధారణ అయిందని దీనంతటికి కారణం ఎవరెస్ట్ కర్మాగారమని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

**నమూనాలు సేకరణకే పరిమితం**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని అరూర్ శివారులోగల ఎవరెస్టు ఆర్గానిక్స్ పరిశ్రమ నుంచి వదులుతున్న వ్యర్థ జలాలను కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు నమూనాలు సేకరణతోనే సరిపెడుతున్నారు. 2019-సెప్టెంబర్ 19 న కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అప్పటి ఏఈ స్వప్న ఎవరెస్టు ఆర్గానిక్స్ పరిశ్రమ వెనకాల పెద్ద గోకులారం శివారులోని వ్యవసాయ భూములలో నిల్వ ఉన్న కాలుష్య జలాలను పరీక్షల నిమిత్తం శాంపుల్ ను తీసుకెళ్లారు. శాంపుల్ తీసుకెళ్లి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఏలాంటి చర్యలు తీసుకోలేదని, తిరిగి ఈనెల 25న ఓ వార్తాపత్రికలో కథనం రావడంతో తిరిగి పిసిబి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రావణ్ పరిశ్రమను సందర్శించి శాంపిల్స్ సేకరించినట్లు కోనాపూర్, పెద్ద గోపులారం గ్రామాల ప్రజలు చెబుతున్నారు. పరిశ్రమపై మీడియాలో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే పిసిబి అధికారులు స్పందిస్తారు తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.





**కాలుష్య జలాలతో మంజీర విషతుల్యం**

ఎవరెస్టు పరిశ్రమ వదులుతున్న వ్యర్థ రసాయనాలు సదాశివపేట మండలంలోని గంగకత్వ నుంచి మంజీర నందిలో కలిసి విషతుల్యంగా మారుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. పరిశ్రమ రసాయనాలతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని ఆరోపించారు. కాలుష్యం కారణంగా చుట్టు పక్కల గ్రామాల్లో అంగవైకల్యంతో బిడ్డలు జన్మిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



**రోగాల బారిన పడుతున్నాం : కన్నా సాయి, కోనాపూర్**

ఎవరెస్ట్ కాలుష్యంతో రోగాల బారిన పడుతున్నాం. ఈ పరిశ్రమల కారణంగా గాలితో పాటు నీరు పాడవుతోంది. నిరంతరం ఈ గాలి పీల్చడంతో ఏదో ఒక రోగం వచ్చి ఆస్పత్రి పాలవుతున్నాం. పరిశ్రమ కాలుష్యాన్ని నివారించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించు కోడంలేదు. ఎవరెస్ట్ పరిశ్రమ కాలుష్యం నుంచి సంబంధిత అధికారులు గ్రామాన్ని రక్షించాలి.



**నియంత్రణ చర్యలు తీసుకోవాలి : నర్సింలు, పెద్ద గోపులారం**

పరిశ్రమలు స్వీయ నియంత్రణ పాటించినప్పుడే కాలుష్య నియంత్రణ సాధ్యపడుతుంది. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నాయి. ఇది పర్యావరణకు ఇబ్బంది కలిగిస్తుంది. పిసిబి అధికారులు పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలను పరీక్షలకు తీసుకెళ్తున్నారు కానీ సమస్యను పరిష్కరించడం లేదు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుల్వకుర్తి (జనంసాక్షి) :** కల్వకుర్తి మండలం జిల్లెల్లలో చిక్కొండ చిన్న అంజయ్య అకస్మాత్తుగా మరణించాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మృతుని కుటుంబాన్ని సోమవారం పరామర్శించి మృతుని భార్య మల్లమ్మకు రూ.3000, అదేవిధంగా డొక్కు చంద్రయ్య అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. వారి కుమార్తె రేణుక కు 3000 రూపాయలు మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్ 25 కేజీ ల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిక్కొండ అంజనేయులు, ఆంజనేయులు, ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, గుమ్మ కొండా విష్ణు,కొప్పు శివ, బంగారయ్య, ఎముక ఈధమయ్య, ఎముక యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## షహేరా, సీరాజ్‌లను బలిగొన్న ట్రక్కు

**జహీరాబాద్ - బీదర్ రోడ్డు పై ఇద్దరు దుర్మరణం**

**న్యాల్‌కల్, 29 జులై (జనంసాక్షి) :** ట్రక్కు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తతో ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డ సంఘటన సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ - బీదర్ రోడ్డు, న్యాల్ కల్ మండలంలోని హుస్సేళ్ళి గ్రామ శివారులో సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. హైదరాబాద్ నుండి బీదర్ కి వెళ్తున్న కారును బీదర్ నుండి జహీరాబాద్ కి వెళ్తున్న ట్రక్కు బలంగా.. "డి" కొట్టడంతో కారు నుజ్జు నుజ్జై పల్టీలు కొట్టింది. దీంతో ఇద్దరు సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరొక్కరి పరిస్థితి విషమంగా మారింది. స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బీదర్ కు చెందిన షహెరా బేగం (45), వాహన చోదకుడు సిరాజుద్దీన్ (36), ఆయన్ (30)లు ముగ్గురు కలిసి ఈ నెల 29, సోమవారం హైదరాబాద్ నుండి జహీరాబాద్ మీదుగా బీదర్ కు వెళుతుండగా.. న్యాల్ కల్, మండలం, హుస్సేళ్లి గ్రామ శివారులో రాత్రి 2.45 గంటలకు బీదర్ నుండి జహీరాబాద్ వైపు వెళ్తున్న ట్రక్కు (టీజీ 08 – 3198).. కారు (కే ఏ 37 ఎం 5096)ను బలంగా ఢీ కొనడంతో కారులో ఉన్న షహేరా బేగం (45), వాహన చోదకుడు సిరాజుద్దీన్ (36)లు మృతి చెందారు. మరో వ్యక్తి ఆయాన్ (30)కు తీవ్ర గాయాల అవడంతో 108 వాహనంలో బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేవరాలను కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. అతివేగంగా, అజాగ్రత్తగా ట్రక్కు నడిపి ఇద్దరి ప్రాణాలకు కారణమైన వాహన చోదకుడు నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాము నాయుడు పోలీసులు తెలిపారు.





## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్య యాదవ్,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు ఇద్దరికీ సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అన్నారు.దామరిగిద్ద మండలం కందేన్ పల్లి కి చెందిన కిష్టమ్మ.కు 13 వేలు, దన్వాడ కు చెందిన మనెమ్మ కు 17వెలు మంజూరు అయ్యాయి. ఆచెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సి ఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు సహకరించిన కేంద్ర మం త్రి జి.కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంజమ్మ,సతీష్ గౌడ్ ,భీనప్ప,లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలి

**విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**



**సంగారెడ్డి, జులై 29, (జనంసాక్షి) :** విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని విద్యా పరి రక్షణ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం విద్యా పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు సంగారెడ్డి ఐబీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథి టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై. అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యా రంగానికి 20% నిధులు కేటాయించాలనికోరారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, సోమశేఖర్, పి. భాస్కర్, ఉపాధ్యాయ ప్రజా సంఘాల నాయకులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, అశోక్ కుమార్, జగన్నాథం, సాయిలు చారీ, సిద్దేశ్వర్, నర్సింలు, నాగేశ్వర్ సాయిలు, సురేష్, సందీప్, మోహినోద్దీన్, శ్రీధర్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఆరేట్ల రాధ, వీరమని రాములు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కల్వకుర్తి (జనంసాక్షి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు 2500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 150 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి 1600 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈనెల 19వ తేదీన ప్రారంభం అయ్యి 11 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన ఈ ఉచిత కంటి శిబిరంలో దాదాపు 2500 మందికి పైగా పరీక్షలు నిర్వహించామని అన్నారు. దాదాపు 165 మంది కంటి శుక్లాల పేషెంట్లకు ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో 150 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామని తెలిపారు.మిగతా 15 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్ కి గైర్హాజరయ్యారని దాదాపు 1600 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని విరిలో 260 మందిని శంకర నేత్రాలయ చెన్నై బేస్ హాస్పిటల్ కి ప్రిఫర్ చేశామని తెలిపారు. నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు కూడా ఇంకా పెద్ద ఎత్తున కొనసాగుతాయని తెలియజేశారు. ఈసందర్భంగా సర్జరీల అనంతరం పేషెంట్లు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవను ఎప్పటికీ గుర్తించుకుంటామని నియోజకవర్గ పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉంటూ ఇంత మంది వృద్దులకు వికలాంగులకు కూడా విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, రమేష్ నాయక్, కొండల్, యూసఫ్, కొండల్ రెడ్డి, హుస్సేన్, శేఖర్, శ్రీపతి, లాలు, శ్రీను, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్, మల్లేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.






## మంజీరా తీరాన ప్రమాదకర గుంతల పూడ్చివేత

- మంత్రి ఇలాకాలో పొంచున్న ప్రమాదం కథనానికి స్పందన



**న్యాల్‌కల్, 29 జులై (జనంసాక్షి) :** 'జనంసాక్షి'లో ఈ నెల 22న (సోమవారం) ప్రచురితమైన మంత్రి ఇలాకాలో పొంచున్న ప్రమాదం కథనానికి జిల్లా ఆర్అండ్‌బి అధికారులు స్పందించారు. కథనం ప్రచురించిన రోజే సంగారెడ్డి జిల్లా ఆర్అండ్‌బి ఈఈ రాంబాబు అధికారుల బృందంతో కలిసి ప్రమాదకర మారిన మంజీరా నది సమీపంలోని రోడ్డును పరిశీలించారు. తక్షణమే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చారు. అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డు, మంజీరా నది వంతెన అటు, ఇటు ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత స్థానిక అధికారులు, కాంట్రాక్టర్లు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మరమ్మత్తులు చేపట్టిన చోట ప్రమాదకర సూచికలను ఏర్పాటు చేశారు. త్వరలోనే నిపుణులతో కూడిన బృందంతో మంజీరా నది తీరాన ఏర్పడ్డ ప్రమాదకర వంతెన, తరచుగా రోడ్డు చిత్రం కావడం పట్ల మట్టి నమూనాలు సేకరించిన అనంతరం పటిష్టమైన రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్ట నున్నట్లు ఆర్అండ్‌బి ఈఈ 'జనంసాక్షి'కి తెలిపారు. అధికారులు స్పందించి వెను వెంటనే ప్రమాదకర గుంతలను మరమ్మత్తులు చేపట్టడం పట్ల ప్రయాణికులు, వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేశారు.





## పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై ఎస్.ఎమ్.నవిద్**

**కృష్ణ, జులై 29 (జనంసాక్షి) :** కర్ణాటక రాష్ట్రంలోని నారాయణపూర్ డ్యాం నుండి నీటి ప్రవాహం వస్తున్నందున కృష్ణ మండలం చుట్టూ ఉన్న కృష్ణ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. సోమవారం ఉదయం కృష్ణ నది పరివాహక ప్రాంతాలైన వాసు నగర్, తంగేడి, కృష్ణ బ్రిడ్జి, దత్తాత్రేయ టెంపుల్, మురహరిదొడ్డి, ముడుమాల్, మొదలగు ప్రాంతాలను మక్తల్ సిఐ చంద్రశేఖర్, కృష్ణ ఎస్సై ఎండి నవీద్ పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. నారాయణపూర్ డ్యాం నుండి ఎక్కువ మొత్తంలో నేటి ప్రవాహం వస్తున్నందున పరిహార ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం నారాయణపూర్ డ్యాం నుండి నీటి ప్రవాహం భారీగా వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఎవరు వెళ్లరాదని, చేపల వేటకు వెళ్లరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, కృష్ణా నది దగ్గరకు మేకలను, పశువులను మేతకు తీసుకువెళ్లరాదని చెప్పారు. పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి వెళ్లరాదని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ధ్యేయం

**ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** మహిళల రక్షణే షీ టీమ్స్ ధ్యేయం ఉంటుందని, ఆకతాయిల వేధింపులు ఎదుర్కొంటున్నట్లయితే పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒకప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు గురైనా, ఉద్యోగ మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫోటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,అవ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మించండి

**మద్దతు తెలిపిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి**



**సంగారెడ్డి, జులై 29 (జనంసాక్షి) :** సంగారెడ్డి పట్టణంలోని 33 వార్డు, రాజీవ్ గృహకల్ప కాలని లో అండర్ గ్రౌండ్, డ్రైనెజి లికేజి గత కొన్ని నెలలుగా డ్రైనెజి నీళ్లు రోడ్డు మీద పారుతూ రోడ్డు మొత్తం మురుగు కుంటగా మారిందని కాలోనివాసులు ఆవేదన వ్యక్తం చేసారు. రోడ్డు మీద నిలిచినా మురుగు నీటి వల్ల స్థానిక కాలనిలో రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పాటు మురుగు నీటి దుర్వాసన వస్తుందని అసహనం వ్యక్తం చేశారు. ఈగలు, దోమలు పెరిగి మలేరియా, డేంగి లాంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు అందోళన వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. వారికీ చేదోడువాదోడుగా, అండగా 'ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి' అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర, వారి కార్యకర్తల బృందం నిలబడి, స్థానికుల డిమాండ్ కు మద్దతూ తెలిపారు. వెంటనే జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, రాజీవ్ గృహకల్ప కాలని లో వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనెజి తో పాటు సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో 'ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి' సహ కార్యదర్శి శ్రీకాంత్, స్థానిక కాలని వాసులు, అంజి , జనార్దన్, రాజు బాయి, నిర్మల,భవని, స్వప్న, లత, తహేరా, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.




# అమ్మనాన్న ఆఖరి మజిలి

క్లుప్తంగా ఉన్న ఆ ఉత్తరం చదివిన సీతారామయ్య, వైదేహీల ఆశ్చర్యానికి అంతేలేకుండా పోయింది. అయోమయంగా ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. ఆరు అంకెల జీతంలో ఉన్న కొడుకూ అయిదంకెల జీతంలో ఉన్న కోడలూ ఉద్యోగాలకు రిజైన్ చేసి ఇండియాకి తిరిగి వచ్చేయడమేమిటీ..? ఇక్కడ... ఈ హైదరాబాద్‌లో అంత జీతం ఎక్కడుందీ? ఎవరిస్తారూ? అయినా చుట్టపుచూపుగా ఇండియాకి రావడమేగానీ, తాము అమెరికాలో శాశ్వతంగా స్థిరపడిపోతామని ప్రదీప్ కచ్చితంగా తన నిర్ణయాన్ని ఏనాడో చెప్పేశాడుగా! మరి ఈ ఉత్తరం ఏమిటీ? వాడు పనిచేసేచోట ఏమన్నా గొడవలు జరిగాయా? భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలు వచ్చాయా? సందేహాల సునామీలో ఉక్కిరిబిక్కిరైపోతున్నారా వృద్ధ దంపతులు.

“ఏమిటండీ ఇది?” భర్తని అడిగింది వైదేహి.

“ఉత్తరం” సింపుల్‌గా అన్నాడు సీతారామయ్య. భర్త జవాబుతో తెల్లబోయిన వైదేహి మొహంచూసి చిన్నగా నవ్వి “నాకొకటి తెలిస్తేగా నీకు చెప్పడానికి” అన్నాడు.

ఉత్తరం వచ్చినప్పటి నుంచి అన్య మనస్కంగానే గడిపారా ఇద్దరు. సాయంకాలం వాలుకుర్చీలో నడుంవాల్చి అదే ఆలోచనల్లో ఉన్న సీతారామయ్యకి చటుక్కున సందేహం కలిగింది. ఒకవేళ ప్రదీప్ తానిచ్చినదాన్ని చూశాడా? దానిని ఎప్పుడు చూడాలో తాను స్పష్టంగా చెప్పాడుగా? ఒకవేళ చూసినా, వీడు ఇండియాకి తిరిగి వచ్చేయడానికీ దానికీ ఏమన్నా సంబంధం ఉందా? ఎటూ తేల్చుకోలేకపోతున్నాడాయన. దానిని ప్రదీప్‌కి అందజేసిన రోజు జ్ఞాపకం వచ్చిందాయనకు. ఆరోజు...

రెండేళ్ళక్రితం తల్లిదండ్రులను చూడటానికి కాలిఫోర్నియా నుండి భార్యా పిల్లలతో వచ్చాడు ప్రదీప్. నెలరోజులు సరదాగా గడిచిపోయాయి. మరుసటిరోజే తిరుగుప్రయాణం. వైదేహి కోడలినీ పిల్లలనూ తీసుకుని తెలిసినవారింటికి వెళ్ళింది. ఇంట్లో తండ్రీకొడుకులు మాత్రమే ఉన్నారు.

“బాబూ... దీపూ!” గదిలో బ్యాగ్ సర్దుకుంటున్న ప్రదీప్ తలెత్తిచూశాడు. ఎదురుగా తండ్రి.

“ఏమిటి నాన్నగారూ” అన్నాడు ప్రదీప్.

తన చేతిలోని ఒక ప్యాకెట్ కొడుకుకి అందిస్తూ “ఇది నీ దగ్గర భద్రంగా ఉంచు” అన్నాడు సీతారామయ్య.

“ఏమిటిది?” ఆశ్చర్యంగా అడిగాడు ప్రదీప్.

“అది ఇప్పుడు చెప్పను. దీన్ని నేనూ మీ అమ్మా మరణించిన తర్వాతే తెరిచి చూడాలి. మరణించిన వెంటనే చూడాలని రూలేం లేదు. ‘మేము లేము’ అని తెలిసిన తర్వాత మాత్రమే ఎప్పుడన్నా చూడాలని అనిపిస్తే చూడు. అప్పటివరకూ దీన్ని ఓపెన్ చేయకు” అన్నాడు సీతారామయ్య. కొడుకు మరోమాట మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా గదిలోనుండి ఇవతలకి వచ్చేశాడు.

కొడుకు ‘ఆ ప్యాకెట్‌నుగాని తెరిచి చూశాడా?’ అన్న సందేహమే ఇప్పుడు సీతారామయ్యకి వచ్చింది. ఆయనకి వచ్చిన సందేహం యధార్థమే... జరిగింది అదే.

ప్రదీప్‌ని గత కొద్దికాలంనుండి ఏదో తెలియని అసంతృప్తి వెంటాడుతోంది. స్వంత ఇల్లు, కారు, బ్యాంక్ బ్యాలన్స్... జీవితంలో కోరుకున్నవి అన్నీ సాధించినా, వాటి తాలూకు ఆనందం మనసుని తాకడంలేదు. ఇవేవీకావు, ఇంకా... ఇంకా... ఏదో కావాలని ఆరాటం... ఏమిటది? ఏసీ గదిలో భార్యాపిల్లలు ఒళ్ళెరగకుండా నిద్రపోతున్నా, తనకిమాత్రం కంటిమీద కునుకురాక నిద్రలేమితో బాధపడేవాడు. దాని ప్రభావం ఉద్యోగంమీద పడుతోంది. అసలు తన అసంతృప్తికి కారణం ఏమిటో తెలిస్తే కదా, పరిష్కారం గురించి ఆలోచించడానికి.

చిన్నప్పటినుండి ప్రదీప్ చదువులో ఫస్ట్. ఇంటర్‌లో ర్యాంక్ వచ్చాక తనకిష్టమైన కంప్యూటర్ ఇంజినీరింగ్ చేయాలని ఎంతో ఉబలాటపడ్డాడు. స్కూల్ టీచరైన తండ్రి తనకంత శక్తిలేదంటే అతి కష్టంమీద ఒప్పించి, తరతరాలనుండి వస్తున్న ఇంటిని తనఖా పెట్టించి ఇంజినీరింగ్ కోర్సులో చేరాడు. అన్ని సరదాలు చంపుకుని పుస్తకాలకే అంకితమైపోయాడు. ఇంజినీరింగ్‌లో కూడా ర్యాంక్ రావడం... అతడి మరో చిరకాలవాంఛ- అమెరికాలో ఉద్యోగం... అన్నీ చకచకా జరిగిపోయాయి.

తనఖా పెట్టించిన ఇంటిని విడిపించి, తన చదువుకోసం చేసిన అప్పులన్నీ తీర్చాడు. అంచెలంచెలుగా ఎదిగి మంచి పొజిషన్‌లోకి వచ్చాడు. ఆరంకెల జీతాన్ని తొలిసారిగా అందుకున్నప్పుడు ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించినంత ఫీలింగ్... తనని ప్రాణాధికంగా ప్రేమించే భార్య మంజుల... ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు- రమ్య, సిద్ధార్థ... భార్యాభర్తలిద్దరి ఆర్జన... ‘జీవితంలో అనుకున్నవన్నీ సాధించాను. నాకింక లోటేమీలేదు’ అని భావించిన ప్రదీప్‌లో అసంతృప్తి అదృశ్యరూపంలో వెన్నాడటం మొదలయింది...

ఆరోజు... ఇండియా నుండి వచ్చిన ఇరవైరెండు నెలల తరవాత... అర్ధరాత్రి పన్నెండయ్యింది.

ఎప్పటిలాగానే నిద్రపట్టక బెడ్‌రూంలో పచార్లు చేస్తున్నాడు. భార్యాపిల్లలు ప్రశాంతంగా నిద్ర పోతున్నారు. బెడ్‌రూం నుండి రీడింగ్‌రూమ్‌లోకి వచ్చాడు. కాసేపు ఏదైనా మంచి సంగీతం విని రిలాక్సవుదామని క్యాసెట్ కోసం షెల్ఫ్ దగ్గరికి వచ్చాడు. ఎదురుగా ఇండియా నుండి తీసుకువచ్చిన గజల్ శ్రీనివాస్ పాటల క్యాసెట్ కన్పించింది. ఆ క్యాసెట్ తీస్తుండగా, షెల్ఫ్‌లో కన్పించింది తండ్రిచ్చిన ప్యాకెట్.

ఇండియా నుండి వచ్చిన తరవాత ఒకటి రెండుసార్లు ‘ఆ ప్యాకెట్ ఓపెన్‌చేసి చూద్దామా?’ అని అనిపించింది. కానీ తండ్రిమీద గౌరవంతో ఆ పని చేయలేక షెల్ఫ్‌లో అలా పడేశాడు. ఇప్పుడు తిరిగి కనబడేసరికి మళ్ళీ కుతూహలం మొదలయింది. ప్యాకెట్ చేతిలోకి తీసుకున్నాడు. ‘ఒక్కసారి తీసిచూస్తే’ అన్పించింది. కానీ తండ్రి చెప్పిన మాటలు జ్ఞాపకం రావడంతో ‘భావ్యం కాదు’ అనుకుని తిరిగి షెల్ఫ్‌లో పెట్టేయబోయి ఆగాడు. ‘తప్పేంటీ? ఎప్పటికైనా చూడమనేగా తండ్రి తనకిచ్చింది. చెప్పినదానికన్నా కొద్దిగా ముందు చూస్తున్నాడు... అంతేగా’ మనసుకి సంజాయిషీ ఇచ్చుకోవడానికి ప్రయత్నించాడు. క్షణాలు భారంగా గడుస్తున్నాయి. చివరికి అతనిలోని కుతూహలమే జయించింది. ‘నాన్నగారూ! మీ మాటను ఉల్లంఘిస్తున్నందుకు క్షమించండి’ అని మనసులోనే అనుకుని సీల్ చేసిన ఆ ప్యాకెట్‌ని ఓపెన్ చేశాడు. ‘తండ్రి అంతగా చెప్పాడంటే అందులో ఏదో విశేషమే ఉంటుంది’ అనుకుని ఆశపడ్డ ప్రదీప్‌కి తీవ్ర ఆశాభంగమే ఎదురైంది. ప్యాకెట్‌లో రెండు సీడీలూ ఒక లెటరూ ఉన్నాయి. అంతే... నిర్లిప్తత ఆవరించిన ప్రదీప్ అన్యమనస్కంగానే ఉత్తరం అందుకుని చదవసాగాడు.




“బాబూ, దీపూ! మీ అందరికీ మా ఇద్దరి ఆశీస్సులు. ఈ ఉత్తరం నువ్వు చదివే సమయానికి నేనూ అమ్మా ఈ లోకంలో ఉండమని మాకు తెలుసు. మృత్యువు తాను వచ్చేముందు ఎటువంటి హెచ్చరికలూ చేయకుండా సడెన్‌గా వచ్చేయవచ్చు. మా మరణవార్త తెలిసిన తరవాత నువ్వెంత ఆఘమేఘాల మీద పరిగెత్తుకు రావాలనుకున్నా, ఆఫీసులో సెలవు దొరికి, ఫ్లైట్‌లో సీటు దొరికి ఇక్కడికి వచ్చేసరికి మా చితాభస్మమే తప్ప, మా భౌతికకాయాలను ఆఖరిసారిగా చూసే అవకాశం కూడా నీకు లేకపోవచ్చు. మరణించేముందు ప్రతీ తల్లికీ తండ్రికీ తమ సంతానానికి ఏదో చెప్పాలని తాపత్రయం... ఉబలాటం. దానికి మేం కూడా అతీతులేంకాదు. కానీ ఆ అవకాశం మాకులేదు. ఎలా..? ఒకసారి టీవీలో ‘మాయాబజార్’ సినిమా చూస్తున్నా. ఎప్పుడో యాభై ఏళ్ళనాటి సినిమా. అందులో నటించిన యస్వీఆర్, యన్టీఆర్, సావిత్రి, రేలంగి... వీళ్ళల్లో ఎవ్వరూ ఈనాడు లేరు. అయినా వారి నటనాకౌశలాన్ని ఈనాడు మనం చూడగలుగుతున్నాం. ఆనాటి ఘంటసాల గానం ఈనాటికీ మన గుండెలోతులను స్పృశిస్తోంది. దీన్ని గురించే ఆలోచిస్తుంటే హఠాత్తుగా ఒక ఆలోచన స్ఫురించింది. మనం మరణించాక మన పిల్లలు మనల్ని చూడాలనుకుంటే ఫొటోలే ఆధారం. లేదా వాళ్ళ పెళ్ళి వీడియో చూస్తున్నప్పుడు వాళ్ళ పిల్లలకు ‘అదిగోరా మీ తాతయ్య... అదిగో మీ నాన్నమ్మ...’ అని చూపిస్తారు. అంతేగా! కానీ మా కంఠస్వరాలు వినలేరు కదా! ఎప్పుడో ఏళ్ళనాటి సినిమా ఇప్పుడు కూడా చూడగలుగుతున్నప్పుడు, వాళ్ళ మాటలూ పాటలూ వినగలుగుతున్నప్పుడు, మరణించిన తల్లిదండ్రుల మాటలు మాత్రం ఎందుకు వినలేం?

నా సమస్యకి పరిష్కారం లభించింది. దాని ఫలితమే ఈ సీడీలు. మేము లేకపోయినా మా రూపం, మా మాట నీముందుంటుంది. అమ్మానాన్నలను చూడాలని ఉందా? మరి ఆలస్యం దేనికీ? సీడీలు చూడూ...

ఇట్లు
నీ నాన్న”

విపరీతమైన సంభ్రమాశ్చర్యాలకు లోనైన ప్రదీప్ ఉత్తరాన్ని మడిచి, ‘అమ్మ’ అని లేబుల్ అంటించిన సీడీ తీసి, డి.వి.డి.ప్లేయర్‌లో పెట్టి స్విచ్ ఆన్ చేశాడు.

తలలో పూలు, నుదుట రూపాయి కాసంత బొట్టు, పట్టుచీర, చేతులనిండా గాజులు... మూర్తీభవించిన ముత్తైదువ రూపంలో చిరునవ్వు వెన్నెలలు కురిపిస్తూ అమ్మ...

‘బాబూ, దీపూ... మీ నాన్నగారు- అబ్బాయితో ఏమన్నా మాట్లాడు’ అన్నారు. ‘ఏం మాట్లాడనురా కన్నా? దీపూకి నా మాటకంటే పాటే ఇష్టం. నా పాటే వినిపిస్తాను’ అన్నాను. ‘మరి నా పాట వింటావా?’ వైదేహి అడుగుతోంది ప్రదీప్‌ని.

అవును... అమ్మ అద్భుతంగా పాడుతుంది. సంగీతంలో డిప్లొమా చేసింది. రేడియో ఆర్టిస్ట్ కూడానూ. తను అమ్మ దగ్గరేగా సంగీతం నేర్చుకుంది? అమ్మంత గొప్పగా కాకపోయినా, తనుకూడా బాగానే పాడగలడు. స్కూలు, కాలేజీ, యూనివర్శిటీ... పాటల పోటీలలో ఎప్పుడూ ప్రథమస్థానం తనదే. దానికి కారణం అమ్మపెట్టిన సంగీత భిక్ష. ఇప్పుడీ యాంత్రిక జీవితంలో పడిన తరవాత తనకి సా...పా...సా వచ్చునన్న సంగతే మర్చిపోయాడు. ఆలోచనలనుండి తేరుకుని స్క్రీన్ వంక చూశాడు.

పూజా మందిరంలో దేవుని ముందు కూర్చుని వైదేహి ‘ఎందరో మహానుభావులు’ కీర్తన ఆలపిస్తోంది. తరవాత ‘నగుమోము కనలేని’ కీర్తన... అలా వరసగా త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు,

రేపటి సంచికలో

## 26.6 కోట్ల నిధులతో హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ ఆధునికీ కరణ పనులు




**శేరిలింగంపల్లి, జులై 29 (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం భారత రైల్వే వ్యవస్థను ఆధునికరిస్తుందని, ప్రజల సంక్షేమ, సౌకర్యార్థం ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా మరిన్ని హంగులను అద్దుకోవడానికై భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం అద్భుతమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే జెడ్ఆర్‌యుసిసి మెంబర్ డి. కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధి ఆఫీస్ పెట్ రైల్వే స్టేషన్ ఆవరణలో 26.6 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం కాశీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా స్టేషన్లలోని రైల్వే స్టేషన్ మాస్టర్లతో స్టేషన్ల లో నెలకొన్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే 26.6 కోట్ల రూపాయల వ్యయంతో హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్లో వసతులను సరికొత్త హంగులతో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచేలా ఆధునిక మౌలిక సౌకర్యాలతోకూడిన హంగులతో స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు కాశీనాథ్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు, సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు..

## నాలుగు నెలలుగా జీతాలు లేక అవస్థలుపడుతున్నాం

### జీతాల కోసం బిక్షాటన చేస్తున్న గ్రామ పంచాయతి సిబ్బంది



**ఇబ్రహీంపట్నం,జూలై 29(జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూన్నారు యాచారం మండలం గ్రామ పంచాయతీ సిబ్బంది.నాలుగు నెలల నుండి జీతాలు లేక అటు కుటుంబాన్ని పోషించలేక ఇటు విధులు నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి బిక్షాటన చేస్తున్నామని చెబుతున్నారు.గత నాలుగు నెలల నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి, గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న వారికి బకాయిలతో వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.

## లోక్ సభలో బిజెపి విప్‌గా చేవెళ్ల ఎం.పి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

**వర్షం వ్యక్తం చేసిన యు. రమేష్ కుమార్.**

తాండూరు జులై 29(జనంసాక్షి) :
చేవెళ్ల ఎం.పి. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి లోక్ సభలో అరుదైన గౌరవం దక్కింది. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి లోక్ సభ లో విప్ గా బాధ్యత నిర్వహించే అవకాశం వచ్చింది. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి లోక్ సభ స్పీకర్ కు పార్టీ తరుపున చీఫ్ విప్ మరియు విప్ లుగా నియమించిన వారి పేర్లను తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్ తెలంగాణ రాష్ట్రం నుండి లోక్ సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా అవకాశం రావడం హర్షణీయమని తెలిపారు.

### ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా

## కొరత రాకుండా చూడాలి

### జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



**మోమిన్ పేట జూలై 29 (జనం సాక్షి) :** ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు ఆయన సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఫెర్టిలైజర్స్ షాపులతోపాటు పలు షాపులను తనిఖీ చేశారు స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఫర్టిలైజర్ కొరత తలెత్తకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అలాగే రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి రైతుల సమీకరణ కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జరుగుతుందన్నారు. బ్యాంకులో రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చేయకుండా తరిగిన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారి గానీ సంబంధిత జిల్లా అధికారి గాని సమర్పించాలన్నారు అలాగే బ్యాంకర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా అందరికీ సహనంతో తగు సూచనలు సలహాలు ఇచ్చి సహకరించాలన్నారు. అలాగే బ్యాంకులో రుణము తీసుకొని మరణించిన రైతులకు కూడా రుణమాఫీ వర్తిస్తుందని దానికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు సంబంధిత పత్రాల ను సమర్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ పెంటయ్య ఫర్టిలైజర్ షాప్ యజమానులు అమ్రాది రాంరెడ్డి అంగేరి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు రైతు రుణమాఫీ రెండో విడత విడుదల

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డిప్రతినిధి, జులై 29(జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 12 గంటలకు గౌ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ ప్రాంగణం నుండి రెండో విడత రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని లంచానంగా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 12 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణ మాఫీ కార్యక్రమం జరుగుతు oదని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్య క్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముదిరాజ్ అభివృద్ధి సంక్షేమానికి అధిక నిధులు రాబడతా




- **రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సోసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్**
- **రాష్ట్ర ముదిరాజ్ ఐకృత సమావేశంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు నీలం మధు**

మొయినాబాద్ జూలై 29 (జనం సాక్షి) :
తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కులాల వారు ఐక్యమత్యంగా కలిసి అభివృద్ధి చేసుకుందామని ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సోసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్నగర్లోని పి.వి. కనెక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఐక్యత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సోసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వరముదిరాజ్తో పాటు మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్, మెదక్ కంటెస్టెడ్ ఎంపి నీలం మధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మొదటిసారిగా కులానికి సేవ చేసే భాగ్యం అందించారన్నారు. ఈ అదృష్టం తనకు వరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ చైర్మన్ పదవిని కుల. సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ముదిరాజ్ సభ్యులలో ఉన్న కుటుంబ సభ్యులందరు తమ పిల్లలను ఉన్నత చదువుల వరకు తీసుకు వెళ్లడం లేదని ఇందుకు వెనుకబడిపోతున్నామన్నారు. ఏదిఏమైనా తల్లిదండ్రు లు ఎంత కష్టం చదివించాలని పిల్లలను ఉన్నత స్థాయికి ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లుగా చేసినప్పుడే ముదిరాజ్ జాతిలో గౌరవాన్ని నింపుకోగలుగుతామన్నారు. ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున నిధులు రాబట్టడానికి చైర్మన్ గా కృషి చేస్తానని పేర్కొన్నారు. అదే విధంగా ముదిరాజ్ సంఘానికి నార్సింగి ప్రాంతంలో ఐదు ఏకరాలు అప్పట్లో ప్రభుత్వం ద్వారా ఐదు ఏకరాలు ఇవ్వడం జరిగిందని ఆ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు త్వరలో కృషి చేస్తామన్నారు. అందరం ఐక్యమత్యంగా కలిసి అభివృద్ధి చేసుకుందామ న్నారు. 60 ఏళ్ల నుంచి జరగని ముదిరాజ్ సంఘాల అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేవలం వాడుకుందని ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో మెదక్, మహబూబ్నగర్ జిల్లాల్లో అత్మతధికంగా ముదిరాజ్ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ముదిరాజ్ కోఆపరేటివ్ సోసైటీకి 50 కోట్ల నిధులు ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. కానీ అవి సరిపోవదని కనీసం వెయ్యి కోట్లు కేటాయిం చాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేష్ ముదిరాజ్, వైద్య నిపుణులు డాక్టర్ ప్రతిభ లక్ష్మి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ముదిరాజ్, షాద్నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అందెబాబాయ్య, జిల్లా అధ్యక్షులు గుడాల మల్లేష్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ నారాయణపురం మహేందర ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల ముదిరాజ్, మత్స్య సహకార సంఘం జిల్లా నాయకులు మంచిరేవుల శ్రీరాములు, గరుగు రా జు, మహేందర ముదిరాజ్, సుల్తాన్పల్లి సిద్ధేశ్వర్, మెరుగు సురేష్, బాలాజీ టెంపుల్ రాంచందర్, రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా నేడు పవర్ సెక్టర్‌లో ఇబ్బందులు

**పవర్ సెక్టర్లో ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**

**పవర్ సెక్టార్ పై శాసనసభలో ప్రస్తావించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**నల్గొండ బ్యూరో, జూలై 29, (జనంసాక్షి) :**
గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా బాధ్యతాయుతంగా తీసుకున్న నిర్ణయాల వల్ల నేడు పవర్ సెక్టర్ ఇబ్బందులు ఎదుర్కొంటుందని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రస్తావించారు.టిఆర్ఎస్ నాయకులు పదేపదే చెబుతున్నారు,రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, కానీ అసలు ఉచిత కరెంటు కాన్సెప్ట్ వైయస్సార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అప్పట్లోనే రైతుల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. తెలంగాణ ఏర్పడినాటికి 2900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు చేసి పెట్టారని తెలిపారు.నాటి యుపిఏ ప్రభుత్వం పున ర్విభజన చట్టంలో ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగొద్దని చర్యలు తీసుకోవడం వల్ల1800 మెగావట్ల కరెంటు అదనంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిందని చెప్పారు.శాసనసభలో ప్రతిపక్ష నేత ఉంటే బాగుండేది. మేము చెప్పే విషయాలు విని ఏమైనా సూచనలు ఇస్తే బాగుండేదని, కానీ ఆయన సభకి రాడని ఉన్నారు.మీ స్థాయి ఏంటో 10 సంవత్సరాలల్లో తెలిసిపోయిందని, కనీసం మంత్రులు ఎమ్మెల్యేల మాటలు కూడా అధికారులు వినలేని పరిస్థితి అన్నారు.అప్పుల పాలైన విద్యుత్ సంస్థను గాడిలో పెట్టడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.
ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వం చేసే వాటికి సహకరించి సూచనలు ఇవ్వండి,కానీ సభలో,బయట ముఖ్యమంత్రి పైన ప్రభుత్వం పైన విమర్శలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఇది మంచి సాంప్రదాయ పద్ధతి కాదన్నార

**యాదాద్రి పవర్ ప్లాంట్..**
ప్రపంచంలో ఎక్కడైనా థర్మల్ పవర్ స్టేషన్ కోల్ మైన్స్ పక్కన పెడతారని, నల్గొండ జిల్లా దామరచర్ల వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టాలన్న నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదన్నారు.25 వేల కోట్ల ప్రాజెక్ట్ అంచన అనుకుంటే 36 వేల కోట్లకు పెరిగిందన్నారు. బీహెచ్ఈఎల్ కు 20 వేల కోట్ల వరకు నామినేషన్ ప్రతిపదికన ఇచ్చారని చెప్పారు.మిగతా పనులన్నీ కాంట్రాక్టర్లకు టెండర్ సిస్టం ఫాలో కాకుండా ఇష్ట రీతిన ఇచ్చారని విమర్శించారు.ఎన్టిపిసి ఉత్పత్తి చేసి 2400 మెగా వట్ల కరెంటు ఇస్తామన్న,అది తీసుకోకుండా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకున్నారన్నారు.కొన్ని వేల కోట్ల ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు చేయడం బాధాకరం.10 ఏండ్ల కాలంలో వ్యవస్థలను చిన్నభిన్నం చేశారు. ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లతోని కాళ్లు మొక్కించుకున్న చరిత్ర కెసిఆర్ దని దుయ్య బట్టారు.వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు అధికారంలోకి ఎలా రావాలి అధికారం ఎలా నిలబెట్టుకోవాలనే తప్ప ప్రజలకు మంచి చేయాలని కాదని చెప్పారు.

**పదేళ్ల కాలంలో విద్యుత్తు లైన్ల షిఫ్టింగ్ జరగలేదు..**
ఇప్పటివరకు అడిషనల్ ట్రాన్స్ఫార్మర్స్ అందించలేకపోయారని,రైతులకు సక్రమంగా విద్యుత్తు సరఫరా చేయలేదని తెలిపారు.నాణ్యమైన కరెంటు భద్రత తో కూడిన కరెంటు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామన్నారు.మా సోదరుడు వెంకట్ రెడ్డి సబ్స్టేషన్ సందర్శించిన తర్వాత వారు చెప్పేది అబద్ధమని తేలిందని చెప్పారు. చత్తీస్గడ్ లో వెయ్యి మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసుకున్నారు. అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత చత్తీస్గడ్ ప్రభుత్వం తో బాధ్యతాయుతంగా ప్రవర్తించినట్లయితే నష్టం రాకపోయేదని పేర్కొన్నారు. సరిగ్గా డీల్ చేయకపోవడం వల్ల చత్తీస్గడ్ విద్యుత్ కొనుగోలు విషయంలో నష్టం వాటిల్లిందని చెప్పారు.వారి బాధ్యత రాహిత్యం వల్ల పవర్ సెక్టార్ అప్పులపాలయ్యింది.
మేము చేసే మంచి పనులకు సహకరించవని ప్రతిపక్ష పార్టీను కోరుతున్నాం. ముఖ్యమంత్రి కమిషన్ ఏర్పాటు చేశారు,కాబట్టి ఎవరైతే అవినీతికి పాల్పడి దోషగా తేలుతారో చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం మని చెప్పారు.కరెంటు విషయంలో రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం కట్టుబడి ఉందని, రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తాం.గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నాంమన్నారు. పవర్ సెక్టారులో నూతన టెక్నాలజీ ని ప్రవేశపెట్టి రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తామని శాసనసభలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,పై విషయాలను ప్రస్తావించారు.



# బాధితుల సమస్యలకు సత్వర పరిష్కారం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై 29 (జనంసాక్షి):**
వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్పష్టం చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా భాదితులు ఆయనను స్వయంగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు ముగ్గురు వ్యక్తులు తమ భూమిని వేరే వ్యక్తులు ఆక్రమించారని తమకు న్యాయం చేయాలని కోరగా .ఒక మహిళ తన భర్త త్రాగి వచ్చి ఇంట్లో అందరిపై దాడి చేస్తున్నాడని పోలీసు స్టేషన్లో కేసు పెట్టినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. మరొకరు ఎక్కువ మొత్తంలో బంగారాన్ని తక్కువ రేటుకి ఇస్తానని మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకుని నకిలీ బంగారం ఇచ్చి చీటింగ్ చేసాడని ఫిర్యాదు చేశారు.ఈ ఐదుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి వారికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి

- **కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను**
- **సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై 29 (జనంసాక్షి)**
సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహన దారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తె.బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని చెప్పారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,టూటౌన్ సీఐ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లాలో 82593 రైతు కుటుంబాలకు**

# రుణమాఫీ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో రెండు విడతలు కలిపి 82593 రైతు కుటుంబా లకు రైతు రుణమాఫీ నిధులు మంజూర య్యాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతగా లక్ష రూపాయల లోపు 56217 మంది రైతు కుటుంబాలకు 282.78 కోట్ల రూపాయలు మంజూరు కాగా, సెకండ్ ఫేసులో లక్ష రూపాయల నుండి లక్షన్నర వరకు రుణం తీసుకున్న 26376 మంది రైతు కుటుంబాలకు రూ. 250 కోట్లు నేడు రైతులకు వారి ఖాతాలో జమ కానున్నాయని తెలిపారు.రెండు దఫాలుగా జిల్లాలో రైతులకు రుణమాఫీ కింద 532.78 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు.రెండో విడత రుణమాఫీ పథకం అమలు కార్యక్రమం నేటి ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సమావేశం మందిరంలో జరుగుతుందని తెలిపారు.రైతులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

# శ్రీశైలం ప్రాజెక్టు కు భారీ వరద ఉధృతి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**నల్లగొండ బ్యూరో,జూలై 29,(జనంసాక్షి)**
శ్రీశైలం ప్రాజెక్టుకు పై నుండి వరద ఉధృతి కొనసాగుతుండడం, రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువలో ఉన్న దృష్ట్యా శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిచి నీటిని దిగువకు వదులుతున్నందున జిల్లాలోని కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారుల సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యం 215.8070 టిఎంసీలకు గాను,సోమవారం ఉదయం 10 గంటలకు 177.1490 టీఎంసీలకు చేరుకుందని,ఇదే సమాయనికి పైనుండి ప్రాజెక్టుకు4,37,680 క్యూసెక్కుల నీరు వస్తున్నదని,రిజర్వాయర్ 30 వ తేదీ ఎప్పుడైనా పూర్తిస్థాయి కి చేరుకుంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారమే శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు శ్రీశైలం ప్రాజక్ట్ రేడియేల్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు ఆయన తెలిపారు.అందువల్ల నల్గొండ జిల్లా లోని కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా నాగర్జున సాగర్ ప్రాజక్ట్ తిరుగు జలాలు నిలిచే ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,నది పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలతో పాటు,నది పరివాక ప్రాంత ప్రజలెవ్వరు ఈత కోసం, బట్టలు ఉతికేందుకు నదిలోకి వెళ్ళవద్దని, అలాగే మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోకి వెళ్ళకూడదని,పశువులను సైతం నదిలోకి తీసుకు వెళ్లడం,నది దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.నది పరివాహక ప్రాంత మండలాల, గ్రామాల అధికారులం దరూ ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను అప్రమత్తం చేయాలని ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని,ఈ విషయమై సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.



# విద్యాలయాల ఆకస్మికంగా తనిఖీ

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**రఘునాథపాలెం, జూలై 29(జనంసాక్షి):**
సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ రఘునాథపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాథపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటన దారుణం

**రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు ప్రస్తావన**



**ఖమ్మం జులై 29 (జనంసాక్షి):**
ఐఏఎస్ సాధించాలనే ఉన్నత లక్ష్యంతో ఢిల్లీలో కోచింగ్ తీసుకుంటున్న ముగ్గురు ఆశావహులు అకాల మృత్యువుకు లోను కావడం పట్ల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణలోని మంచిర్యాలకు చెందిన తాన్యా సోని, నవీన్ దల్విన్ (కేరళ),శ్రేయా యాదవ్ (ఉత్తర ప్రదేశ్) లు ఐఏఎస్ సాధించాలనే దృఢ సంకల్పంతో ఢిల్లీలో కోచింగ్ తీసుకుంటున్న సందర్భంలో జలసమాధి కావడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర విచారం వ్యక్తంచేశారు. రాజ్యసభలో సోమవారం రవిచంద్ర ప్రత్యేక ప్రస్తావన తెస్తూ పిల్లల ఉజ్వల భవిష్యత్తునకు వారి తల్లిదండ్రు లు ఐఏఎస్ కోచింగ్ కోసం ఢిల్లీకి పంపితే భారీ వాన వల్ల అపార్ట్ మెంట్ లోని బేస్ మెంటులో వరదల్లో చిక్కుకుని ముగ్గురు నిండూ ప్రాణాలు కోల్పడం పట్ల బీఆర్ఎస్ పక్షాన సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థులు,యువతకు ఉన్నత చదువులు అందుబాటులో ఉండాలనే సదా శయంతో తమ నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెద్ద సంఖ్యలో గురుకులాలు,33 జిల్లా లలో వైద్య, నర్సింగ్ కాలేజీలు నెలకొల్పారని, విదేశాలలో విద్యనభ్యసించే యువతకు20లక్షల రూపాయలు ఉచితంగా సాయ మందించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. తాన్యా తండ్రి విజయ్ కుమార్ సింగరేణి సంస్థలో మేనేజర్ గా పని చేస్తున్నారని, ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు తమ నాయకులు కేసీఆర్, కేటీఆర్ తదితర ప్రముఖులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారని, అండగా ఉంటామని హామీనిచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇటువంటి ప్రమాదాలు,తప్పిదాలు భవిష్యత్తులో చోటు చేసుకోవద్దని మనమందరం కోరు కుందామని, జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ వద్దిరాజు కోరారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో గడువు ముగిసిన షాపులకు టెండర్ల ఆహ్వానం



**కల్లూరు జూలై 29 (జనంసాక్షి):**
సత్తుపల్లి డిపో పరిధిలోని, సత్తుపల్లి, అశ్వరావుపేట, వి ఎం బంజర బస్టాండ్లలో ఖాళీగా ఉన్న షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బస్టాండులో ఎనిమిది షాపులు, అశ్వరావుపేట బస్ స్టాండ్ లో ఐదు షాపులు, వి ఎం బంజర బస్టాండ్ లో మూడు షాపులు కు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. వీటిలో కొన్ని మాన్యువల్ టెండర్లు, కొన్ని ఈ టెండర్లు, కొన్ని వేలంపాట టెండర్ లు ఉన్నట్లు ఆమె వివరించారు. టెండర్ల ప్రక్రియ జులై 23వ తేదీ నుంచి ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు.టెండర్లలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 7వ తేదీ వరకు టెండర్లలో పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు. టెండర్లకు ఆగస్టు 8వ తేదీ ఆఖరి తేదీగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. పూర్తి వివరాలకు సత్తుపల్లి డిపోలోని సూపరిండెంట్ ను నేరుగా సంప్రదించవచ్చునని లేదా 9347528329,6303561217 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు.

# టైగర్ దోమతో మహా డేంజర్..

## డెంగీ ముప్పు... చేయకండి ఈ తప్పు..!



**ఖమ్మం జులై 29 (జనంసాక్షి):**
చిన్న చిట్కాలతో టైగర్ దోమ పలాయనంఇళ్లు, పరిసరాల్లో జాగ్రత్తలు అవసరం.. డెంగీ, మలేరియా లాంటి ప్రాణాంతక రోగాలకు దోమలే ప్రధాన కారణం.పది మిల్లీలీటర్ల నీటిలో కూడా డెంగికి కారణమయ్యే టైగర్ దోమ పెరుగుతుందని ఎంటమాలజిస్టులు చెబుతున్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా డెంగీ కేసులు పెరుగుతున్నాయి. జ్వరంతో బాధపడే ప్రతి పదిమందిలో ఇద్దరు, ముగ్గురిలో డెంగీ లక్షణాలు కనిపిస్తున్నాయి. పగలు కుట్టే దోమలతోనే డెంగీ ఎక్కువగా సోకుతుంది. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా దోమలు పెరగకుండా నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.ఇళ్లలోని బాల్కనీ, కారిడార్‌లో కుండీల్లో మొక్కలు పెంచుతుంటారు. వీటి కింద ప్లేట్లు లాంటివి వాడుతుంటారు. మొక్కకు పోసే నీళ్లు ఎక్కువ అయితే జారి ఈ ప్లేట్‌లో నిల్వ ఉంటాయి. ఇళ్లలోని బాల్కనీ, కారిడార్‌లో కుండీల్లో మొక్కలు పెంచుతుంటారు. వీటి కింద ప్లేట్లు లాంటివి వాడుతుంటారు. మొక్కకు పోసే నీళ్లు ఎక్కువ అయితే జారి ఈ ప్లేట్‌లో నిల్వ ఉంటాయి. ఇవే డెంగీ దోమల ఆవాసానికి కీలకం. వారంలో ఒక రోజుపాటు ఈ కుండీల్లో నీళ్లు నిల్వ లేకుండా పూర్తిగా ఆరబెట్టాలి. దీంతో లార్వా దశలోనే ఇవి నశిస్తాయి.ఇళ్లలో పాత సామగ్రి ఉంటే ఒక చోట పెడుతుంటాం. ఇంట్లో చీకటిగా ఉండే ప్రాంతాలు, డోర్ కర్టెన్ల వెనుక శుభ్రం చేయక అలానే వదిలేస్తే...ఇక్కడే దోమలు తిష్ఠ వేస్తాయి. చీకటి ప్రాంతాల్లో..కర్టెన్లలో తరచూ శుభ్రం చేసి దోమల స్ప్రేయర్ చల్లాలి.బస్తీల్లో ఇంటి పక్క నుంచే మురుగు కాల్వలు పారుతుంటాయి. దీంతో వ్యర్థాలు పేరుకుపోతాయి. మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు వీటిని శుభ్రం చేయడం, లేదంటే వాటి చుట్టూ దోమల మందు పిచికారీ చేయించాలి.బస్తీలు, మురికివాడల్లో సంపులు తక్కువ. దీంతో రెండు రోజులకోసారి వచ్చే నీటిని పెద్దపెద్ద డ్రమ్ముల్లో నిల్వ చేస్తుంటారు. వీటికి మూతలు ఉండవు. డెంగీ దోమలు ఈ మంచినీటిలో పెరుగుతాయి. నీటి డ్రమ్ములు, బకెట్లపై మూతలు పెట్టాలి. వారానికి ఒకసారి వీటిని ఖాళీ చేసి ఎండబెట్టాలి.ఇంటి చుట్టూ తాగి పడేసిన బొండాలు, ఖాళీ టీ కప్పులు, శిథిలావస్థలో ఉన్న వాహనాలు లాంటివి లేకుండా చూసుకోవాలి.పగటి పూట దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలిరిప్లెయింట్‌లు వినియోగించాలి. చేతులు, కాళ్లకు దోమల నివారణ క్రీములు పూసుకోవాలి. ఇంట్లో ఉన్నాసరే...కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి.మలేరియా, చికెన్‌గన్యా లాంటి జ్వరాలు వ్యాప్తిని కలిగించే దోమలు రాత్రి పూట ఎక్కుగా కుడతాయి. దోమ తెరలువినియోగించాలి. మూడు రోజులు దాటినా జ్వరం తగ్గకపోవడం..ఒళ్లు నొప్పులు, నీరసం, కడుపులో నొప్పి, శరీరంపై రాషెస్, బీపీ తగ్గడం, రక్తస్రావం లాంటి లక్షణాలు ఉంటే డెంగీగా అనుమానించి వైద్యులను సంప్రదించాలి.

# ఆగస్టులో ధరల మోత

**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** ప్రతి నెలలాగే ఆగస్టు 1 నుంచి దేశవ్యాప్తంగా పలు నిబంధనల్లో మార్పులు ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నియమాల నుంచి గ్యాస్ సిలిండర్ ధరల వరకు ఆగస్టులో మీ ఖర్చులు ప్రభావితమవుతాయి. ప్రతి నెలలాగే ఆగస్టు 1 నుంచి దేశవ్యాప్తంగా పలు నిబంధనల్లో మార్పులు ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ నియమాల నుంచి గ్యాస్ సిలిండర్ ధరల వరకు ఆగస్టులో మీ ఖర్చులు ప్రభావితమవుతాయి. కాబట్టి అందుకు అనుగుణంగా మీ బడ్జెట్‌ని సర్దుబాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.






గ్యాస్ సిలిండర్ ధరలు ప్రతి నెల మొదటి తేదీన నిర్ణయిస్తారు. సిలిండర్ ధరలు ప్రతి ఒక్కరి ఖర్చులను ప్రభావితం చేస్తాయి. జులైలో కేంద్ర ప్రభుత్వం 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించింది. ఆగస్టులో గ్యాస్ సిలిండర్ ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఆగస్టు 1 నుంచి అనేక మార్పులను తీసుకువస్తోంది. ఇది నేరుగా బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లపై ప్రభావం చూపుతుంది. ఆగస్ట్ నుంచి పేటీఎం, క్రెడ్, మోబీక్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌ల ద్వారా చేసిన అన్ని లావాదేవిలపై ఒక శాతం రుసుము అదనంగా పడుతుంది.

రూ.3 వేలు దాటిన ఒక్కో లావాదేవికి ఈ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇంధనం విషయానికి వస్తే.. రూ.15 వేల కంటే తక్కువ లావాదేవీలకు ఎలాంటి అదనపు ఛార్జీలు పడవు. రూ.100 నుంచి రూ.1,300 వరకు బకాయి ఉన్న మొత్తాన్ని బట్టి లేట్ పేమెంట్ ఛార్జ్ ప్రక్రియ సవరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన టాటా నియో ఇన్ఫినిటీ, టాటా నియో ప్లస్ క్రెడిట్ కార్డ్‌లలో కూడా ఆగస్ట్ 1 నుంచి మార్పులను చేస్తోంది. టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులు టాటా న్యూ యూపీఐ ఐడీతో చేసిన యూపీఐ లావాదేవీలపై 1.5 శాతం న్యూ కాయిన్‌ను పొందుతారు.

గూగుల్ మ్యాప్స్: ఆగస్టు 1 నుంచి గూగుల్ మ్యాప్స్ నియమాల్లో మార్పులు జరగనున్నాయి. చాలా మందిని ఆకర్షించే ప్రయత్నంలో గూగుల్ మ్యాప్స్ దాని సేవల్లో70 శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. అదనంగా గూగుల్ మ్యాప్స్‌ను తన సేవలను డాలర్ కంటే భారతీయ రూపాయలలో వసూలు చేయనుంది. అయినప్పటికీ ఈ మార్పు సాధారణ వినియోగదారులపై ప్రభావం చూపదు.

బంగారం ధరలు: జులై నెల ప్రారంభంలో ఎంసీఎక్స్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 71 వేల 600 ఉండేది. ఇక నెల మధ్యలో ఇది రూ. 74,730 కి చేరింది. కేంద్ర బడ్జెట్ తరువాత బంగారం ధర రూ.7 వేలకుపైగా పతనం అయింది. అయితే వరుస పతనం తర్వాత బంగారం ధరలు ఆగస్టులో మళ్లీ ఎగబాకే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీనికి దేశీయ, అంతర్జాతీయ పరిణామాలు దోహదం చేస్తాయని అంటున్నారు.

ముఖ్యంగా మళ్లీ యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచే సంభావ్యత పెరిగిందని.. తద్వారా డాలర్, బాండ్ ఈల్డ్స్ డిమాండ్ తగ్గి.. ఇది బంగారం డిమాండ్ పెంచేందుకు కారణమవుతుందని అంటున్నారు కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా. తద్వారా మంచి డిమాండ్‌తో గోల్డ్ రేట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన సమీప భవిష్యత్తులో బంగారం ధరలు పెరిగేందుకే ఎక్కువ ఛాన్స్ ఉందని చెబుతున్నారు. యూఎస్ ఫెడ్ ప్రకటన ఇందులో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు.




## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూలై 29 (జనంసాక్షి) :** సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం మంచి లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు, తరువాత తీవ్ర ఒడుదొడుకులకు లోన య్యాయి. ఈ వారంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను ప్రకటించనుంది. అందుకే మదుపరులు ముందు జాగ్రత్త చర్యగా ఎఫ్ఎంసీజీ, ఐటీ షేర్ల నుంచి లాభాలు స్వీకరించారు. అందుకే ఎర్లీ ట్రేడింగ్‌లో భారీ లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. అయితే మీడియా, రియాలిటీ షేర్లు మాత్రం లాభపడ్డాయి. చివరకు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 23 పాయింట్లు లాభపడి 81,355 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 1.25 పాయింట్లు వృద్ధిచెంది 24,836 వద్ద ముగిసింది.

**లాభపడిన స్టాక్స్ :** ఎల్ అండ్ టీ, బజాజ్ ఫిన్‌సెర్వ్, ఎం అండ్ ఎం, ఆల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బీఐ, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్

**నష్టపోయిన షేర్స్ :** టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, కోటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్

## ఎస్‌యూవీల్లో రారాజు టీజర్ అదుర్స్



**న్యూఢిల్లీ, జూలై 29 (జనంసాక్షి) :** భారతదేశంలో ఎస్‌యూవీ సెగ్మెంట్‌ని మహీంద్రా థార్ 5-డోర్ వెర్షన్ షేక్ చేయబోతుంది. మహీంద్రా ఈ ఎస్‌యూవీకి అధికారికంగా థార్ రాక్స్ అని పేరు పెట్టింది. ప్రస్తుతం 4ఐ4 మరియు 4ఐ2 ఫార్మాట్లలో అందుబాటులో ఉన్న ప్రస్తుత 3-డోర్ థార్ కంటే థార్ రాక్స్ ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షిస్తుందని భావిస్తున్నారు. థార్ రాక్స్ నేరుగా ఫోర్స్ గూరా?తో పోటీ పడనుంది. భారతదేశం ఎదురుచూస్తున్న ఈ ఎస్‌యూవీని మహీంద్రా ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే భారీ హైప్‌లో ఉన్న ఈ కారుపై మరోసారి అంచనాలను పెంచే ఫీచర్లతో కంపెనీ విడుదల చేస్తోంది. మహీంద్రా థార్ రాక్స్ 3-డోర్ వెర్షన్‌తో పోలిస్తే మరింత ప్రీమియం డిజైన్ మరియు ఫీచర్లను కలిగి ఉందని ప్రస్తుతం విడుదలైన తాజా టీజర్‌లో స్పష్టం అవుతుంది. తాజాగా మహీంద్రా విడుదల చేసిన ఈ ఎస్‌యూవీ టీజర్ ఇంటర్‌నెట్‌ని షేక్ చేస్తుంది.

## 50 శాతం తక్కువ రేటుకే బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ప్లాన్

- హడలిపోతున్న వీఐ, ఎయిర్‌టెల్



**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** దేశంలోని టెలికాం రంగంలో దాదాపు 7 ఏళ్ల తర్వాత అంబానీని ఎదిరించే స్థాయికి ప్రభుత్వ యాజమాన్యంలోని బీఎస్ఎన్ఎల్ చేరుకుంటోంది. ఇప్పటి వరకు వ్యాపారంలోని ఇతర ఆటగాళ్లను తొక్కుకుంటూ జియో ముందుకు సాగినప్పటికీ ఇకపై ఆ ఆట అంత సులువైనది కాదని తేటతెల్లం అయ్యింది. ప్రస్తుతం అంబానీ తన కుమారుడు అనంత్ వివాహం కోసం ఏకంగా రూ.5 వేల కోట్లను వెచ్చించి దానిని తమ వద్ద వసూలు చేస్తున్నారని జియో యూజర్లు మండిపడుతున్నారు. జియో రేట్లు పెంచటం అదునుగా భావించిన వొడఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ వంటి కంపెనీలు కూడా సందట్లో సడేమియా అంటూ తమ టారిఫ్ రేట్లను దాదాపు 20-25 శాతం వరకు పెంచేశాయి. ఇది చాలా మంది వినియోగదారులను దేశంలో 4జీ టెక్నాలజీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ బీఎస్ఎన్ఎల్ వైపు నడిచేలా చేస్తోంది. టాటాల సాహకారంతో వేగంగా దీనికి అడుగులు పడటం ప్రజల్లో సేవలపై నమ్మకం సైతం పెరుగుతోంది. ఈ క్రమంలో వినియోగదారులందరూ బీఎస్ఎన్ఎల్‌తో ఇతర ఆపరేటర్ల రేట్లను పోల్చి చూస్తున్నారు. ఇతర ఆపరేటర్లు ఛార్జీల మోత మోగించటంతో తాము ఎంత నష్టపోతున్నామో ప్రజలు గమనించే పనిలో పడ్డారు.




### లిబియాలో వరదలకు కారణమైన అధికారులకు

## 27 ఏండ్ల జైలు శిక్ష



**న్యూఢిల్లీ, జూలై 29 (జనంసాక్షి) :** లిబియా వరదలకు కారణమైన 12 మంది అధికారులకు 27ఏళ్ల పాటు కోర్టు జైలుశిక్ష విధించింది. గత ఏడాది రెండు ఆనకట్టలు కూలిన ఘటనలో 12 మంది ప్రస్తుత, మాజీ అధికారులకు లిబియా కోర్టు ఆదివారం 27 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆనకట్ట తెగిపోవడం వల్ల నగరం మధ్యలో అనేక మీటర్ల ఎత్తులో నీటి గోడ ఏర్పడి వేలాది మంది మరణించారు. డెర్నా నగరం వెలుపల ఉన్న రెండు ఆనకట్టలు సెప్టెంబర్ 11న విరిగిపోవడంతో మునిగిపోయాయి. ఈ సమయంలో తూర్పు లిబియాలో భారీ వర్షం కురిసింది. నిర్మాణాలు కూలిపోవడంతో నగరంలో నాలుగింట ఒక వంతు నీట మునిగిందని, దీంతో మొత్తం ప్రాంతాలు ధ్వంసమై ప్రజలు సముద్రంలో కొట్టుకుపోయారని అధికారులు తెలిపారు.

**దోషులుగా తేలిన 12 మంది అధికారులు**

దేశంలోని టాప్ ప్రాసిక్యూటర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దుర్వినియోగం, నిర్లక్ష్యం,విపత్తుకు దారితీసిన తప్పిదాలకు సంబంధించి 12 మంది ప్రస్తుత,మాజీ అధికారులను ఆదివారం డెర్నా క్రిమినల్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. దేశంలోని ఆనకట్టల నిర్వహణకు బాధ్యత వహించే నిందితులకు తొమ్మిది నుండి 27 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించింది. ముగ్గురు నిందితులు అక్రమంగా సంపాదించిన సొమ్మును తిరిగి ఇవ్వాలని ఆదేశించామని, అయితే పూర్తి వివరాలను అందించలేదని ప్రకటన పేర్కొంది.

లిబియా న్యాయవ్యవస్థ ప్రకారం, ఆదివారం నిర్ణయాన్ని హైకోర్టులో అప్పీల్ చేయవచ్చు. చమురు సంపన్న ఉత్తర ఆఫ్రికా దేశం 2011 నుండి గందరగోళంలో ఉంది. నాటో-మద్దతుగల తిరుగుబాటు అంతర్యుద్ధంలో దీర్ఘకాల నియంత ముఅమ్మర్ గడ్డాఫీని తొలగించింది, తరువాత అతను హత్య చేయబడ్డాడు. గత దశాబ్దంలో చాలా వరకు, లిబియాను నడిపించే అధికారంపై ప్రత్యర్థి పరిపాలనలు పోటీ పడ్డాయి. ప్రతి ఒక్కరికి సాయుధ సమూహాలు, విదేశీ ప్రభుత్వాలు మద్దతు ఇస్తున్నాయి.

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తారా?

- ఇదేం చోద్యం జగన్...సిగ్గుసిగ్గు కాదా?
- ప్రజలను మోసం చేసే బదులు రాజీనామా చేయాలి
- గతంలో మీరు చేసిన పాపాలే ఇప్పుడు వెన్నాడుతున్నాయ్
- మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల



**అమరావతి, జూలై 29(జనంసాక్షి) :** ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని అనడం మీ అజ్ఞానానికి నిదర్శనం అంటూ షర్మిల విమర్శించారు. ఎన్నుకున్న ప్రజలను మోసం చేసే బదులు రాజీనామా చేయలన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. 'సిగ్గు సిగ్గు… జగన్! అసెంబ్లీకి రాకపోవడాన్ని మించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడదని ఎద్దేవా చేశారు. 'మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు జగన్. కానీ మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది' అని షర్మిల ఆక్షేపించారు. సోమవారం నాడు ట్విట్టర్(ఎక్స్ ) వేదికగా షర్మిల స్పందించారు.'జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా..? మీ మూర్ఖత్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడ బడుతున్నారు. సోషల్ మీడియాలో నన్ను కించపరిచేంత ద్వేషం మీకు ఉంది .. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా..? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా..? అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం! వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించా. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈ రోజు వైఎస్సార్‌కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు' అని షర్మిల ధ్వజమెత్తారు.'అసలు వైసీపీలో వైఎస్సార్ గారిని, విజయమ్మను అవమానించినవారే కదా పెద్ద వాళ్లు. ఇప్పుడు ఉన్నది కేవలం వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారు. కనుక వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే.. మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీరు మాట్లాడుతున్న పక్క రాష్ట్రం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నామన్నారు.

## నవచరిత్రను సృష్టించిన నికోలస్ మదురో



హ్యూగో చావెజ్ రాజకీయ వారసుడు, వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో 51 % ఓట్లతో వరుసగా మూడవసారి గెలుపొంది నవచరిత్రను సృష్టించడం హర్షణీయం. వెనిజులాలో గత 25 ఏళ్లుగా కొనసాగుతున్న సోషలిస్ట్ పాలనను ప్రజలు కొనసాగించాలి అని కోరుకోవడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఏది ఏమైననూ అమెరికా కుట్రాజకీయాలతో మిలాఖత్ కాబడి అనేక అడ్డంకులు సృష్టించిననూ ప్రజలు వాటన్నింటిని నిలువరించి మూడోసారి కూడా నికోలస్ మదురోని ఎన్నుకోవడం వెనిజులా రాజకీయాలలో చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించింది అని నిస్సందేహంగా చెప్పవచ్చు..



**- జె.జె.సి.పి. బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**

## న్యూయార్క్ పార్క్‌లో కాల్పులు..

- ఒకరు మృతి, పలువురికి గాయాలు



**న్యూయార్క్, జూలై 29 (జనంసాక్షి) :** అమెరికాలోని న్యూయార్క్‌లోని ఓ పార్కులో జరిగిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటన న్యూయార్క్‌లోని రోచెస్టర్ సిటీ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం 6.20 గంటల ప్రాంతంలో మాపుల్‌వుడ్ పార్క్‌లో కాల్పుల శబ్దాలు వినిపించాయని, అక్కడ పలువురు గాయపడ్డారని తమకు సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ కాల్పుల్లో 20 ఏళ్ల యువకుడు మృతి చెందగా, మరో ఆరుగురికి గాయాలయ్యాయి. కాల్పులకు గల కారణం ఇంకా తెలియరాలేదు. గాయపడిన ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడి కోసం గాలి స్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఐదుగురు స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన యువకుడి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. పార్క్‌లో పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నారని, బుల్లెట్లు పేల్చడంతో తొక్కిసలాట జరిగిందని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు ఆ ప్రాంతమంతా చుట్టుముట్టి దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీలో అక్రమ కట్టడాలపై బుల్‌డోజర్లు

- ముగ్గురు విద్యార్థుల దుర్మరణంతో చర్యలు



**న్యూఢిల్లీ, జూలై 29 (జనంసాక్షి) :** కాలువలకు అడ్డంగా ఉన్న అక్రమ కట్టడాలపై ఢిల్లీ ప్రభుత్వం బుల్డోజర్ చర్యలు చేపట్టింది. దేశ రాజధానిలోని రావూస్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో వరద నీరు పోటెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో డ్రైనేజీలను, కాలువలను ఆక్రమిస్తూ, వాటికి అడ్డంగా నిర్మించిన కట్టడాలను, పాత్‌వేలను బుల్డోజర్‌తో కూల్చివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల వరద నీరు డ్రైనేజీలోకి వెళ్లకుండా రహదారులపై నిలుస్తుందని తెలిపారు. భారీగా వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రమాదాలను నివారించడానికి ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బుల్డోజర్ చర్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుండడంతో నెటిజన్లు మున్సిపల్ అధికారులను విమర్శిస్తున్నారు. 'ఈ పనులేవో ముందే చేస్తే విద్యార్థుల ప్రాణాలు పోయేవి కావు కదా.. ఏమైనా జరిగితేనే మీ కళ్లు తెరుచుకుంటాయా?' అంటూ ఓ నెటిజన్ ప్రశ్నించారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. 'డ్రైనేజీ సమస్యలపై ఇంత ఆలస్యంగా చర్యలు తీసుకుంటారా?.. ఇవన్నీ ఏదో పేరు కోసం చేస్తున్న చర్యలు.. కొద్ది రోజులు పోతే మళ్లీ సమస్యలు పునరావృతం అవుతాయి' అంటూ విమర్శించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తాన్యా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. దీంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కోచింగ్ సెంటర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలియజేశామని, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## నవీ ముంబైలో దుండగులు కాల్పులు..

- దుకాణంలో రూ.11 లక్షలు దోచుకుని పరార్

**ముంబయి :** మహారాష్ట్రలోని నవీ ముంబైలో ఆదివారం రాత్రి సినిమా తరహా దోపిడీ జరిగింది. ఇక్కడ ముగ్గురు వ్యక్తులు హెల్మెట్ ధరించి దుకాణంలోకి ప్రవేశించి కాల్పులు జరిపి రూ.11 లక్షల విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. రాత్రి 10 గంటలకు ఖర్ఘర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. నిందితులు నల్లటి దుస్తులు ధరించి, ముఖానికి హెల్మెట్‌తో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఉద్యోగులను బెదిరించి రూ.11.80 లక్షల విలువైన నగలు దోచుకెళ్లారు.

## పాట్నా హైకోర్టు తీర్పుపై స్టే కు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, జూలై 29 (జనంసాక్షి) :** బిహార్‌లో కుల రిజర్వేషన్ల పరిమితిని 65 శాతానికి పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై స్టే ఎత్తివేసేందుకు ప్రస్తుతం సుప్రీంకోర్టు నిరాకరించింది. నితీష్ కుమార్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పాట్నా హైకోర్టు స్టే విధించింది, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీహార్ ప్రభుత్వ దరఖాస్తును విచారించేందుకు కోర్టు ఖచ్చితంగా అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, 'తాము నోటీసు జారీ చేస్తున్నామని ఈ విషయాన్ని సెప్టెంబర్‌లో వింటాం అని తెలిపింది. అప్పటి వరకు మధ్యంతర ఉపశమనం ఉండదని పేర్కొంది.

‘జనంసాక్షి’ కథనానికి స్పందన..

## కార్యాలయంలో తిరిగి యధాస్థానానికి సినారె చిత్రపటం

**జిల్లా రచయితల హర్షం**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో(జనంసాక్షి).** జిల్లా గ్రంధాలయ సంస్థ భవనానికి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి పేరును పెట్టిన విషయం తెలిసిందే. ఆయన చిత్రపటం స్టోర్‌రూమ్ కు చేరడంపై ఇటీవల “జనంసాక్షి’ ప్రత్యేక కథనాన్ని అందించిన విషయం తెలిసిందే. సినారె చిత్రపటాన్ని తిరిగి గ్రంథాలయ సంస్థ లో ఏర్పాటు చేయడంపై జిల్లా రచయితలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సినారె జయంతి సందర్భంగా సినారె చిత్రపటానికి అర్పించడం సంతోషంగా ఉందని పలువురు రచయితలు తెలిపారు. స్పందించేలా కథనాన్ని అందించిన “జనంసాక్షి”కి జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఏలగొండ రవి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి అడేపు లక్ష్మణ్, వెంగాల లక్ష్మణ్, జనపాల శంకరయ్య, వాసరవేణి పరుశరాములు, వెంగల లక్ష్మణ్, చిటికెన కిరణ్, బూర దేవానందం, గుండెల్లి వంశి, దూడం గణేష్, అంకారపు రవి, కామరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సోమవారం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ గ్రామపంచాయతీ కార్మికులతో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కారొబార్లను అసిస్టెంట్ కార్యదర్శిగా గుర్తించాలని,గ్రామ పంచాయతీలో కార్మికులు అధిక సంఖ్యలో ఎస్సి,బీసీ లు కార్మికులుగా పనిచేస్తున్నారని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కన్వీనర్ దుద్రపెల్లి రవీందర్,దేవయ్య, లక్ష్మణ్, రాయనార్సు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల మంజూకు కృషి చెయ్యండి

**కేటీఆర్‌కు సర్పంచుల వినతి**



ముస్తాబాద్ జులై 29 (జనంసాక్షి):బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు చేసిన వివిధ అభివృద్ధి పనులకు బిల్లులు రాలేదని వెంటనే అసెంబ్లీలో చర్చించి బిల్లులు ఇప్పించాలని ముస్తాబాద్ మండల మాజీ సర్పంచులు కేటీఆర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాండ్ల సుమతి, దమ్మరవీందర్ రెడ్డి, తాడేపు ఎల్లం జ్యోతి ,వివిధ గ్రామాల మాజీసర్పంచ్ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ కు మొరపెట్టుకున్నారు

### ఆలయంలో భక్తులకు మొక్కల పంపిణీ

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివరాహస్వామి పుణ్యక్షేత్రంలో అభయ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఆలయానికి స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు చైర్పర్సన్ వెల్ది కవిత అనంతరాములు మాట్లాడుతూ.. ఆదివరాహస్వామి వారి క్షేత్రంలో వచ్చిన భక్తులకు మొక్కలు పంపిణీ చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద తప్పనిసరిగా మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రామానుజం చారి, హర్షవర్ధన్ చారి, మాజీ ఆలయ డైరెక్టర్లు బొజ్జ నర్సింహచారి, కొలిపాక లక్ష్మిలతో పాటు వెల్ది అనిల, రామిళ్ల సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి 2023-24 అధికారికంగా మంజూరైన రూ.155 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం నియోజకవర్గానికి సాంకేతిక, పరిపాలనా అనుమతులు పొంది, కొన్నింటికి టెండర్లు కూడా పూర్తైన రోడ్లు, బ్రిడ్జిలు, పట్టణ రోడ్డు వెడల్పు నష్ట పరిహారం, పట్టణంలో 1200 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణం అనుమతులకు నిధులు విడుదల (సంకెపల్లి లో 45 ఇండ్ల పరిహారంతో పాటు) చేసి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ జీఓ. ఏంఎస్ నెంబర్ 409 ద్వారా 13 కోట్లు మంజూరు,కథలపూర్ మండల రోడ్లు దూలూరు నుండి పోసానిపేటకు మూడు కోట్లు, చింతకుంట నుండి కథలాపూర్ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లు, కథలాపూర్ నుండి ధూం పేట రోడ్డుకు 6 కోట్లు, భూషణరావుపేట నుండి ఆత్మకూరుకు రెండు కోట్లు మంజూరై,టెండర్లు పూర్తయ్యాయన్నారు. మేడిపల్లి మండలం లోని పొరుమల్ల నుండి అయోధ్య వరకు రూ 3 కోట్లు,చందుర్తి మండలంలోని ఏనుగల్ నుండి మామిడిపల్లి రోడ్డు నిర్మాణానికి రూ 3 కోట్లు,కోనరావుపేట మండలంలోని బ్రిడ్జిలు జీవోఎంఎస్ నెంబర్ 457 ద్వారా ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ద్వారా 4 హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ 52 కోట్లు మంజూరయాయన్నారు. మామిడిపల్లి - నిజామాబాద్ ప్రధాన రహదారిలో మామిడిపల్లి వద్ద వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ 16 కోట్లు,బావుసాయి పేట - వెంకటరావు పేట రోడ్డు మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ 12 కోట్లు వట్టిమల్ల - నిమ్మపల్లి రోడ్డు మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ 14 కోట్లు,కొండాపూర్ గ్రామంలో పెంట వాగు వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ 10 కోట్లు మంజూరయయాన్నారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి గుడి వరకు రోడ్డు వెడల్పు కొరకు రూ 60 కోట్ల నష్టపరిహారం అంచనా, మొదటి విడత 35 కోట్లకు అనుమతి వేములవాడలో 55 కోట్లతో 1200 కుటుంబాలకు ఇండ్ల నిర్మాణానికి లేఅవుట్, నిధుల మంజూరయాయన్నారు. 400 కుటుంబాలకు ఎవరి జాగాలో వారికి రూ 3 లక్షల కేటాయింపు,75 గజాలు మరియు రూ 5.30 లక్షల చొప్పున 496 కుటుంబాలకు నంది కమాన్, అగ్రహారం మిషన్ భగీరథ వద్ద లేఔట్, ప్లాట్లు సిద్దమయయ్యాన్నారు. బుడగ జంగాలు, పూసల, సవరాల, దాసరి కులాల, పార్వతి పురం వారికి 160 కుటుంబాలకు రూ 5.30 లక్షల కేటాయింపు జరిగాయన్నారు. బస్ డిపో వద్ద నిర్మాణంలో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 144 కుటుంబాలకు కేటాయింపు చేయాల్సిందన్నారు.

## సెల్‌ఫోన్ పోతే ఆందోళన వద్దు

**ఫోన్ చోరికి గురైతే సీఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి**

**సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు**

**జగిత్యాల జిల్లా పరిధిలో 411 ఫోన్ల రికవరీ: ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):** జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి అఇఎఖీ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని అఇఎఖీ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అఇఎఖీ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఎఓఇఎ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

## మడిపల్లిలో గ్రామంలో ఉర్సు ఉత్సవాలు

**దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ సంధాని**



**జమ్మికుంట(జనంసాక్షి):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల దర్గాలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అయినట్లు దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ సందాని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ సందాని మాట్లాడుతూ మడిపల్లి హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి దర్గా ఉత్సవాలకు ముస్తాబయిందని ,దర్గాలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా కమిటి చైర్మన్, కుల పెద్దలు తెలిపారు. దర్గా నందు గంధం, ఉర్సు ఉత్సవాలు 3 రోజుల పాటు కొనసాగుతాయని వారు తెలిపారు. సోమవారం గుసుల్ షరీఫ్, గౌఏ ఆదం దస్తగిరి జెండా ఆవిష్కరణ, 29న గంధం, 30న దీపారాధన, ఉర్సు ఉత్సవాలు జరుగుతాయన్నారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా కమిటి చైర్మన్ సంధాని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు రహీముద్దీన్, అంకూస్, గౌరవాధ్యక్షులు రఫీ, యాకూబ్, మజీద్ అధ్యక్షులు దర్గా చైర్మన్ సంధాని, ఉపాధ్యక్షులు రియాజ్, క్యాషియర్ రహమాన్, కార్యదర్శి ఇబ్రహీం, కమిటీ సభ్యులు నాసర్, అల్లావుద్దీన్, రఫీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల జన గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్ లాల్**



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వరంగల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం బీసీ కుల గణన చేసి దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచి సానుక స్థావంతలు ఎన్నికలకు వెళ్లాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్ లాల్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 52 నుంచి 60 శాతం వరకు ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుందని రిజర్వేషన్లు పెంచిన తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దేశంలో బీసీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని బీసీలకు న్యాయం చేసే దిశగా ముందడుగు వేయాలని ఆయన కోరారు. సర్పంచుల ఫోరం మంథని మండల మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఎంపిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు అడిశెర్ల సమ్మయ్య లు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్

అరెస్టు చేసింది.సీఎం కేజ్రీవాల్‌తో పాటు మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు నేతలకు జూలై 31 వరకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 31 వరకు కస్టడీని పొడిగించింది. ఇంతకు ముందు జూలై 12న సీబీఐ విచారిస్తున్న ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు హాజరు పరుచగా.. కస్టడీని ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

### చైనాతో సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం

సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రకంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాల వైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో తన భేటీని జైశంకర్ గుర్తుచేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

### విద్యుత్, సింగరేణిలో అవినీతిపై కలిపి విచారణ చేపట్టాలి

విడుదల చేశారు బాగుంది, కానీ సింగరేణిలో జరిగిన అవకతవకలపై కూడా విచారణ చేపట్టాలి. కూనంనేని రాష్ట్రంలో సింగరేణికి రూ. 21వేల కోట్లు ప్రభుత్వం బకాయి ఉందని కూనంనేని తెలిపారు. సింగరేణిలో శ్రమ దోపిడి జరుగుతుందన్న కూనంనేని, జీతాలు పెంచమని అడిగినందుకే గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కార్మికులను సస్పెండ్ చేయడంతో పాటు బదిలీలు చేసిందన్నారు. ఇప్పటికైనా వారందరికి న్యాయం చేయాలన్నారు. సింగరేణిలో జరిగిన అవకతవకలను బయటపెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఆ సంస్థ కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వివరించారు. సింగరేణి కార్మికులకు కనీసం ఉండటానికి ఇళ్లు లేవని, ప్రభుత్వం మానవత్వంతో కార్మికుల గురించి కూడా ఆలోచన చేయాలన్నారు. ఒక సమగ్రమైన ఆలోచన విధానంతో ప్రభుత్వం ముందుకు వెళ్లాలని కోరారు.

## కార్యవర్గ ప్రమాణ స్వీకారం..



గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక కేఎస్ఎల్ గార్డెన్ నందు తెలంగాణ రాష్ట్ర బులియన్, జెమ్స్ అండ్ జ్యువెలరీ ఫెడరేషన్ (టీబీజీజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బ్రహ్మశ్రీ వంగళ రమేష్ అధ్యక్షతన ఘనంగా చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర నలుమూల నుండి విచ్చేసిన వ్యాపార దిగ్గజ నాయకులు, ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులుగా జగదీష్ ప్రసాద్ వర్మ విశ్వకర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చందా శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా వంగళ రమేష్, కోశాధికారిగా సురేష్ భోస్లే, పెద్దపల్లి జిల్లా బులియన్ అండ్ జ్యువెల్లరీ ఆసోషియేషన్ అధ్యక్షులుగా గుగ్గిళ్ళ రవీంద్రాచారీ, ప్రదానకార్యధర్శిగా రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దేవరకొండ రాజు, కోశాధికారిగా మామిడిపల్లి శ్రీధర్ లను రాష్ట్ర ప్రదానకార్యధర్శి చందా శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించిన వారు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శులుగా, కార్యవర్గ సభ్యులుగా, పదవులకు ప్రమాణస్వీకారం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని వ్యాపారస్తులు కట్ట సదానందం, పల్లెర్ల శ్రీనివాస్, సునీల్ జాదవ్, నార్ల ప్రసాద్, మల్లికార్జున్, వి.సదానందం,తానాజీజాదవ్, విలాస్ జాదవ్, రాకేష్, వినోద్, నరేష్, నారాయణ, కిషన్ కార్యక్రమంలో పాల్గొని చక్కటి సూచనలతో ప్రసంగించారు.

## భార్యను హత్య చేసి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకుని..

**సిరిసిల్ల శాంతినగర్‌లో విషాదం**

**అనారోగ్య సమస్యలే కారణమా?**







**రాజన్నసిరిసిల్లబ్యూరో జూలై 29 (జనంసాక్షి)** జీవితాంతం తోడుగా ఉంటానాని ఏడడుగులు నడిచి తోడుగా ఉండాల్సిన భర్త. భార్య దారుణంగా హత్య చేసి ఇంట్లో ఉరివేసుకనీ ఆత్మహత్య పాల్పడిన సంఘటన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన దూస రాజేశం ( 54) సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఉపాధి పొందుతున్నాడు. ఇటీవల అనారోగ్యం పాలైన రాజేశం రెండు కిడ్నీలు చెడిపోవడంతో దయాలసిస్ చేయించుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఏం జరిగిందో తెలియదు కానీ ఆదివారం రాత్రి సమయంలో భార్య లక్ష్మి (50)నీ దారుణంగా హత్యచేసి హాల్లో ఫ్యానుకు ఉరిపోసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డారు. మృతునికి ఇద్దరు కుమారులు ఓ కూతురు ఉండగా ఇద్దరికీ వివాహం అయ్యింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విలువలను పాటించినవాడే విద్యావంతుడు



చాగంటి కోటేశ్వర్ రావ్

**బోధన్(జనంసాక్షి):** విలువలను పాటించినవాడే విద్యావంతుడని, విద్యావంతుడికి వాక్కు, ఓర్పు, సహనంతో పాటు కష్టపడే తత్వం కలిగి ఉండాలని ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్ రావు స్పష్టం చేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల విద్యార్థులకు విలువలతో కూడిన విద్యపై ప్రవచనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వర్ రావ్ ప్రతీ విద్యార్థికి ఉండే లక్షణాలను సంపూర్ణంగా వివరించారు. విద్యార్థి దశ నుండి ఉన్నత స్థాయి ఎదిగే వరకు విద్యార్థులు అవలంబించాల్సిన విధానాలను ఉదాహరణలతో సహా వారికి వివరించిన తీరు ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంది. విలువలతో కూడిన విద్యలో భాగంగా విద్యార్థులు మంచి మాట తీర కలిగి ఉండడంతో పాటు ఓర్పు వహించాలని, కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని, భూదేవికి ఉన్న సహనాన్ని అవలంబించాలని ఆయన స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా విద్యార్థులు అమ్మకు ప్రాధాన్యత ఇవ్వాలని, అమ్మ ప్రేమను భూ ప్రపంచంలో ఎవరు చూపించారని ఆయన అన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ గురువులను పూజిస్తూ విద్యార్థి దశనుండే ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చాగంటి కోటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ విజయ సాయ పాఠశాల పీఆర్వో ఐఆర్ చక్రవర్తి, ప్రిన్సిపల్ కృష్ణమోహన్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, బోధన్ ఎసిపి శ్రీనివాస్, బ్రాహ్మణ సేవా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్ లు ఘనంగా సన్మానించారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌దే విజయం

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు : ఎండీ సాహెబ్ హుస్సేన్**



**వీణవంక(జనంసాక్షి):** వీణవంక తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకొని విజయబేరి మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ....గత శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశామని అన్నారు. ఇదే నెలలో ఒక లక్ష రూపాయల లోపు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఇదే నెల చివరి వరకు లక్షన్నర రుణమాఫీ రైతులకు పూర్తి రుణమాఫీ చేసి వచ్చేనెల ఆగస్టు మాసంలో సం పూర్ణ రెండు లక్షల రుణమాఫీ అవు తుందని ఆగస్టు నెలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించి .ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తామని అన్నారు. మహిళల ఆర్థిక స్వలంబన కొరకు ప్రతి నెల 2500 రూపాయల పథకాన్ని త్వరలో ప్రారంభించి ఎన్నికల హామీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేస్తారని ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి స్థానిక సంస్థలలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక స్థానాలు గెలిపించాలని మండల ప్రజలకు కోరారు

## గుండా రాజుకు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డు



**మంథని(జనంసాక్షి) :** మంథని వాసి, ప్రముఖ కాంగ్రెస్ నేత గుండా రాజుకు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డు గౌతమి బంగారు నంది పురస్కారం- 2024 వారు ఆదివారం అందుకున్నారు. వ్యవసాయం ఆధ్యాత్మిక రంగంలో గుండా రాజు చేస్తున్న కృషిని వారు గుర్తించి ఈ అవార్డు అందజేశారు. ప్రముఖ కవి మాడుగుల భాస్కర శర్మ, చీమల కోటేశ్వరి చేతుల మీదుగా గుండా రాజు అవార్డును హైదరాబాద్‌లో త్యాగరాయ గాన సభ సమావేశ మందిరంలో అందుకున్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందని, గుండా రాజు పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రకటించినందుకు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుండా రాజుకు అవార్డు రావడం పట్ల మంథని వాసులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## యువ నాయకుడి ఔదార్యం

**రోడ్డుపై బురదతో వాహనదారుల కష్టాలు**

**సొంత ఖర్చులతో రోడ్డును బాగుచేసిన ప్రశాంత్**



**వీణవంక (జనంసాక్షి):** వీణవంక గత వారం రోజులుగా ఏడతెరిపి లేకుండా భారీ వర్షాలతో వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో బురద మయంగా మారిన రోడ్డు పైన ప్రజలకు వెళ్ళామంటే నడిచే పరిస్థితి లేదని అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన స్వగ్రామంలో తన సొంత ఖర్చులతో గ్రామంలో రోడ్డు మరమ్మత్తు కోసం సుమారు 5 ట్రాక్టర్లు. రెండు టిప్పర్లతో రోడ్డుపైన మొరం పోయించి చనువు చేయించాడు. గత కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో గ్రామ ప్రజలు నడవడానికి రోడ్డుపైన బుదదతో తీవ్ర అంతరాయం కలిగిందని వారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదని యువ నాయకుడు ముందుకు వచ్చి గ్రామంలో ఏ సహకారానికైనా అందించుకుంటూ ముందుకు వెళ్తున్న యువ నాయకుడు మద్దుల ప్రశాంత్..

## సూపరెండెంట్లకు ఘన సన్మానం

**టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో సుదీర్ఘంగా 35 సంవత్సరాలకు పైబడి సేవలందించి జులై 31న పదవి విరమణ చేయుచున్నటువంటి సూపరింటెండెంట్లు అంజి రెడ్డి, కృష్ణమూర్తి , కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి పదవీ విరమణ చేయనున్నటువంటి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఆఫీస్ సబార్డినేట్ లక్ష్మయ్య లకు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో పదవీ విరమణోత్సవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ... వారి శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ రాబోయే రోజుల్లో వారికి ఎలాంటి సమస్య వచ్చిన టిఎన్జీవోల సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపాటు. జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి రాగి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మేందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి, రమేష్ గౌడ్, రాఘవరెడ్డి, నగేష్ గౌడ్, సునీత, అజ్గర్ అలీ, బిక్షపతి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, సతీష్ శ్రీనివాస్, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



## మరో పతకానికి చేరువలో షూటర్ మనూ భాకర్

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్లు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత షూటర్లు .. బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌కు అర్హత సాధించారు. మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్ జోడి.. ఆ ఈవెంట్‌లో అర్హత సాధించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆ బృందం మూడవ స్థానంలో నిలిచింది. జూలై 30వ తేదీన మెడల్ మ్యాచ్ జరుగుతుంది.

**మనూ భాకర్‌కు అరుదైన గుర్తింపు..**

భారత షూటర్ మనూ భాకర్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ఆమె ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో.. ఈఫిల్ టవర్ లోగో జతకూడింది. మనూ భాకర్ అకౌంట్‌కు వెరిఫైడ్ బ్లూ టిక్ కూడా ఉన్నది. పారిస్ ఒలింపిక్స్ 2024 షూటింగ్ ఈవెంట్‌లో ఆమె బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో ఆదివారం మనూ భాకర్ కాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈఫిల్ టవర్ లోగో ఉందంటే.. ఆ అకౌంట్ హోల్డర్‌కు 2024 ఒలింపిక్స్‌లో మెడల్ వచ్చినట్లు సంకేతమన్నమాట.



## స్విమ్మర్ టామ్ డాలేకు అయిదో ఒలింపిక్ మెడల్

పారిస్: బ్రిటన్ స్విమ్మర్ టామ్ డాలే.. చరిత్ర సృష్టించాడు. ఒలింపిక్స్‌లో అతను అయిదో మెడల్ సాధించాడు. పారిస్ క్రీడల్లో మెన్స్ సింక్రోనైజ్డ్ 10 మీటర్ల ఫ్లాట్‌ఫామ్‌లో అతను ఇవాళ సిల్వర్ పతకాన్ని గెలుచుకున్నాడు. నోహా విలియమ్స్‌తో కలిసి అతను స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.

## రెండో గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ విజయం

పారిస్ : భారత షట్లర్ లక్ష్యసేన్.. పారిస్ ఒలింపిక్స్ గ్రూప్ స్టేజ్‌లో రెండో మ్యాచ్‌లో విజయం సాధించాడు. జులియన్ కర్రాగ్గిపై అతను వరుస సెట్లలో గెలుపొందాడు. 52 వరల్డ్ ర్యాంక్ ప్లేయర్ జులియన్‌పై 21-19, 21-14 స్కోరుతో లక్ష్యసేన్ విక్టరీ నమోదు చేశాడు. తొలి సెట్‌లో సేన్ తీవ్రంగా కష్టపడ్డాడు. ఓ దశలో ప్రత్యర్థి ముందంజలో ఉన్నాడు. కానీ పుంజుకున్న లక్ష్యసేన్.. ఆ సెట్‌ను స్వల్ప తేడాతో కైవసం చేసుకున్నాడు. ఇక రెండవ సెట్‌లో దూకుడుమీదున్న సేన్.. ఈజీగానే ఆ సెట్‌ను వశం చేసుకున్నాడు. తన తర్వాత మ్యాచ్‌లో జోనాథన్ క్రిస్టీతో సేన్ తలపడనున్నాడు.

**లక్ష్య సేన్ 'విజయం రద్దు'**

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్‌కు వింత పరిస్థితి ఎదురైంది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ గ్రూప్ దశలో అతడు ఒక మ్యాచ్ గెలిచినప్పటికీ ఆ ఫలితం రద్దయ్యింది. ప్రత్యర్థి ఆటగాడు గాయపడటమే ఇందుక్కారణం. అసలేం జరిగిదంటే.. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ గ్రూప్ ఎల్‌లో భాగంగా లక్ష్య సేన్.. గత శనివారం తన తొలి మ్యాచ్‌లో గ్వాటెమాలా ఆటగాడు కెవిన్ కార్డన్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన లక్ష్య వరుస సెట్లలో 21-8, 22-20తో విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ తర్వాత కెవిన్ ఎడమ మోచేతి గాయం కారణంగా పారిస్ ఒలింపిక్స్ నుంచి వైదొలిగాడు.

**సాత్విక్-చిరాగ్ జోడీ మ్యాచ్ రద్దు..**

అటు బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో భారత షట్లర్ల ద్వయం సాత్విక్-చిరాగ్ రెండో మ్యాచ్ రద్దయ్యింది. వీరు సోమవారం మార్క్ లమ్స్‌ఫస్-మార్విన్ సీడెల్ జోడీతో ఆడాల్సి ఉంది. అయితే, మార్క్‌కు మోకాలి గాయం కావడంతో అతడు టోర్నీ నుంచి వైదొలిగాడు. దీంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.



## మిస్సైన మెడల్..

### నాలుగవ స్థానంలో భారత షూటర్ అర్జున్

పారిస్: పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్ షూటర్ అర్జున్ బబుటా పతకాన్ని మిస్ చేసుకన్నాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో పతకాన్ని గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయాడు. ఫైనల్లో తొలి రౌండ్ నుంచి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన అతను చివరలో తడబడ్డాడు. దీంతో అతను 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో అతను నాలుగో స్థానంలో నిలిచాడు. ఫైనల్లో అర్జున్ 208.4 పాయింట్లు స్కోర్ చేశాడు. ఒక్క పొజిషన్ తేడాతో అతను మెడల్‌ను చేజార్చుకున్నాడు. 5 షాట్ సిరీస్‌లో 52 పాయింట్లతో మంచి స్టార్ట్ ఇచ్చిన అర్జున్.. ఆ తర్వాత క్రమంగా తన పొజిషన్ పోగొట్టుకున్నాడు. 10 షాట్స్ పొజిషన్‌లో మూడవ స్థానంలో ఉన్న అతను.. ఆ తర్వాత తేరుకోలేకపోయాడు.

## 2028పైనే చర్చ

- ఒలింపిక్స్‌లో క్రికెట్ అరంగేట్రం
- పారిస్ ఒలింపిక్స్‌లో ద్రవిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు



పారిస్: ఒలింపిక్స్‌లో క్రికెట్ అరంగేట్రం కోసం ఆటగాళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అన్నాడు టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్. 2028 ఒలింపిక్స్ గురించి డ్రెస్సింగ్ రూమ్‌లో ఇప్పటినుంచే సీరియస్‌గా చర్చ నడుస్తోందని తెలిపాడు. పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లిన ద్రవిడ్ అక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ అంశంపై పారిస్‌లో ఆదివారం ప్యానెల్ సమావేశాలు నిర్వహించారు. ఇందులో ద్రవిడ్ పాల్గొన్నాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "డ్రెస్సింగ్ రూమ్‌లో దీనిగురించి చర్చించడం విన్నా. 2026 టీ20 ప్రపంచకప్, 2027లో జరగబోయే వన్డే ప్రపంచకప్ మాదిరిగానే 2028 ఒలింపిక్స్ గురించి ఆటగాళ్లు మాట్లాడుకుంటున్నారు. ఈ విశ్వ క్రీడల్లో తాము భాగం కావాలని, పోడియంపై నిలబడి పతకం అందుకోవాలని క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. ఇందుకోసం ఇప్పటినుంచే సన్నద్ధత మొదలుపెట్టారు" అని మాజీ కోచ్ తెలిపాడు. "ఈ మెగా సంబరంలో క్రికెట్ టోర్నీ ప్రారంభమయ్యాక.. భారత మహిళా, పురుషుల జట్లు కచ్చితంగా స్వర్ణం గెలుస్తాయని నేను బలంగా విశ్వసిస్తున్నా. ఒలింపిక్స్‌లో ఆడే అవకాశం ప్రస్తుతానికి నాకైతే లేదు. కానీ, ఏదోఒకరకంగా లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో భాగమయ్యేందుకు ప్రయత్నిస్తా. జట్టుతో కలిసి కుదరకపోతే కనీసం మీడియా జాబ్ అయినా చేస్తా" అని ద్రవిడ్ నవ్వుతూ తెలిపాడు. పారిస్ ఒలింపిక్స్.. లక్ష్య సేన్ 'విజయం రద్దు'

**ఇండియా హౌస్‌ను సందర్శించి..**

ఒలింపిక్స్‌లో భారత్ తరఫున పాల్గొనే క్రీడాకారుల కోసం లా విల్లెట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'ఇండియా హౌస్'ను ద్రవిడ్ సందర్శించాడు. అథ్లెట్లకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఆటగాళ్లు, సిబ్బందితో ముచ్చటించారు. అంతకుముందు టెన్నిస్ పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు రోహన్ బోపన్న- శ్రీరామ్ బాలాజీ మ్యాచ్‌ను ద్రవిడ్ గ్యాలరీలో కూర్చుని వీక్షించాడు.

**మను విజయం స్ఫూర్తిదాయకం..**

ఈసందర్భంగా పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన షూటర్ మను బాకర్‌ను ద్రవిడ్ ప్రశంసించాడు. "టోక్యో ఒలింపిక్స్‌లో ఎదురైన వైఫల్యాన్ని దాటుకొని తాజా టోర్నీలో ఆమె అద్భుత ప్రదర్శన చేసింది. ఎన్నో త్యాగాలు, కఠిన శ్రమతోనే ఈ విజయం సాధ్యమవుతుంది. ఆమె విజయం స్ఫూర్తిదాయకం. ఎంతో మందిలో ప్రేరణ నింపుతుంది" అని ద్రవిడ్ మెచ్చుకున్నాడు.

## ఒలింపిక్స్ ఛాంపియన్లు అన్నాచెల్లి

### ఒకరికి స్వర్ణం.. మరొకరు ఓటమి..!



వారిద్దరూ అన్నా-చెల్లెలు. పైగా జూడో ప్రపంచ ఛాంపియన్లు. ఈసారి పారిస్ ఒలింపిక్స్ ఒకరికి సంతోషాన్నివ్వగా.. మరొకరికి తీవ్ర నిరాశను మిగిల్చింది. వారే జపాన్‌కు చెందిన ఉటా అబే- హఫుమి అబే. వీరిద్దరూ టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో స్వర్ణాలు గెలుచు కొన్నారు. చెల్లి ఉటా అండర్-52 కేజీల విభాగంలో స్వర్ణం దక్కించుకోగా.. అదేరోజు సోదరుడు అండర్ 66 కేజీల విభాగంలో పసిడి పతకం పొందాడు. ఇది వారి జీవితంలో మరువలేని తీపి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈసారి పారిస్‌లో కూడా అదే రికార్డును పునరావృతం చేస్తారని అభిమానులంతా భావించారు.

**చెల్లి ఓటమి..**

ఇక పారిస్ ఒలింపిక్స్‌లో కూడా ఆదివారమే వీరిద్దరి గేమ్స్ జరిగాయి. తొలుత చెల్లి ఉటా అబే మహిళల జూడోలో రెండో రౌండ్‌లోనే ఓటమి పాలైంది. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన డియోరా కల్డి యోరవ చేతిలో ఓటమి పాలైంది. దీంతో ఆమె ఒక్కసారిగా మ్యాట్‌పై కుప్పకూలి రోదించింది. ఆమె సహాయక సిబ్బంది వచ్చి ఓదార్చేందుకు యత్నించినా.. ప్రయోజనం లేకపోయింది. అక్కడ ఉన్న జపాన్ మద్దతుదారులు ఉటా, ఉటా అంటూ నినాదాలు చేశారు.

**కొన్ని గంటల తర్వాత ఆమె సోదరుడి విజయం..**

అక్కడికి కొన్ని గంటల్లో ఆమె సోదరుడు హఫుమి అబే బ్రెజిలియన్ క్రీడాకారుడు విలియమ్ లిమాను ఓడించి రెండో ఒలింపిక్ స్వర్ణాన్ని తన ఖాతాలో వేసుకొన్నాడు. "ఈ స్థాయి తీవ్రమైన పోటీని ఎప్పుడూ చూడలేదు. 2028లో కూడా నేను నా ఒలింపిక్ టైటిల్ నిలబెట్టుకొనేందుకు వస్తాను. సానుకూల దృక్పథంతో ఉండాలని నా చెల్లి (ఉటా)కి చెబుతాను. ఇద్దరం కలిసి ముందుకుసాగుదామని కోరతాను" అని పేర్కొన్నాడు. ఈ పోటీలను వీక్షించేందుకు ఉటా అబే కూడా వేదిక వద్దకు వచ్చారు.



## హాకీ థ్రిలర్..

### హర్మన్‌ప్రీత్ గోల్.. అర్జెంటీనాతో మ్యాచ్ డ్రా

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో అర్జెంటీనాతో జరిగిన హాకీ మ్యాచ్ డ్రా అయ్యింది. చివరి నిమిషంలో ఇండియా స్కోర్ చేయడంతో 1-1 తేడాతో మ్యాచ్ డ్రా అయ్యింది. పూల్ బీ హాకీ మ్యాచ్‌లో.. ఆఖరిలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి ఇండియాకు ఆశను నింపారు. మరో రెండు నిమిషాల్లో ఆట ముగుస్తుందన్న సమయంలో ఆ అద్భుతం చోటుచేసుకున్నది. ఆరంభంలో అర్జెంటీనా తరపున 22వ నిమిషంలో లూకాజ్ మార్టినేజ్ గోల్ చేశాడు. మొదటి నుంచి రెండు జట్లు తీవ్రంగా గోల్ కోసం పోటీపడ్డాయి. కానీ ఓ దశలో ఇండియా వెనుకంజలో ఉన్నది. అర్జెంటీనా దూకుడుగా ఆడింది. ఇండియాకు పెనాల్టీ కార్నర్లు వస్తున్నా.. వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. ఇక ఆట 5 నిమిషాల్లో ముగుస్తుందన్న సమయంలో.. ఇండియా గోల్‌కీపర్ శ్రీజేశ్ కూడా రంగంలోకి దిగాడు. శనివారం జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇండియా తన తదుపరి మ్యాచుల్లో బలమైన ఆస్ట్రేలియా, బెల్జియం జట్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు

- ఆగస్టు 3 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కో-ఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్

**భువనగిరి ప్రతినిధి, జూలై 29 (జనం సాక్షి) :** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బెటర్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. సరికొత్త ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తూ, ఆవిష్కర్తలను ప్రోత్సహించడం జరుగుతుందని, ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, వారి వినూత్నమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించవచ్చని, వచ్చే ఆగస్టు 15 వ తేదీన అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికారపర చడంపై దృష్టి సారించి, తెలంగాణ అంతటా 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, తద్వారా గ్రామీణ ప్రజలతో అనుసంధానం కావాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్త గా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తున్నారని తెలిపారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.




ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 910067 8543 నెంబరుకు పంపించవచ్చని సూచించారు. దరఖాస్తులో పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు 100 పదాలకు మించకుండా ఆవిష్కరణకు సంబంధించిన వివరణ తప్పనిసరిగా పొందుపర్చాలని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ పనితీరును ప్రదర్శించే రెండు వీడియోలు, అవసరమైన ఇతర వివరాలు పంపించాలని అన్నారు. వచ్చే ఆగస్టు 3 వ తేదీలోపు దరఖాస్తులు పంపాలని, అదనపు సమాచారం కోసం జిల్లా కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 8555802433 ను సంప్రదించాలని ఆయన అట్టి ప్రకటనలో కోరారు.

## మెరుగైన సేవలుకు అధ్యయనాలు తోడ్పడతాయి






- గ్రామస్థాయి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29 (జనం సాక్షి) :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధ్యయనాలు తోడ్పడతాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్ పేర్కొన్నారు గ్రామస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కొరకు దోహదం కానుంది అన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామ సందర్శన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రామాలలో ప్రజలకు మరింత చేరువగా, వేగంగా అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఇలాంటి అధ్యయన కార్యక్రమాలు చాలా ఉపకరిస్తాయని అన్నారు.

సోమవారం నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజపేట మండలం దూది వెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోట కొండూరు మండలం వరటూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో అధ్యయనాన్ని కొనసాగిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఐదు రోజులపాటు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అధికారులు అధ్యయనం చేస్తారు. గ్రామ పంచాయితీ, పౌర- కేంద్రీకృత విలువలను పెంపొందించడంపై, సామాజిక, గ్రామీణ సమాజ గతిశీలతను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడం, సాధారణ వ్యాధులను విశ్లేషించడానికి, వాటిపై గ్రామస్తుల లో అవగాహన చేపట్టడం ఇందులో భాగం. గ్రామాలలో నిర్వహించబడన ట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యకలాపాలు, వివిధ ప్రాసెసింగ్ యూనిట్లను, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన విధానాలు, కార్యక్రమాలు తెలుసుకోవడం. స్థానిక అవసరాలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించడం, మరియు అంచనా వేయడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సహకారాన్ని సులభతరం చేయడానికి గ్రామస్తులతో సాన్నిహిత్యం పెంచుకోవడం. గ్రామాల అవసరాలకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలు, దానికి కావలసిన వనరులను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్, ఇ,డి. ఎస్.సీ. కార్పొరేషన్ శ్యాం సుందర్, జిల్లా ఎస్.సీ. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సురేష్, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి

**బషీరాబాద్,జూలై 29 (జనం సాక్షి) :** పోలీస్ స్టేషన్‌ను సోమవారం రోజున జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి సందర్శించారు.పోలీసుల పనితీరు స్టేషన్ పరిధిలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో ఎస్పీ కే.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ,బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా జరగకుండా నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలన్నారు.దొంగతనాలు జరగకుండా పెట్రొలింగ్ నిర్వహించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహకులకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు.తెలంగాణ కర్ణాటక రెండు రాష్ట్రాలకు సరిహద్దులో అక్రమ గంజాయి రవాణా జరగకుండా అనునిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు,100 డయల్ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని,యాక్సిడెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రజలకు, వాహనదారులకు అవగాహన తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంలో డీఎస్పి బాలకృష్ణ రెడ్డి,రూరల్ సీఐ అశోక్ కుమార్,ఎస్.ఐ రమేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్వారీ గుంతలో పడి బాలుడు మృతి

**కుత్బుల్లాపూర్ జూలై 29 (జనం సాక్షి) :** క్వారీ గొంతులో పడి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ కు చెందిన సల్మాన్ భార్య ముగ్గురు పిల్లలతో కలిసి కైసర్ నగర్ లో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు ఆర్మాన్ (9) స్థానిక మదర్స స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నాడు. సెలవు దినం కావడంతో తోటి విద్యార్థులతో కలిసి సమీపంలో ఉన్న క్వారీ గుంత లో స్నానానికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోయాడు. వెంటనే తోటి పిల్లలు బస్తీ వాసులకు సమాచారం అందించారు. స్థానికులు వెళ్లి నీటిలో గాలించి విద్యార్థిని నబయటకు తీశారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ రంజిత్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## మహాలక్ష్మీతో పెరిగిన ఓఆర్

- ప్రతి రోజు 2.60లక్షల మంది ప్రయాణం
- 70నుంచి 98శాతం ఓఆర్ నమోదు
- వివిధ కార్యక్రమాలకు శ్రీకారం
- మెదక్ రీజియన్ మేనేజర్ ప్రభులత



**సంగారెడ్డిప్రతినిధి, జులై 29(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మహాలక్ష్మి పథకంలో భాగంగా మెదక్ రీజియన్ లో ప్రతిరోజు సుమారు ఒక లక్ష 70 వేల మహిళలు ప్రయాణిస్తున్నట్లు మెదక్ రీజియన్ మేనేజర్ ప్రభులత తెలిపారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన నుండి నేటి వరకు సుమారుగా ఉచిత ప్రయాణాన్ని 3.80 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవడం జరిగింది ఈ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టకముందు 70శాతం ఓఆర్‌గా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో నేడు 98శాతం ఓఆర్‌గా నమోదైందన్నారు. గతంలో ప్రతిరోజు సుమారు 1.80 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా నేడు సుమారు 2.60 లక్షలు ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటున్నారన్నారు. పెరిగినటువంటి రద్దీకి అనుగుణంగా ప్రభుత్వం యజమాన్యం ఎన్నో రకాల చర్యలను చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా నూతన బస్సులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మెదక్ రీజియన్‌కు నేటి వరకు 10 డీలక్స్, 35 పల్లె వెలుగు, 42 ఎక్స్ ప్రెస్ బస్సులు మొత్తంగా 87 కొత్త బస్సులు రావడం జరిగిందని, డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం పథకాన్ని సిద్దిపేట, మెదక్ మరియు జహిరాబాద్ డిపోలలో ప్రారంబించడం జరిగిందన్నారు. ఈ యొక్క మహాలక్ష్మి పథకాన్ని మరింత సమర్థవంతంగా విజయవంతం చేయడానికి ప్రభుత్వం నూతన డ్రైవర్లు, శ్రామిక్, సూపర్వైజర్ మొదలగు విభాగంలో 3035 నియామకాలు చేపట్టడానికి చర్యలు చేపడుతుందన్నారు. మెదక్ రీజియన్ లో వివిధ రకాలైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా, వనమహోత్సవం కార్యక్రమాన్ని అన్ని డిపోలలో చేపట్టడం జరుగుతుందన్నారు. రీజియన్ లోని ప్రతి ఒక్క సిబ్బందికి ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించి, సిబ్బంది మెరుగైన ఆరోగ్యం కోసం చర్యలు చేపట్టడం, ప్రయాణికులతో మర్యాద పూర్వక ప్రవర్తనను పెంపొందించుకోవడానికి సిబ్బందికి శాఖాపరమైన శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ బోధనకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు!

- పరిశీలిస్తున్నకేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ
- త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందం
- వచ్చే ఏడాది నుండి ప్రయోగాత్మకంగా ఆర్జీ-2 సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన
- సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి!

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)



సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుతగా రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుండి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుండి ఒక అనుమతి లేఖను(నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది.

ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను, పాఠశాల క్రీడా మైదానం , ప్రయోగ శాలలు, ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ ఛైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ ఛైర్మన్‌కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.



## నాటు వైద్యులను నమ్మి ఆరోగ్యం పాడుచేసుకోవద్దు

- ప్రముఖ లాప్రోస్కోపిక్ అండ్ మేజర్ డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్

**హైదరాబాద్, జూలై 29 (జనంసాక్షి) :** ఫైల్స్, ఫిషర్, పిస్టులా లాంటి జబ్బులతో బాధపడుతున్న రోగులు నాటు వైద్యులని నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు అని ప్రముఖ లాప్రోస్కోపిక్ అండ్ లేజర్ డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ చెప్పారు. రెండు రోజులుగా నగరం లోని మైత్రీ కన్వెన్షన్ లో జరుగుతున్న సౌత్ ఇండియా రీజనల్ కొలొరెక్టల్ కాన్ఫరెన్స్ ప్రోక్టోదాస్ 2024 లో ఆయన మాట్లాడుతు ఫైల్స్.. ఫిషర్, ఫిషర్, ఫిస్టులా జబ్బులకి అత్యధునిక లేజర్, స్టాప్లర్ లాంటి కనిష్టంగా ఇవ్వాసివ్ పద్ధతులు ద్వారా నొప్పి లేకుండా ఆపరేషన్ చేసి ఒకరోజులోనే ఉశ్చార్జ్ చేయవచ్చని చెప్పారు. దీనిని అందరూ ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమములో దేశ నలుమూలల నుండి వచ్చిన ప్రముఖ కోలోరెక్టల్ వైద్య నిష్ణాతులు వివిధ అంశాల గురుంచి విపులీకరించారు. కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సర్జన్స్ కి శిక్షణ ద్వారా వివిద శస్త్ర చికిత్సలు చేయడం నేర్పిందారు. అలాగే లైఫ్ లైన్ హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ నుండి వివిధ రకాల ఆపరేషన్లను ప్రత్యేక్ష ప్రదర్శన ద్వారా కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సర్జన అందరికి వివరిస్తూ చూపించారు. ఈ కాన్ఫరెన్స్ లో దేశం లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 100 మంది సీనియర్ కొలొరెక్టల్ నిపుణులు, 400 మంది సర్జని, ఆర్గనైజేషన్ చైర్మన్ డా. రవీందర్ రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ డా. ప్రదీప్ కుమార్, ఆర్గనైజేషన్ కోశాధికారి డా. అరుణ్ కటారి, ఐఎస్‌సీపీ కార్యదర్శి డా. అదుకర్, కోశాధికారి డా. శాంతి వర్ధని, డా. గంగా ఇంకర్, డా. శ్రీనివాస్, డా. ప్రశాంత్, చల్మెడ వైద్య కళాశాల డైరెక్టర్ వి. సూర్యనారాయణ రెడ్డి, టీజీఎంసి సభ్యులు డా. రాజ్ కుమార్, డా. నరేష్ ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటిన సీఎండీ ఎన్.బలరామ్



**మంచిర్యాల / జనంసాక్షి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచు కోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు స్వీకరించాలని కోరారు.

## బొగల జలపాతం వద్ద జలకళ

- బారీగా తరలి వస్తున్న పర్యాటకులు



**ములుగు, జూలై 29 (జనంసాక్షి) :** తెలంగాణ 'నయాగార'గా గుర్తింపు పొందిన అందాల బొగత జలపాతం జలకళను సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వానలతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలో ఉన్న బొగత జలపాతానికి వరద పోటెత్తింది. జలపాతానికి భారీగా నీరు వస్తుండటంతో జలసవ్వడులను చూడటానికి పర్యాటకులు క్యూకడుతున్నారు. ప్రకృతి సోయగాలను తిలకించి మైమరచిపోతున్నారు. కాగా, వరద ఉధృతితో ఇటీవల బీటెక్ విద్యార్థి నీటిలో మునిగి మృతి చెందడంతో సందర్శనను నిలిపివేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల అనంతరం బొగత జలపాతం సందర్శన నిన్న తిరిగి ప్రారంభమైంది. దీంతో పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చి సందడి చేశారు.

## ఏపీ ఉద్యోగులకు శుభవార్త.. హెచ్ఆర్ఏ 24 శాతం పెంపు

**అమరావతి, జూలై 29 (జనంసాక్షి) :** ఏపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయం ఉద్యోగులకు హెచ్ఆర్ఏను పెంచాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం 16 శాతంగా ఉన్న హెచ్ఆర్ఏను 24 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మొత్తం రూ.25 వేలకు మించకుండా వర్తింపచేయాలని నిర్ణయించగా.. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 12వ పీఆర్సీ సిఫారసులు ఇంకా రానందున.. 2025 జూన్ వరకూ హెచ్ఆర్ఏ అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




## గన్నవరం నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కోరిన ఎంపి కేశినేని



**న్యూఢిల్లీ, జూలై 29 (జనంసాక్షి) :** గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభించాల్సిందిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్రమంత్రిని కోరారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడితో కేశినేని చిన్ని భేటీ అయ్యారు. పార్లమెంటులో రామ్మోహన్ నాయుడిని కలిసిన చిన్ని వినతిపత్రం అందజేశారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుండి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని ఎంపీ కేశినేని శివనాథ్.. రామ్మోహన్ నాయుడిని అభ్యర్థించారు. ఇండిగో సంస్థ సర్వే చేసిన ఈ మార్గాల్లో విమాన సర్వీసులు తక్షణం ప్రారంభించేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఆయన అభ్యర్థనపై రామ్మోహన్ నాయుడు సైతం సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కింజరపు రామ్మోహన్ నాయుడుకి లిఖిత పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టడం రాష్ట్రానికి కలిసొచ్చే అంశం. రాష్ట్రంలో విమానయాన రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఇప్పటికే రామ్మోహన్ నాయుడు తెలిపారు. మరోవైపు విజయవాడ ఎంపీగా విజయం సాధించిన తర్వాత కేశినేని చిన్ని సైతం తన జిల్లా కోసం శ్రమిస్తున్నారు. జిల్లాను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని తపిస్తున్నారు. ఈక్రమంలోనే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అన్ని ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభింపజేసేందుకు కృషి చేస్తున్నారు.కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పలుమార్లు హస్తినకు వెళ్లిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి బాగానే నిధులు రాబట్టగలిగారు. ఈ క్రమంలోనే పార్టీకి కేంద్ర మంత్రి పదవులను కూడా తీసుకొచ్చారు. కేంద్రం సపోర్టుతో రాష్టాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే గన్నవరం ఎయిర్‌పోర్టు దేశంలోని పలు ప్రాంతాలకు విమాన సర్వీసులు ప్రారంభిస్తే బాగుంటుందని యోచిస్తున్నారు. విజయవాడ నుంచి వారణాసి వయా వైజాగ్, విజయవాడ నుంచి కలకత్తా వయా విశాఖపట్నం, విజయవాడ నుంచి బెంగళూరు వయా హైదరాబాద్ లేదా కొచ్చి, విజయవాడ నుంచి అహ్మదాబాద్, విజయవాడ నుండి పుణే విమాన సర్వీసుల ప్రారంభించాలని రామ్మోహన్ నాయుడిని కేశినేని చిన్ని కోరారు. ఇది కానీ జరిగితే గన్నవరం ఎయిర్‌పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.




## గురుపూర్ణిమ సందర్భంగా షిరిడికి భారీగా ఆదాయం

**షిరిడి, జూలై 29 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఇటీవల భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీగా ఆదాయం సమకూరింది. గురుపూర్ణిమకు ఎక్కడెక్కడి నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. సాయిబాబాను సుమారు 4లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారని షిర్డీ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గాడిల్కర్ వెల్లడించారు. భక్తుల నుంచి సాయిబాబా ఆలయానికి దాదాపు రూ. 6.25 కోట్ల విరాళాలు వచ్చాయన్నారు. వీటిలో రూ.1.20 కోట్ల డొనేషన్లను సాయి మందిరంలోని కౌంటర్‌లో, రూ.2.53 కోట్ల డొనేషన్లను హుండీ ద్వారా సాయి భక్తులు అందించారని ఆయన తెలిపారు. మరో రూ.1.95 కోట్లను ఆన్‌లైన్, చెక్కులు, డీడీ ద్వారా భక్తులు సాయిబాబా ఆలయానికి ఇచ్చారని గోరక్ష్ గాడిల్కర్ చెప్పారు. రూ.8 లక్షలు విలువైన బంగారం, రూ.2.70 లక్షలు విలువైన 5 కేజీల వెండిని కూడా భక్తులు సాయిబాబా ఆలయానికి విరాళంగా అందించారన్నారు. గత మూడు రోజుల వ్యవధిలో 205 మంది సాయి భక్తులు రక్తదానం కూడా చేశారని ఆయన వివరించారు.












Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370